ప్రకటనల కోసం సంప్రదించండి
9848328698


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 13.02.2024 | సంపుటి : 10 సంచిక : 214 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

RNI NO.APTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనం గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్



తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# రాష్ట్ర ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించం

తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టం





- ఈ సమయంలో కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు?
- ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..?
- అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా ?
- దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉంది
- హరీశ్‌రావు సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు
- అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టింది
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణాజలాలను ధారపోసింది కేసీఆరే
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కేఆర్ఎంబీ పై సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించవద్దని పెట్టిన తీర్మానం ఆమోదం పొందినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. అనంతరం సభ మంగళవారం ఉదయం 10 గంటలకు వాయిదా పడింది. మరోవైపు, ఈ నెల 13న కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు సభ్యులను ఆహ్వానిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ మేరకు సభ్యులకు లేఖలు పంపామని.. వ్యక్తిగత ఆహ్వానంగా భావించి అందరూ రావాలని కోరారు.తెలంగాణ బడ్జెట్ సెషన్‌లో కృష్ణా జలాలపై వాడీవేడిగా చర్చ జరిగింది.

మిగతా 2లో..

## మంత్రి ఉత్తమ్‌వి అబద్ధాలు

- కేఆర్ఎంబీపై అసెంబ్లీ తీర్మానం ఘనత బీఆర్ఎస్‌దే
- చలో నల్లగొండ పిలుపుతోనే సర్కారు కదిలింది: హరీశ్



హైదరాబాద్(జనంసాక్షి): నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సభలో అన్నీ అవాస్తవాలే చెప్పారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇవాళ అసెంబ్లీలో మాట్లాడుతూ.. సర్కారు కేఆర్ఎంబీపై చేసుకున్న ఒప్పందాలను నిరసిస్తూ.. తాము నల్లగొండలో సభకు ఏర్పాటు చేస్తున్న తరుణంలో అసెంబ్లీలో బిల్లు పెట్టడం శుభపరిణామమన్నారు. ఇది ముమ్మాటికీ

మిగతా 10లో..

## 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో 12 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-2 ఐజీగా రాచకొండ సీపీ సుధీర్‌బాబు బదిలీ కాగా.. ఆయన స్థానంలోకి తరుణ్ జోషి

మిగతా 2లో..

## తెలంగాణలో హుక్కాపై నిషేధం

- అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ
- పొగాకు ఉత్పత్తుల ప్రచారంపైనా రాష్ట్రం నిషేధం



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేదించే సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా 2లో..

## నేడు చలో మేడిగడ్డ

హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్

అక్రమాలను బయటపెట్టడమే లక్ష్యంగా యాత్ర • రూ.వేలకోట్లు నీటి పాలయ్యాయని ఆరోపణ

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరంప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా పరిశీలించనున్నారు. దాదాపు 80 మంది ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి ఆయన మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ వద్దకు రానున్నారు. బ్యారేజీలో నిర్మాణ లోపాలు, కుంగుబాటుకు కారణాలను అధికారులు ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున రావడంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో మరింత అప్రమత్త మయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోభాగంగా నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ దెబ్బతిన్న ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. మంగళ వారం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు కలిసి ఆయన స్వయంగా బ్యారేజీని పరిశీలించ నున్నారు. ప్రజల సమక్షంలోనే అధికారులు బ్యారేజీ

మిగతా 2లో..



## ఉద్యోగ అభ్యర్థులకు వయోపరిమితి పెంపు

46 ఏళ్ల వరకు దరఖాస్తుకు అవకాశం

జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్(జనంసాక్షి):ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. 46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే విధంగా వయో పరిమితి సడలింపుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా.. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నిర్వహిస్తామని శాసన సభలో ప్రకటించారు. కొన్ని నిబంధనల కారణంగా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఆలస్యమైందని.. త్వరలోనే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తాజాగా వయో పరిమితి 46 ఏళ్లకు పెంచాలని తీసుకున్న నిర్ణయంతో జీవో విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం మళ్లీ నోటిఫికేషన్

మిగతా 10లో..

## రాజ్యసభకు సోనియా!

రాయ్‌బరేలీ నుంచి బరిలో ప్రియాంక?



దిల్లీ(జనంసాక్షి):కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ రాజ్యసభకు నామినేట్ కాబోతున్నారంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల నుంచి వైదొలిగి తన కుమార్తె ప్రియాంకా గాంధీని రంగంలోకి దించే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. తెలంగాణ సహా పలు రాష్ట్రాలు సోనియాను తమ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించాలని కోరుతున్న వేళ ఆమె రాజస్థాన్ నుంచి నామినేట్ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. 2006 నుంచి సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్‌బరేలీ నుంచి ప్రియాంకా గాంధీ పోటీ చేస్తారని ప్రచారం సాగుతోంది. ఒకవేళ అదే జరిగితే ఆమె తొలిసారి ఎన్నికల బరిలో నిలిచే స్థానం ఇదే కానుంది. రాయ్‌బరేలీ కాంగ్రెస్‌కు మంచి పట్టున్న సీటు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ ప్రభంజనంతో అమేఠీలో రాహుల్ ఓటమి, దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు తీవ్ర ప్రతికూలతలు ఎదురైనా రాయ్‌బరేలీలో మాత్రం హస్తం పార్టీ తట్టుకొని నిలబడింది. అయితే, సోనియా గాంధీ రాజ్యసభకు నామినేట్ కాబోతున్నారనే అంశంపై ఇప్పటివరకు ఊహాగానాలే తప్ప ఎలాంటి అధికారిక సమాచారం లేదు.ఎన్నో ఏళ్లుగా ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని చూస్తోన్న ప్రియాంకకు ఇది సురక్షితమైన సీటుగా కాంగ్రెస్ భావిస్తోంది. 1950ల నుంచి ఇది కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. తొలుత ఆమె తాత ఫిరోజ్‌గాంధీ ఇక్కడి నుంచే విజయం సాధించారు. 2019 జనవరిలో అధికారికంగా రాజకీయ అరంగేట్రం చేసిన ప్రియాంకగాంధీ ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనే పోటీ చేస్తారని అంతా

మిగతా 2లో..

## జీవో 46 రద్దుపై హైపవర్ కమిటీ

పోలీస్ నియామకాల్లో సాధ్యాసాధ్యాలపై చర్చ

- అసెంబ్లీ చర్చించి కేబినెట్ సబ్ కమిటీ ద్వారా కొత్త నోటిఫికేషన్లు
- కీలక అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమాలోచనలు



హైదరాబాద్ బ్యూరో(జనంసాక్షి): పోలీస్ నియామకాల్లో జీవో నంబర్ 46 రద్దుపై సాధ్యాసాధ్యాలపై సీఎం రేవంత్‌రెడ్డి హైపవర్ కమిటీతో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భేటీ కాగా మంత్రి శ్రీధర్ బాబు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, అదన పు అడ్వకేట్ జనరల్ రంజిత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితో పాటు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ శ్రీనివాసరావు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. త్వరలో పలు పోస్టులకు సంబంధించి నియామక పత్రాలు జారీ చేయనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, ఈ విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై అడ్వకేట్ జనరల్ సలహా, సూచనలు సూచనలు తీసుకున్నారు. గతంలో నోటిఫికేషన్ జారీ చేసి సెలెక్షన్ ప్రాసెస్ పూర్తయిన పోస్టులతో పాటు, కొత్త పోస్టుల నోటిఫికేషన్ కోసం చేపట్టాల్సిన చర్యలపై సీఎంకు అధికారులు సూచనలు చేశారు. మార్చి 2022లో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ జారీచేయగా.. క్టోబర్ 4, 2023కు 15,750 పోస్టులకు సెలక్షన్ ప్రక్రియ పూర్తయ్యింది. కోర్టు కేసుతో పెండింగ్‌లో ఉండగా.. ప్రక్రియ పూర్తయినవారికి నియామక పత్రాలు అందించాలని ఇటీవలే హైకోర్టు తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు నియామక పత్రాలు అందించడం తప్ప వేరేమార్గం లేదని అడ్వకేట్ జనరల్, అధికారులు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొత్త నోటిఫికేషన్లకు జీవో 46 రద్దు సాధ్యాసాధ్యాలను పరిశీలంచాలని సీఎంకు అధికారులు సూచించగా.. అసెంబ్లీలో చర్చించి కేబినెట్ సబ్ కమిటీ ద్వారా కొత్త నోటిఫికేషన్ల నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చెప్పినట్టు తెలిసింది.

## బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషన్‌గా మారింది

మధ్యప్రదేశ్ మున్సిపల్ అధికారులకు హైకోర్టు చురకలు

ఉజ్జయిని(జనంసాక్షి):మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఇంటి కూల్చివేత కేసులో మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇండోర్ హైకోర్టు చురకలంటించింది. ఎవరి ఇంటినైనా కూల్చడం ఫ్యాషన్‌గా మారిందని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. దోషులకు కోర్టు జరిమానా కూడా విధించింది. బుల్డోజర్‌తో ఇంటిని కూల్చిన చర్యపై హైకోర్టు ప్రశ్నలు సంధించింది. ఇండోర్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ వివేక్ రుషియా మాట్లాడుతూ.. సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా ఇప్పుడు ఏ ఇంటినైనా కూల్చివేయడం 'ఫ్యాషన్'గా మారిపోయిందని వ్యాఖ్యానించారు.ఉజ్జయినిలో ఓ కేసుకు సంబంధించి నిందితుడి భార్య హైకోర్టును ఆశ్రయించగా.. ఈమేరకు వ్యాఖ్యలు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రాహుల్ లంగ్రి అనే వ్యక్తి ఓ ఆస్తి వివాదంలో ఒక వ్యక్తిని బెదిరించి అతడిపై దాడి చేశాడు. దీంతో ఆ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో రాహుల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. అనంతరం పోలీసులు, మున్సిపల్ అధికారులు కలిసి

మిగతా 10లో..





## భారత మాజీ నావికాదళ అధికారులకు విముక్తి

భారత్‌కు అప్పగించిన ఖతార్ • ఫలించిన మోదీ దౌత్యం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనిమిది మంది భారత నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. 18 నెలలుగా వీరు అక్కడి జైల్లో ఉన్నారు. వీరికి విధించిన మరణ దండనను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చిన విషయం తెలిసిందే. తాజాగా దాని నుంచి కూడా విముక్తి కల్పించిన ఖతార్ భారత్‌కు అప్పగించారు. ఏడుగురు ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు. ఖతార్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. దహ్రా గ్లోబల్ కంపెనీలో పనిచేస్తూ ఖతార్‌లో అరెస్టయిన ఎనిమిది మంది భారతీయ పౌరులను విడుదల చేయడాన్ని భారత ప్రభుత్వం

మిగతా 2లో..

## గాజా సరిహద్దులో ఇజ్రాయెల్ వైమానిక దాడి

63 మంది మృతి, పలువురికి గాయాలు

గాజా(జనంసాక్షి): ఇద్దరు బందీలను కాపాడేందుకు దక్షిణ గాజాలోని రఫా సరిహద్దులో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 63 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఈ విషయాన్ని రఫా ఆస్పత్రి అధికారులు పేర్కొన్నారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని తెలిపారు. అయితే, అంతకుముందు, యుద్ధంలో తొలిసారిగా హమాస్ దగ్గర బందీలుగా ఉన్న వారిలో ఇద్దరిని ఇజ్రాయెల్ సైన్యం కాపాడింది. రఫా నగరంలో అర్ధరాత్రి చేపట్టిన ఆపరేషన్‌లో వారిని రక్షించినట్లు ఇవాళ తెల్లవారు జామున ఐడీఎఫ్ వెల్లడించింది. ఇక, రఫాలో ఐడీఎఫ్, ఐఎస్ఏ (షిన్‌బెట్ సెక్యూరిటీ ఏజెన్సీ), పోలీసులు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో ఇజ్రాయెల్‌కు చెందిన ఫెర్నాండో సిమోన్ మార్మన్, లూయిస్ హర్ ను హమాస్ చెర నుంచి ఇజ్రాయెల్ సైన్యం కాపాడింది. వీరిని గతేడాది అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు నిర్ యిత్జక్ కిబుట్జ్

మిగతా 10లో..



## ఢిల్లీ అష్టదిగ్బంధనం

రైతుసంఘాల నిరసన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం



2లో

## బలపరీక్షలో నెగ్గిన నితీశ్ ప్రభుత్వం

2లో

మద్దతుగా నిలిచిన 129 మంది ఎమ్మెల్యేలు

## పారదర్శకంగా నియామక ప్రక్రియ:మోదీ

2లో

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విషాదం

విద్యుదాఘాతంతో కానిస్టేబుల్ మృతి

వార్త 3లో వార్తలు 2లో


## పోలీసుల కస్టడీలో తోట శ్రీపతిరావు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** కరీంనగర్ లోని వివేకానందపురి కాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ యొక్క తీగలగుట్టపల్లి లోని రోడ్ నెంబర్ 16, కార్తికేయనగర్ లో నిర్మాణంలో ఉన్న ఇంటి పిల్లర్లను కూల్చి అక్రమంగా భూకబ్జాకు పాల్పడ్డ నిందితుడు ఆర్టీఏ మెంబర్ తోట శ్రీపతిరావును ఈ నెల 06 వ తేదీ మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు నిందితుడిని 14 రోజుల రిమాండ్ విధించి, జైలుకు తరలించిన విషయం విధితమే ఇదిలా ఉండగా జైలులో ఉన్న శ్రీపతిరావును పై కేసుకు సంబంధించి మరింత కీలక సమాచారం సేకరించేందుకు కోర్టు ద్వారా అనుమతి మేరకు సోమవారం రోజు ఉదయం 10.30 గంటల నుండి మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల వరకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా పోలీస్ కస్టడీలోకి తీసుకున్న శ్రీపతిరావు కరీంనగర్ లోని ఇంట్లో సోదాలు జరిపినట్లు తెలిసింది. ఇట్టి సోదాల్లో నమోదైన కేసుకు సంబంధించిన పలు కీలక డాకుమెంట్లను లభించాయని వాటిని కరీంనగర్ రూరల్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారని తెలిపారు.

## మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతి అని తేలితే..
# కేసీఆర్‌ను అరెస్టు చేస్తారా?

### భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు రేపు మేడిగడ్డ పర్యటన చేస్తున్నారు. అట్టి ప్రాజెక్టులో ఏమైనా లోపాలు జరిగినట్టు తేలితే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను అరెస్టు చేసి ఆయన ఆస్తులు జప్తు చేసే దమ్ముంటేనే మీరు మేడిగడ్డ పర్యటన చేయండని, లేదా తూతూ మంత్రంగా ప్రజలను మభ్య పెట్టేందుకు పర్యటన చేయవద్దని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. సోమవారం ఆయన ప్రజాహిత పాదయాత్రలో భాగంగా వేములవాడలో విలేకరులతో మాటాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండు ప్రజలను మోసం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఒకరిపై ఒకరు తిట్టుకుంటున్నారే తప్ప ప్రజల సంక్షేమం కోసం ఏం చేద్దాము ఆలోచించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తారు, వాటికి సంబంధించిన బడ్జెట్ ఏంటి వీటిని బిఆర్ఎస్ వాళ్లు ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టులో ఎల్ అండ్ టి వారు టెండర్ దక్కించుకున్నప్పటికీ కెసిఆర్ కుటుంబ సభ్యులలో కొందరు వారిని బెదిరించి వారి వద్ద సబ్ టెండర్ తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టారే వారిని కూడా అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టులో లోపాలు జరిగిన వాటికి పూర్తిస్థాయి బాధ్యత కేసిఆర్ వహించాలని, లక్ష కోట్ల ధనం కేసీఆర్ వద్ద నుండి వసూలు చేసి ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## బలపరీక్షలో నెగ్గిన నితీశ్ ప్రభుత్వం

### మద్దతుగా నిలిచిన 129 మంది ఎమ్మెల్యేలు



**బీహార్(జనంసాక్షి):** బీహార్ అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సర్కార్ విజయం సాధించింది. అసెంబ్లీలో జరిగిన ఫ్లోర్ టెస్ట్‌లో సీఎం నితీశ్ కుమార్‌కు 129 మంది ఎమ్మెల్యేలు మద్దతుగా నిలిచారు. దీంతో ఆయన బలపరీక్షలో సునాయసంగా గట్టెక్కేశారు. మరోవైపు అసెంబ్లీ నుంచి విపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. అంతక ముందు ఆర్జేడీకి మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలందరినీ హైదరాబాద్‌లో ఉంచారు. జేడీయూకు చెందిన కొంత మంది ఎమ్మెల్యేలు నితీష్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తారేమోనని ప్రచారం జరిగింది. కానీ మొత్తానికి నితీష్ కుమార్ ఫ్లోర్ టెస్ట్‌లో నెగ్గారు. ఇటీవలే ఆయన ఎన్డీఏ కూటమిలో చేరారు. బీజేపీ ఎమ్మెల్యేలంతా నితీష్‌కు మద్దతుగా నిలవడంతో బలపరీక్షలో విక్టరీ సాధించారు. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలున్నాయి. మ్యాజిక్ ఫిగర్‌కి 122 సీట్లు ఉండాలి. నితీష్ వర్గం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. దీంతో సభలో ఉన్న 129 మంది ఎమ్మెల్యేలంతా నితీష్‌కు మద్దతుగా ఓటు వేశారు. దీంతో అవిశ్వాస తీర్మానంలో నితీష్ సర్కార్ సునాయసంగా గట్టెక్కేసింది. ఇటీవలే ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన మహాకూటమి నుంచి జేడీయూ బయటకు వచ్చి ఎన్డీఏతో జతకట్టింది. ముఖ్యమంత్రి పదవికి నితీష్ రాజీనామా చేసిన రోజే.. కొన్ని గంటల్లో బీజేపీ మద్దతుతో నితీష్‌కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి హిస్టరీ సాధించారు. సోమవారం జరిగిన బలపరీక్షలో కూడా ఆయన విజయం సాధించారు.

## తమిళనాడు అసెంబ్లీలో అరుదైన ఘటన

### అసెంబ్లీలో ప్రసంగం చదవకుండానే వెళ్లిపోయిన గవర్నర్ ఆర్.ఎన్ రవి

**తమిళనాడు(జనంసాక్షి):** తమిళనాడు సర్కార్ కు ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్ రవి షాక్ ఇచ్చారు. స్టాలిన్ ప్రభుత్వానికి గవర్నర్ కు మధ్య ఉన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి. సోమవారం తమిళనాడు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు గవర్నర్ ఆర్.ఎన్ రవి అసెంబ్లీకి వచ్చారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభించిన కొద్ది నిమిషాలకే తన ప్రసంగాన్ని ముగించారు. ఆయన ప్రసంగం ప్రారంభంలో సీఎం స్టాలిన్, స్పీకర్, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం తాను ప్రసంగం చదవడం లేదని చెప్పి ముగించారు. ప్రసంగంలోని అంశాలు సరిగా లేవన్నారు. ప్రసంగం ప్రారంభించే ముందు, పూర్తయిన తర్వాత జాతీయ గీతం ఆలపించాలని తాను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానని గవర్నర్ ఆర్.ఎన్ రవి అన్నారు. కానీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అందుకే తాను ప్రసంగం చదవ లేదని గవర్నర్ తేల్చి చెప్పారు. ప్రసంగంలోని చాలా అంశాలపై తనకు అభ్యంతరాలున్నాయని గవర్నర్ ఆర్.ఎన్ రవి తేల్చి చెప్పారు. అసలు నిజాలు, క్షేత్రస్థాయి పరిస్థితులకు ప్రసంగంలోని అంశాలు ప్రతిబింబించడం లేదన్నారు. ఇటీవల కేరళ రాష్ట్రంలోనూ ఇలాంటి ఘటన జరిగింది. అక్కడి గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కూడా ప్రసంగంలోని కేవలం లాస్ట్ పేరా చదవి గవర్నర్ ప్రసంగాన్ని ముగించారు.

# రాష్ట్ర ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించం

ఇలాంటి కీలక సమయంలో సభకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోవడాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధాం పడి ఉందని సీఎం పేర్కొన్నారు. హరీశ్‌రావు సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత చర్చల్లో పాల్గొనకపోవడాన్ని తప్పుపట్టారు. కృష్ణా జలాలపై చర్చ జరుగుతుంటే ఒక వ్యక్తి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తిని కరీంనగర్ నుంచి తరిమికొడితే.. మహబూబ్‌నగర్ వాసులు ఎంపీగా గెలిపించారన్నారు. ఇంత ముఖ్యమైన అంశంపై మాట్లాడేందుకు కేసీఆర్ ఎందుకు రాలేదని నిలదీశారు. ఈ రోజు తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాణ ప్రదమైన కృష్ణా జలాలపై అసెంబ్లీలో ప్రజా ప్రభుత్వం చర్చ పెట్టిందన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టిందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..? అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా..? అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఎంపీగా బిక్ష పెట్టిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రయోజనాలే పట్టని కేసీఆర్ కు తెలంగాణ ప్రయోజనాలు పడతాయా? అని నిలదీశారు. నీళ్లపై కీలక చర్చ జరుగుతున్నప్పుడు.. ఆ వ్యక్తి ఫాం హౌస్‌లో పడుకున్నారని కేసీఆర్ ను ఉద్దేశించి విమర్శించారు. మరోవైపు బీఆర్ఎస్ నేత సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. పద్మారావును నిజమైన తెలంగాణ ఉద్యమకారుడిగా పేర్కొన్నారు. ఆయనకు ప్రతిపక్ష నాయకుడు చేస్తే బాగుంటుందన్నారు. 551 టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావాలని.. ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారని.. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ అనుకూలమా కాదా చెప్పాలి? అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువదీరిన తర్వాత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం కోసం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. ఆ సమయంలో కేసీఆర్ తుంటికి శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకున్నారు. అందువల్లే ఎమ్మెల్యేగా కూడా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇటీవల అసెంబ్లీకి స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ ఛాంబర్ లో శాసనసభ్యుడిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారు. ఇక ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదాలో సభకు వస్తారని అందరూ భావించారు. కానీ రాలేదు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగం రోజు కూడా గులాబీ బాస్ అసెంబ్లీవైపు చూడలేదు. బీఏసీ మీటింగ్ కేసీఆర్, కడియం శ్రీహరి పేర్లను బీఆర్ఎస్ ఇచ్చింది. కానీ బీఆర్ఎస్ అధినేత బీఏసీ సమావేశానికి డుమ్మాకొట్టారు. హరీశ్ రావును పంపించారు. కానీ పేరు లేకపోవడం హారీష్ రావును బీఏసీ మీటింగ్ నుంచి బయటకు పంపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజైన కేసీఆర్ శాసన సభకు వస్తారని భావించారు. అప్పుడు కూడా కేసీఆర్ గైర్హాజరయ్యారు. బడ్జెట్ పై జరిగిన చర్చలోనూ గులాబీ బాస్ పాల్గొనలేదు. ఇప్పుడు కృష్ణా జలాలపై కీలమమైన చర్చ జరుగుతున్న సమయంలో ఆయన రాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందుకే స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ రాకపోవడాన్ని తప్పు పట్టారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణా జలాలు తెలంగాణకు ప్రధాన ఆధారమని.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు విఫలమైందని ధ్వజమెత్తారు. కృష్ణాజలాలపై గత ప్రభుత్వం సరైన వాదనలను వినిపించలేదన్నారు. ఏపీ ప్రభుత్వం అదనపు నీటిని తరలిస్తున్నా మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇన్ ఫ్లో తగ్గి.. డైవర్షన్ పెరిగిందన్నారు. పాలమూరు- రంగారెడ్డికి రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో 1200 టీఎంసీలు డైవర్ట్ అయినట్లు పేర్కొన్నారు. 811 టీఎంసీలలో కేవలం 299 టీఎంసీలనే క్లెయిమ్ చేశారని.. అలాంటి బీఆర్ఎస్ 50 శాతం కావాలని మాట్లాడటం వింతగా ఉందన్నారు. చేసిందంతా చేసి.. నల్లగొండలో సభ పెడితే ఏం లాభం ఉంటుందని ప్రశ్నించారు. నీటి పంపకాల విషయంలో గత ప్రభుత్వం ఎలాంటి అబ్జెక్షన్ చెప్పకుండా మిన్నకుండిపోయిందన్నారు. ఏపీ సీఎం జగన్ కు.. నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ కృష్ణా జలాలను ధారపోశారని ఘాటు విమర్శలు చేశారు. ఇకపై సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా కృష్ణాజలాలను తరలించే ప్రసక్తే లేదన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పే ప్రసక్తే లేదన్నారు. కృష్ణాజలాలపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. నదీజలాల పంపకాల్లో అన్యాయం జరిగిందనే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడితే.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా అన్యాయమే జరుగుతుందని మంత్రి ఉత్తమ్ వాపోయారు. బీఆర్ఎస్ వచ్చాక కృష్ణాజలాల్లో మరింత అన్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో.. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీకి వెళ్లి 299 టీఎంసీలు పంపకానికి ఒప్పుకుని.. నీటి వాటాలో తెలంగాణకు శాశ్వత నష్టం చేశారని దుయ్యబట్టారు. కృష్ణాజలాలపై ఏపీ సీఎం జగన్, కేసీఆర్ ఏకాంత చర్చలు జరిపారని.. ఈ విషయాన్ని స్వయంగా జగనే అసెంబ్లీలో చెప్పారన్నారు. శ్రీశైలం నుంచి రోజుకు 3 టీఎంసీల నీరు ఏపీకి వెళ్తుందని, దీనిపై ఎప్పుడైనా కేసీఆర్ నోరువిప్పి మాట్లాడారా ? అని ప్రశ్నించారు. నాడు బీఆర్ఎస్ చేసిన ఘనకార్యంతో.. నేడు నాగార్జునసాగర్ డ్యాం ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.

## పారదర్శకంగా నియామక ప్రక్రియ

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నియామకాల ప్రక్రియను తమ ప్రభుత్వం పారదర్శకంగా మార్చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం ఆయన 'రోజ్‌గార్ మేళా' కింద ఉద్యోగాలు పొందిన లక్షమందికిపైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందించి మాట్లాడారు. తమ ప్రభుత్వం నియామక ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తోందని పీఎం మోదీ అన్నారు. ప్రతి ఒక్క అభ్యర్థి తన సామర్థ్యం ప్రదర్శించేలా సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగానికి అభ్యర్థి దరఖాస్తు చేసుకొన్నప్పటి నుంచి అపాయింట్‌మెంట్ లేఖను అందుకొనే వరకూ ఉన్న సమయాన్నిపూర్తిగా కుదించామన్నారు. గత ప్రభుత్వాలు నియామక ప్రక్రియల్లో జాప్యం చేసేవారన్నారు. దీంతో అవి సుదీర్ఘంగా సాగేవికావన్నారు. ఉద్యోగాల నియామకం సమయం సుదీర్ఘంగా ఉండడం వల్ల లంచాల వసూళ్లు వంటివి జోరుగా చోటు చేసుకొనేవని పీఎం మోదీ అన్నారు. తమ ప్రభుత్వం నియామకాలను పారదర్శకంగా చేపడుతోందన్నారు. దేశానికి యువత సేవ చేసేలా 2014 నుంచి వారికి సహకరించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నాని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం 'వికసిత్ భారత్' ప్రయాణంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలక పాత్రేనని మోదీ అన్నారు. నేడు కొత్తగా చేరుతున్న లక్షమంది ఉద్యోగులు మాకు నూతన శక్తిని అందిస్తారన్నారుత. వారు ఏ శాఖలో చేరారన్నది ముఖ్యం కాదు.. దేశానికి అంకిత భావంతో సేవ చేయడం కీలకమని మోదీ అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకొంటే ఈ పదేళ్లలో మేం 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలను కల్పించామని ప్రధాని తెలిపారు. యువతకు 10 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని ప్రధాని మోదీ అక్టోబర్ 2022లో ప్రారంభించారు. తాజాగా ఆయన 'కర్మయోగి భవన్'కు శంకుస్థాపన చేశారు. 'మిషన్ కర్మయోగి' కింద వివిధ వర్గాలను సమన్వయం చేసుకోవడానికి ఈ భవనాన్ని వినియోగించనున్నారు. సామర్థ్యాల పెంపునకు అవసరమైన సంకల్పాన్ని మిషన్ కర్మయోగి బలోపేతం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

## తెలంగాణలో హుక్కాపై నిషేధం

మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం. ఒక సిగరెట్‌తో పోల్చితే, ఒక హుక్కా సెషన్‌లో దాదాపు 125 రెట్లు పొగ, 25 రెట్లు తారు , 2.5 రెట్లు నికోటిన్, 10 రెట్లు కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత దానికి బానిసలవుతారు. ఈ పోకడ ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్ హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా బ్యాన్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. హుక్కా నిషేధం బిల్లుపై సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు క్లోజ్ అవ్వనున్నాయి. హుక్కా నిషేధం వెంటనే అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఉత్పత్తులను కూడా అమ్మటం, కొనటం నేరంగా పరిగణించబడుతుంది. నాలుగోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక కీలక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేధించే సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హుక్కా సెంటర్లపై నిషేదం అవసరమని అన్నారు. యువత ధూమపానానికి వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. పొగకంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. అంతకుముందు దివంగత సభ్యులకు శాసనసభలో సంతాపం తెలిపారు. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనే హుక్కా నిషేధంపై నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ప్రకటించలేదు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం.. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత బానిసలుగా మారిపోతారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా నిషేధం విధిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. హుక్కా నిషేధంపై బిల్లును సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఒకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు మూతపడనున్నాయి. హుక్కా నిషేధం అమల్లోకి వస్తుంది.

## రాజ్యసభకు సోనియా!

భావించారు. వారణాసిలో ప్రధాని నరేంద్రమోదీతో తలపడతారని ప్రచారం జరిగింది. అయితే, ఆ సమయంలో పార్టీకి సారథ్యం వహించిన రాహుల్‌గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లో పార్టీని పునరుద్ధరించే బాధ్యతను ఆమెకు అప్పగించారు. అయితే, 2019 లోక్‌సభ ఎన్నికలు, 2022లో జరిగిన ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా చేతిలో కాంగ్రెస్‌కు ఘోర పరాభవం తప్పలేదు. ఇదిలాఉండగా.. సోనియాగాంధీ తమ రాష్ట్రం నుంచే రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించాలని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. ఇటీవల మాజీ సీఎం కమల్‌నాథ్ ఆమెను దిల్లీలో కలిసి తమ పార్టీ రాష్ట్ర శాఖ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కోరినట్లు కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితు పట్వారీ సోమవారం వెల్లడించారు. గతంలో ప్రధాని పదవిని తిరస్కరించిన సోనియా ఇక్కడినుంచి రాజ్యసభకు వెళ్తే ప్రజల గొంతుక బలపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ కమల్‌నాథ్‌కు రాజ్యసభ సభ్యుడిగా ఆసక్తి ఉంటే తాము మద్దతిస్తామన్నారు. మధ్యప్రదేశ్‌లో ఐదు రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ నాలుగు సీట్లలో భాజపా పోటీ చేస్తుండగా.. ఒకచోట ప్రతిపక్ష కాంగ్రెస్ బరిలో నిలుస్తోంది.

## 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

రానున్నారు. రామగుండం కమిషనర్‌గా శ్రీనివాసులు, సైబరాబాద్ ట్రాఫిక్ సంయుక్త సీపీగా జోయల్ డేవిస్‌కు స్థానచలనం కల్పించారు.

## ఢిల్లీ అష్టదిగ్బంధనం

### రైతుసంఘాల నిరసన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రైతు సంఘాలు మరోసారి కదం తొక్కాయి. తమ డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం దేశ రాజధానిలో భారీ నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశాయి. దీంతో అప్రమత్తం అయిన ప్రభుత్వం ఢిల్లీని దిగ్భంధనం చేసింది. ఈ క్రమంలో ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ కూడా డైవర్ట్ చేశారు. రైతు సంఘాల నిరసన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రైతు సంఘాల నేతలు, రైతులు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు సింఘు, ఘజీపూర్, తిక్రీ సరిహద్దుల వద్ద బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. సరిహద్దుల్లో గల రహదారిపై మేకులను అమర్చామని పోలీసులు తెలిపారు. బారికేడ్లు దాటి రావాలని చూసే వారి వాహనాల టైర్లు పంక్చర్ అవుతాయని స్పష్టం చేశారు. ఢిల్లీలోకి ప్రవేశించే సరిహద్దుల గుండా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 1000 నుంచి 1500 మంది పోలీసులు విధులు నిర్వహిస్తారు. బస్టాండ్, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, రహదారుల గుండా పోలీసులు విధుల్లో ఉంటారు. పంజాబ్ హర్యానా సరిహద్దులను ఇప్పటికే మూసివేశారు. ముందు జాగ్రత్త చర్యగా అంబాలా, కురుక్షేత్ర, కైతాల్, జింద్, హిసార్ జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బల్క్ మేసెజ్ సర్వీసులను నిలిపివేశారు. పంటకు కనీస మద్దతు ధర, గతంలో నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని కేంద్ర ప్రభ ుత్వాన్ని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 8వ తేదీన కేంద్ర మంత్రుల బృందం తొలి విడత జరిపిన చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు.

# నేడు చలో మేడిగడ్డ

దెబ్బతినడానికి కారణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించనున్నారు. శాసనసభలో నీటిపారుదలశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన ప్రభుత్వం... అందులో మేడిగడ్డ లోపాలను ప్రత్యేకంగా ఎత్తిచూపింది. నీటిపారుదల శాఖలో అవినీతి, అక్రమాలపై చర్చించనుంది. సభలో తాము చెప్పినవన్నీ నిజాలే అని నిరూపించేందుకే ఎమ్మెల్యేల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ సందర్శించనున్నారు. కేవలం పేపర్ పై మాటలు చెప్పడం కాదని....తాము చేసిన ఆరోపణలను రుజువులతో సహా నిరూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గత సమావేశాల్లోనే సవాల్ విసిరారు. నీటిపారుదలశాఖపై జరిగే చర్చలో ప్రతిపక్షనేత కేసీఆర్ సైతం పాల్గొనాలని రేవంత్ రెడ్డి కోరారు. మేడిగడ్డ సందర్శనకు కేసీఆర్ తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా రావాలని ఆయన రేవంత్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా మేడిగడ్డ సందర్శనకు రానుండటంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. సరిహద్దు ప్రాంతం చత్తీస్ ఘడ్ లో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉండటంతో మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చే మార్గంలో కల్వర్లులు, రహదారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటిస్తుండటంతో పె÷-దదెఎత్తున అభిమానులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. స్పెషల్ పోలీసులు అటవీప్రాంతంలోని గ్రామాలను జల్లెడపడుతున్నారు. మేడిగడ్డ సందర్శన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రజాపాలన పేరిట సీఎం రేవంత్ రెడ్డి వారితో నేరుగా ముఖాముఖి నిర్వహించనున్నారు. కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఇప్పటికే విమర్శలు వచ్చాయి. అదంతా మేడిపండు చందంగా మారిందని తేలింది. కమిషన్ల కోసం నిర్మించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రాజెక్ట్ లో భారీ లోపాలు బయటపడ్డాయి. అయితే వాటిని భూతద్దంలో చూపి ప్రజలను భయపెడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడ్డారు. కనీసం ఇప్పటి వరకు టెక్నికల్ ఎంక్వైరీ కమిటీ ఎందుకు వేయలేదని వారు ప్రశ్నించారు. కేవలం ప్రాథమిక విచారణ ఆధారంగానే ప్రాజెక్టుపై రాజకీయం చేస్తూ దీన్ని పక్కన పెట్టే కుట్రలకు ప్రభుత్వం తెరలేపిందని ఆరోపించారు. కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 13న నల్గొండలో బీఆర్ ఎస్ బహిరంగ సభ ఏర్పాటు చేసిన రోజే..కావాలని సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డపై దండయాత్రకు వెళ్తున్నారని వారు ఆరోపించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాభవన్‌లో ఆదివారం ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అసెంబ్లీలో ఇరిగేషన్‌పై శ్వేతపత్రం విడుదల నేపథ్యంలో ప్రజా ప్రతినిధుల సమావేశం ప్రత్యేకత సంతరించుకుంది. కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ దాదాపు గంటకుపైగా జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఉమ్మడి రాష్టానికి కృష్ణ జలాల్లో వాటా శాతం ఎంత.. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ వాటా శాతం ఎంత ఉంది. గూగుల్ మ్యాప్ ద్వారా కృష్ణ పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల వివరాలను అధికారులు, మంత్రి ఉత్తమ్ వివరించారు. తెలంగాణలో కృష్ణ పరివాహక ప్రాంతం 68 శాతం ఉన్నా, రాష్ట్ర విభజన తర్వాత కేవలం 33 శాతం నీటి వాటాకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎలా ఒప్పందం చేసుకుంది. శ్రీశైలం నుంచి గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులను గూగుల్ మ్యాప్ ద్వారా మంత్రి ఉత్తమ్ వివరించారు.

## భారత మాజీ నావికాదళ అధికారులకు విముక్తి

స్వాగతించింది. ఏడుగురు ఇప్పటికే స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరి విడుదలకు వీలుగా 'ఎమిర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ ఖతార్' తీసుకున్న నిర్ణయాన్ని మేము అభినందిస్తున్నాం అని విదేశాంగ శాఖ సోమవారం ప్రకటన విడుదల చేసింది. గూఢచర్యం ఆరోపణల కింద ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతార్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు మూడుసార్లు మాత్రమే విచారణ జరిపి మరణ శిక్షను ఖరారు చేసింది. దీన్ని రద్దు చేయించేందుకు భారత ప్రభుత్వం దౌత్యపరంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. దీంతో అప్పీలు చేసుకోవడానికి అక్కడి కోర్టు అనుమతించింది. ఎట్టకేలకు పూర్తి విచారణ జరిపిన న్యాయస్థానం మరణ దండనను జైలు శిక్షగా మారుస్తూ 2023 డిసెంబర్ 28న తీర్పునిచ్చింది. దీన్ని కూడా అప్పీలు చేసుకునేందుకు 60 రోజుల గడువిచ్చింది. దీంతో అందుబాటు లో ఉన్న అన్ని న్యాయమార్గాలను వినియోగించుకున్న మన విదేశాంగ శాఖ వారి విడుదలకు విశేష కృషి చేసింది. అవన్నీ ఫలించి ఈరోజు వారు స్వదేశానికి చేరుకోవటంతో భారత్‌కు దౌత్యపరంగా గొప్ప విజయం లభించినట్లయింది. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు, ప్రత్యేకంగా ప్రధాని మోదీ చొరవ వల్లే తమ విడుదల సాధ్య మైందని దిల్లీకి చేరుకున్న నేవీ మాజీ అధికారులు అన్నారు. సోమవారం తెల్లవారుజామున విమానా శ్రయానికి చేరుకున్న వారు 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. 'ఎట్టకేలకు క్షేమంగా ఇంటికి వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆయన వ్యక్తిగత జోక్యం లేకుంటే ఇది సాధ్యమయ్యేది కాదు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీకి కూడా నా కృతజ్ఞతలు' అని ఓ అధికారి అన్నారు. 'మోదీ జోక్యం చేసుకొని ఖతార్ ప్రభుత్వంతో ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం వల్లే మేం ఈరోజు మీ ముందున్నాం. ప్రధానికి, ఖతార్ ఎమిర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడానికి నా దగ్గర మాటల్లేవు. వారిద్దరి మధ్య ఉన్న సత్సంబంధాలే మా విడుదలకు దారితీశాయని దిల్లీకి చేరుకున్న నావికాదళ మరో మాజీ అధికారి అన్నారు. గల్ఫ్ దేశమైన ఖతార్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ
మరియు
కలెక్టర్/ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

**ఫారం -6**

(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)
ప్రాథమిక ప్రకటన

ఫైల్ నెం.బి/02/2022 తేది: 27.10.2023

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం పి.ఎ.పల్లి గ్రామము, పి.ఎ. పల్లి మండలము, నల్గొండ జిల్లాలో విస్తీర్ణం 385 చదరపు గజముల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఎ.ఎం.ఆర్.పి. క్రింద అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకు అవసరము అయి యున్నదని భావించిబడినది పూర్వం ఎ/874/2005 ద్వారా సేకరించబడినది. అందులో క్రింద తెలిపిన వారికి భూమి యొక్క పరిహారం ఇవ్వనందున తిరిగి సేకరణకు ఇవ్వబడుతున్నది.

G.O.Ms. No.54 Irrigation & CAD (LA R&R/A2) Department, dated 25.07.2017 ప్రకారం The Chapter-II and Chapter-III under Sec-10 A(b) Act No.21/2017 under RFCT LA RR Act, 2013ను మినహాయించనైనది మరియు భూసేకరణ కారణంగా ఎటువంటి కుటుంబాలు నిర్వాసితులయ్యే పరిస్థితి లేదు.

కావున ఈ ప్రాజెక్ట్‌కు క్రింద పి.ఎ.పల్లి గ్రామము, పి.ఎ.పల్లి మండలము నల్లగొండ జిల్లాలో నిర్దేశించబడిన కొలతల ప్రకారం, వచ్చిన విస్తీర్ణం 385 చదరపు గజముల భూమి భూసేకరణ నిమిత్తం ఈ క్రింద చూపిన విధముగా కలదు.

గ్రామం: పి.ఎ.పల్లి మండలం: పి.ఎ.పల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం. | టైటిల్ స్వభావము | భూమి స్వభావము | విస్తీర్ణం (చ.గ) | పట్టాదారు పేరు/తండ్రి పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | భూమిపై చెట్లు &నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 483 | పట్టా | ఖాళీ స్థలం మరియు కొంత బేస్ మెంట్ | 385 (బేస్‌మెంట్ 154 గజాలకు పరిహారం ఇవ్వబడినది) | దండేటికారి భారతి బాయి భర్త ఆనంద్‌జీ | 405 382 373 | 409 496 497 | 370 371 372 | 388 389 390 | లేవు |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ, భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013)లోని నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూనష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), ఎ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్గొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), ఎ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్గొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే, భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత భూ యజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్గొండ / భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), ఎ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్గొండ గార్లకు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), ఎ.ఎం.ఆర్.పి., యూనిట్-1, నల్గొండ
సం/- అదనపు కలెక్టర్ నల్గొండ
సం/- జిల్లా కలెక్టర్ నల్గొండ

DIPR RO.No.906/LA/PP/Advt/Pub/2023-24

# వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు కానిస్టేబుల్ బలి

- వన్యప్రాణులను చంపేందుకు అడవుల్లో అమర్చిన కరెంటు తీగలు
- కూంబింగ్‌లో గమనించక తీగలకు తాకిన కానిస్టేబుల్



మృతి చెందిన కానిస్టేబుల్ ప్రవీణ్ (ఫైల్‌ఫొటో)

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు ఓ గ్రేహౌండ్ కానిస్టేబుల్ బలైన సంఘటన కాటారం మండల పరిధిలోని నస్తూర్ పల్లిలో చోటు చేసుకుంది. వన్య ప్రాణులకోసం అమర్చిన కరెంట్ తీగలకు తగిలి ఆదివారం రాత్రి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదచాయలు అలుముకున్నాయి.

భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్ పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు గ్రేహౌండ్ కానిస్టేబుల్ ప్రవీణ్ మరికొంతమంది సిబ్బందితో కలిసి అడవిలో కూబింగ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో వణ్యప్రాణులు వేట కోసం ఏర్పాటు చేసిన కరెంటు వైర్లు తగిలి ప్రవీణ్ స్పాట్ లోనే ప్రాణాలు వదిలాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని కరెంట్ తీగలు అమర్చిన నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

**సీఎం రాక కోసం భద్రతా ఏర్పాట్లలో భాగంగా..**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, మంత్రులు, ఎమ్మెల్యేలు మేడిగడ్డను సందర్శించేందుకు మంగళవారం విచ్చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని పోలీసు అధికారులు సరిహద్దు అటవీ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతానికి అవతలి వైపున ఉన్న మహారాష్ట్ర, చత్తీస్ గడ్ రాష్ట్రాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో వీఐపీల టూర్ కంప్లీట్ అయ్యే వరకూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా సరిహద్దు అడవుల్లో బలగాలను పెద్ద ఎత్తున మోహరించారు. ఆదివారం అర్ధరాత్రి సెర్చింగ్ ఆపరేషన్ లో పాల్గొన్న గ్రౌహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీణ్ కూంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో వన్య ప్రాణుల కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి మృత్యువాత పడ్డాడు. నక్సల్స్ కార్యకలాపాలను నిరోధించేందుకు అడవుల్లో సంచరించే గ్రేహౌండ్స్ బలగాల ప్రాణాలకు ఇలాంటి సంఘటనల వల్ల ముప్పు తప్పడం లేదు.

**వన్యప్రాణుల కోసం అడవుల్లో కరెంట్ ఉచ్చులు..**

వన్యప్రాణుల కోసం అడవుల్లో కరెంట్ ఉచ్చులు అమర్చుతూ వేటగాళ్లు మనుషుల ప్రాణాలతో చలగాట మాడుతున్నారు. వన్య ప్రాణులను హతమార్చేందుకు విద్యుత్ వైర్లను పొదల మాటున అమరుస్తున్నారు. వాటిని గమనించని అడవి జంతువులు విద్యుత్ తీగలు తగలగానే చనిపోతుంటాయి. తెల్లవారి చనిపోయిన అడవి జంతువులను విక్రయిస్తూ వేటగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. అయితే వీటిని అమర్చిన విషయం తెలియని వారు అటుగా వెల్లి ప్రాణాలు కోల్పోతున్నారు. కరెంట్ ఉచ్చులు పెట్టడం, మూగజీవాలను చంపడం వేటగాళ్లకు పరిపాటిగా మారింది. ఇలాంటి వాటిపై సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం వల్ల వేటగాళ్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయనే విమర్శలు ఈ ప్రాంతంలో గుప్పుమంటున్నాయి.

## గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతిపట్ల మంత్రి సురేఖ దిగ్భ్రాంతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కాటారం మండలంలోని మహదేవ్ పూర్ అటవీ ప్రాంతంలో వేటగాళ్ళు వన్యప్రాణులను వేటాడం కోసం అమర్చిన కరెంటు తీగలు తగిలి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఎ. ప్రవీణ్ కుమార్ మృతి చెందడం పట్ల అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూంబింగ్ ఆపరేషన్ చేస్తుండగా ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రవీణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి సమగ్ర వివరాలు సమర్పించాలని చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఎమ్.సి.పర్గెన్ ను మంత్రి ఆదేశించారు. అడవి జంతువులను వేటాడేందుకు వేటగాళ్ళు విద్యుత్ తీగలు అమర్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల వివరాలను సేకరించి గ్రేహౌండ్స్ తో పాటు స్థానిక పోలీసు అధికారులకు అందించాలని మంత్రి సూచించారు. తద్వారా వారు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. వన్యప్రాణులను వేటాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అటవీ అధికారులను ఆదేశించారు.

## ధర్మాన్ని కాపాడకుంటే కాంగ్రెస్ ఖతమే..



- బీజేపీ హయాంలోనే హిందూ ఆలయాలకు పూర్వ వైభవం
- నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి

**బోధన్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ధర్మాన్ని కాపాడకుంటే రానున్న ఎన్నికలలో ప్రధానమంత్రి మోడీ ప్రభంజనంలో కొట్టుకుపోవడం ఖాయమని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ ధర్మపురి స్పష్టం చేశారు. సోమవారం బోధన పట్టణంలోని రాకాసిపేట్ లో గల మార్కండేయ మందిరం, ఏకచక్ర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోశాలను సందర్శించి గోశాల కమిటీ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ, హిందూ దేవాలయాలను కూలగొట్టి మసీదులుగా, దర్గాలుగా మార్చిన కాంగ్రెస్ సర్కారుకు దేశ ప్రజలు గట్టి బుద్ధి చెబుతారన్నారు. ప్రధానమంత్రి మోడీ హయాంలో హిందూ దేవాలయాలకు పూర్వ యోగం వస్తుందని ఇప్పటికే రామ్ లల్లా కోట్లాదిమంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుం దన్నారు. మధురను సైతం త్వరలో కోట్లాది రూపాయలతో మందిర నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. బోధన్‌లో నిరాధారణకుగురవుతున్న ఆలయాలను పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకొస్తామని ఎంపీ అరవింద్ ధర్మపురి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గోశాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆ కార్పొరేటర్ల ఆస్తులపై విచారణ జరిపించాలి

- అవినీతికి పాల్పడ్డ వారిని పార్టీ నుంచి బహిష్కరించాలి
- సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు



**కరీంనగర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరంలో భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన కార్పొరేటర్ల ఆస్తులపై సీబీసిఐడితో విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన బిఅరెస్ కార్పొరేటర్లు ప్రజల సమస్యలను పక్కన పెట్టి అధికార దాహంతో అమాయక ప్రజల భూములను కబ్జాలు చేయడం,భూ తగదాల్లో చొరబడి లక్షలాది రూపాయలు ఆర్జించడం లాంటి చర్యలకు పాల్పడిన వారి అక్రమ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపి బాధిత ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ మధ్య కాలంలో ఇట్టి సంఘటనలపైన సీపీ స్పందించిన తీరుతో, బిఆర్ఎస్ కార్పొరేటర్లను రిమాండ్‌కు తరలించడంతో ప్రజలకు,బాధిత కుటుంబాలకు భరోసా కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంటనే స్పందించి వారిని పార్టీ నుండిబహిష్కరించాలని కోరారు. అధికారం ఉందనే అహంతో బిఆర్ఎస్ వారి అవినీతి, అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. మరికొంత మంది కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు భూములను కబ్జా చేసిన వారు ఉన్నారని ప్రతి ఒక్కరినీ విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో భూ ఆక్రమణలు ఆపాలని ఎంతోమంది ప్రజల జీవితాలతో ఆడుకున్న భూమాఫియా పై ఉక్కు పాదం మోపాలని అసలు దోషులను వెలికి తీయాలని పైడిపల్లి రాజు కోరారు.

## వడగళ్లతో కురిసిన వానకు నేలకొరిగిన పంట

- రైతు చేసిన కష్టం నేలపాలైంది



**భైంసా ఫిబ్రవరి 12(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా,ఎన్నో ఆశలతో రబీలో పంటసాగు చేసిన రైతులకు ఆదివారం సాయంత్రం అకాలంగా కురిసిన గాలి, వాన, వడగళ్లతో రైతు చేసిన కష్టం నేలపాలయ్యింది. ముధోల్ నియోజకవర్గంలోని తానూర్ మండలంలోని పలు గ్రామాల్లో వడగాళ్లు వాన బీభత్సం సృష్టించింది. గాలివానకు పంటలకు తీవ్ర నష్టం కలిగింది. మండలాల్లో చేతికి వచ్చిన మొక్కజొన్న, జొన్న, శనగ, కంది, ధానియలు, పంటలు తీవ్రంగా నష్టపోయాయి. మొక్కజొన్న, జొన్న పంటలు నేలకొరిగాయి. కోతలు కోసి కుప్పలుగా ఉంచిన కంది పంట తడిసి ముద్దయింది. వడగళ్ళకు తానూరు మండలంలోని మసాల్గా గ్రామంలో రైతు సాగుచేసిన పుచ్చకాయ (టర్బుజ్) పంట తీవ్రంగా నష్టపోయారు. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు నేల పాలవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఎంపీ నిధులనుండి లక్ష రూపాయల మంజూరు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** ఎంపీ నిధుల నుండి లక్ష రూపాయలు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న వంటగదికి మరమ్మత్తు పనులు చేపట్టడానికి జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ లక్ష రూపాయలు నిధులను మంజూరు చేశారు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు వంట చేసే షెడ్డు లేక తరగతి గదిలో వంటలు చేస్తూ విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్నారని విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంటగదిలేక తరగతిగది లో వంట చేస్తున్నారని ఎంపీ బిబి పాటిల్ దృష్టికి తీసుకువెళ్లిన మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. వెంటనే స్పందించిన ఎంపీ భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వంటగది కి మరమ్మత్తులు చేపట్టడానికి ఎంపీ నిధులు కేటాయించారు ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్డు లేక విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వంట చేయడానికి అవస్థలు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు సోమవారం ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎంపీ వంటగది మరమ్మతుల కోసం లక్ష రూపాయలు నిధులు మంజూరు చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోతే విద్యాబోధన ఇబ్బందులు ఏర్పడతాయని అటువంటి సమస్యకు అధిక ప్రాధాన్యత నిస్తానని ఈ సందర్భంగా ఎంపీ బిబి పాటిల్ అన్నారు. కిచెన్ షెడ్డు కు నిధులు మంజూరు చేసిన ఎంపీకి విద్యార్థుల తల్లిదండ్రులు భూంపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత మహిళపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల బాగయ్య



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** దళిత మహిళ పై దాడి చేసిన నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల బాగయ్య డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులతో కలిసి జిల్లా ఎస్పీ సింధు శర్మ కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడారు దళిత మహిళను వివస్త్రను చేసి ఇష్టానుసారంగా కారంపొడి చల్లి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకే జిల్లా ఎస్పీ సింధు కు ఫిర్యాదు చేయడం జరిగిందని. ఇట్టి విషయంలో ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎంతమంది ప్రమేయం ఉన్న ఆట్టి వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు గజ్జల చిన్న రాజు, లింగంపేట మండల అధ్యక్షులు మన్నె నరేష్, సదాశివనగర్ మండల అధ్యక్షులు భూపల్లి కవిన్, మండల కన్వీనర్ జగ్గ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నం రాజయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దెల సత్యం, సీనియర్ భూపల్లి గణేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపిక




**రాయికల్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాలలో జరిగిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలలో రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలలో 9వ తరగతి చదువుతున్న ఎంపిక రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన అంపిని, అంపిని ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రధానోపాద్యాయులు శ్రీపతి రాఘవులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ రవీందర్ మల్లేశం గంగ జమున సత్యనారాయణ వనజ జ్యోతి నాగరాజు శ్రావణ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డును అందుకున్న సతీష్, శ్రీనివాసచారి




**చిట్యాల ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ బెస్ట్ టీచర్ నేషనల్ అవార్డును మండలంలోని ఒడితల శ్రీ వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ గోల్ల సతీష్, మండల కేంద్రానికి చెందిన కళ్యాణి క్లినిక్ డాక్టర్ శ్రీనివాస చారి కి వైద్యరత్న నేషనల్ అవార్డును ఆదివారం బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నల్ల రాధాకృష్ణ, డాక్టర్ యు సుబ్రమణ్యం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈనెల 11న ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ ఏడవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో అవార్డును అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్, గౌతమ్, వెంకటేశం, ఐలయ్య, కుమారస్వామి, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ షోటో కాన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మెడల్స్



**ఏటూరునాగారం, ఫిబ్రవరి 12(జనంసాక్షి) :** ఏటూరునాగారంలో జరిగిన 6వ స్టేట్ లెవెల్ షోటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024లో జెడ్పి హెచ్ ఎస్ రామన్న గూడెం కు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఇ శరణ్య, జి మైథిలి, బి అమృత లు అండర్ -14 కటా విభాగంలో సిల్వర్ మెడల్ మరియు ఎస్ కె యాస్మిన్, కె స్పందన లు కటా విభాగం లో బ్రాంజ్ మెడల్ సాధించారు, ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య, కోచ్ ఎండి అబ్బు, సాయి, కరాటే గర్ల్స్ ఇంచార్జ్ పి రమాదేవి విద్యార్థులను సర్టిఫికెట్స్, మెడల్స్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి సూర్యనారాయణ, జి నర్సయ్య, యు రాంబాబు, దేవా, వెంకటరమణ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా అర్రేం లచ్చు పటేల్

**తాడ్వాయి - మేడారం, ఫిబ్రవరి 12(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగే గిరిజనుల ఆరాధ్య దైవ్యం ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది ఈనెల ఫిబ్రవరిలో జరిగే జాతర ఏర్పాట్లను పర్యవేక్షించడానికి మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన అరేం లచ్చు పటేల్ ని చైర్మన్‌గా కమిటీ సభ్యులుగా చిలుకూరు ఐలయ్య, కోడి గోపాల్, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గంగేర్ల రాజారత్నం, యాప అశోక్, పోరిక నారాయణ్ సింగ్, మంజుల బిక్షపతి గౌడ్, సుంచా హైమావతి, చామర్తి కిషోర్, కోరం అబ్బయ్య, ఆలం శశిధర్, వద్దిరాజు రవిచంద్ర, అంకం కృష్ణస్వామి, ఎక్స్ అఫీషియల్ మెంబర్ గా సిద్దబోయిన జగ్గారావు లను నియమించింది, ఈనెల ఫిబ్రవరి 15వ తారీఖున రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## హంతకుడికి శిక్ష పడేలా చేస్తాం

- మాజీ ఎంపీ రాథోడ్ రమేష్



**ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** అత్యంత క్రూరంగా ఖానాపూర్ అంబెద్కర్ నగర్ కు చెందిన షేట్ పెల్లి ఆలేఖ్యను నడి రోడ్డుపై నరికి చంపిన కిరాతకుడికి త్వరగా శిక్ష పడేలా చేస్తామని మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అన్నారు. సోమవారం ఆయన షేట్ పెల్లి ఆలేఖ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోష్,నాయకులు ఆకుల శ్రీనివాస్, అనిల్ రావ్, పార్టీ నాయకులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
13 ఫిబ్రవరి 2024

# ఇసుక లారీలతో ప్రజల ప్రాణాలకు ముప్పు



ఇసుక లారీలు ప్రజల పాలిట మృత్యు కుహరాలుగా మారుతూ వున్నాయి.కోట్లాది రూపాయల తో వేయించిన రోడ్లు లారీల ప్రయాణం వల్ల ధ్వంసం అవుతూ రోడ్డు ప్రమాదాలకు కేంద్ర బిందువు గా నిలుస్తూ వున్నాయి.నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న లారీల డ్రైవర్లుమద్యం సేవించి లారీలు నడిపి అమాయకుల చావుకు కారణంగా నిలుస్తూ వున్నాయి.రోడ్ల మీద ప్రయాణించే వాహన దారులు ఇసుక లారీలు కనిపిస్తే భయ కంపితులు అవుతూ వున్నారు.రోడ్ల మీద ప్రయాణించే వారు ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తూ వున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ నేపథ్యంతో పాటు కొంత పారిశ్రామికంగా అభివృద్ధిలో ముందంజలో ఉన్న సిరుల మాగాణి అయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం లో ములుగు జిల్లా లోఇసుక క్వారీలు వున్నాయి.ఇక్కడ నుండి వేలాది లారీలు,టిప్పర్ ల ద్వారా ఇసుక నిత్యం హైదారా బాద్, భువనగిరి, హన్మకొండ వైపు మరియు కరీంనగర్,సిరోంచ,మంథని,పెద్దపల్లి,మంచిర్యాల ప్రాంతాలతో పాటు మాహరాష్ట్ర సరిహద్దు రహదారులు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ పలు ప్రాంతాలకు అనుసంధానమైన రహదారులు కావున నిత్యం రోడ్లు రద్దీగా ఉంటున్నాయి.జిల్లా కేంద్రానికి అతి సమీపంలో థర్మల్ విద్యుత్ కేంద్రం మరియు సింగరేణి అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు పనుల నిమిత్తం వినియోగింపబడే వివిధ వాహనాలతో పాటు ప్రజారవాణాకు సంబంధమైన వాహనాలు కూడా ఎక్కువగా ఉండటంతో ప్రధాన రహదారులపై రద్దీ ప్రభావం ఎక్కువగా ఉంది.ముఖ్యంగా థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే బొగ్గు లారీలు జిల్లా రోడ్లపై విపరీతంగా నడుస్తున్నాయి.ఇవే కాకుండా వివిధ పట్టణాలకి ఇసుక రవాణా కై కూడా భారీ నుండి అతి భారీ లారీలను ,వివిధ రకాల వాహనాలను వినియోగిస్తున్నారు. వీటితో పాటు థర్మల్ విద్యుత్ కేంద్రంలో వ్యర్థాలలో ఒకటి అయిన బూడిద సరఫరా చేయడానికి కూడా లారీలను ఉపయోగిస్తున్నారు.మేడారం మహా జాతర ఈ నెల 21 నుండి ప్రారంభం అవుతుంది.ఇప్పటికే నిత్యం సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకోవడానికి వేలాది లక్షలాది మంది వెళ్ళుతున్నారు.ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు వున్నాయి. ముఖ్యంగా ఈప్రాంతంలో మిగతా వాహనాల కంటే లారీల జోరు రహదారులపై అధికంగాఉంది. భూపాలపల్లి,ములుగు కేంద్రంగా ఉన్న రహదారులపై నడుస్తున్న లారీలు అతివేగంగా ,నిర్లక్ష్యపు ధోరణితో వెళ్ళడం ద్వారా సమీపంలో ఉన్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారు. అధిక లోడ్ తో కూడిన లారీలు మరియు ఇతర భారీ వాహనాలు ఇష్టానుసారంగా అడ్డు అదుపు లేకుండా వేగంగా వెళ్ళడం ద్వారా ప్రమాదాలు తరచుగా జరిగి నెలకు సుమారు ఇరవయి పైగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లు పై మూగ జీవులు సైతం వాహనాలు ఢీ కొని మరణిస్తున్నాయి. పూర్తి స్థాయిలో అవగహన లేకుండా ఎలాంటి పర్యవేక్షణ లేక నిర్లక్ష్యపు భావనతో సంబంధిత లారీ డ్రైవర్లు హద్దు మీరిన పోకడాలతో లారీలను నడుపుతుండడం వల్ల ఇలాంటి సంఘటనాలు పదేపదే పునారావృతం అవుతున్నాయి.జిల్లా ప్రధాన రహదారుల్లో నెత్తురువోడకడం చూసి పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు.జిల్లాల ప్రజలు పలుమార్లు రోడ్డు,రవాణా సంబంధిత శాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు లారీ ప్రమాదాల సమస్యల గురించి విన్నపాలు చేసిన నామమాత్రపు చర్యలు తీసుకుంటునారే తప్ప!పూర్తి స్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టిన దాఖాలాలు లేవు.రహదారుల ఇరు ప్రక్కల కు,క్రాసింగ్ ల వద్ద హెచ్చరికల బోర్డులు,రోడ్డు భద్రతా నియమాలు,ట్రాఫిక్ విధానాలకు సంబంధించిన సూచికలను ఏర్పాటు చేయాలి.గ్రామీణ ప్రాంతాల్లో,జన సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాలో స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్,రోడ్డు రహదారుల శాఖ అధికారులు,పోలీసు యాంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ లారీల పర్మిట్ ను,డ్రైవర్ ధృవీకరణ పత్రాలను పరీక్షించాలి. నిత్యం పోలీసు శాఖ లారీ డ్రైవర్ లకు మద్యం తాగి లారీలు నడపకుండా వుండేల అవగాహన కల్పించి,మద్యం సేవించి పట్టుబడిన వారి లారీలను సీజ్ చేయాలి.ఈ రోడ్డు గుండా వెళ్లే ఆర్టీసీ బస్సు లకు కూడా లారీ డ్రైవర్ లు దారి ఇవ్వక పోవడం వల్ల ప్రయాణీకులు సకాలంలో గమ్య స్థానాలకు చేరడం లేదు.బస్ లకు,మిగతా వాహనాలకి లారీల డ్రైవర్లు దారి ఇవ్వాలి.కొన్ని లారీలు ప్రధాన రహదారి మీద పక్చర్ కావడం వల్ల ఆ లారీలను అలాగే నిల్పడం వల్ల రాతిరి వేల ప్రమాధాలు జరుగుతూ వున్నాయి.ఒక వేళ సాంకేతిక కారణాల తో ఆగిపోయిన లారీలకు రాత్రి వేళ సిగ్నల్స్ బుగ్గలు అమర్చాలని మనవి.రోడ్డు మూల మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లు అతికించాలి.కొన్ని లారీలు విపరీతంగా పొగను వెదజల్లి వాతావరణం ని కాలుష్యం చేస్తూ వున్నాయి.ఆ లారీలను గుర్తించి సీజ్ చేయాలి.రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అధికారులు ముమ్మరం గా తనిఖీలు నిర్వహించాలి.మేడారం జాతర ముగిసే వరకు ములుగు దారి లో నడిచే ఇసుక లారీలను నిలుపుదల చేయాలని మనవి.

**కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9848445134**

# మరోసారి అన్నదాత పోరు సైరన్!



2020 తర్వాత మరో సారి కేంద్రం మీద అన్నదాతలు పోరు సైరన్ ఊదారు!రైతుల మీద కేంద్రం తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని గతంలో 378 రోజులు ఢిల్లీ బోర్డర్లలో నిరవధిక నిరసన నిర్వహించారు. మొత్తం 750 మంది రైతన్నలు ఇదే సందర్భంలో తమ ఊపిరి కోల్పోయారు. గతం లో రైతుల ఆందోళన ను టెర్రరిస్టులు అంటూ, పోరు జీవులు అంటూ పీఎం నరేంద్ర మోడీ పేర్కొనడం జరిగింది. మంచినీరు, విద్యుత్ దొరక కుండా కేంద్రం అడ్డుకోవడం జరిగింది. తిండి గింజల మీద, వైద్యం మీద కూడా ఆంక్షలు విధించారు. 10 వేల మంది మీద కేసులు పెట్టారు. రైతుల పోరులో దేశం అంతా కలిసి రావడం, మద్దతుగా నిలబడడం, పోరు ఆగే పరిస్థితి లేకపోవడం మాత్రమే కాదు, ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు రావడం తో పీఎం మోడీ అకాస్మాత్తుగా నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెస్పి చట్టం చేస్తాం, కేసులన్నీ ఎత్తేస్తాము, రైతుల అప్పుల మాఫీ ఇస్తాము, నకిలీ ఎరువులు, విత్తనాల తయారీ వారి మీద చర్య తీసుకుంటామన్నారు. పోరాటం సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన 750 మంది రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని,లఖిమ్ ఖేరి లో కేంద్ర హెూమ్ మంత్రి అజయ్ మిశ్రా కొడుకు వాహనం ద్వారా తొక్కి, ఢీ కొట్టి చంపిన నలుగురు రైతులు,ఒక జర్నలిస్టుకు పరిహారం ఇవ్వాలని, మంత్రి మీద చర్యలు తీసుకోవాలని,రైతులు ప్రస్తుతం డిమాండ్ చేస్తూ ఢిల్లీ కి ఈనెల 13 న రానున్నారు.మొత్తం దేశంలోని పంజాబ్, హరియాణ, ఉత్తర్ ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల రైతులు భారీగా కదిలే ఏర్పాట్లు చేసుకున్నారు. ఒక పంజాబ్ నుంచే 10 వేలకు పైగా ట్రాక్టర్ లలో రైతులు తమ కుటుంబాలతో సహా రానున్నారు... కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల ముందు రైతుల ఆందోళన తీవ్ర ఇబ్బందులను తెచ్చి పెట్టే పరిస్థితి ఉన్నది.

### అన్ని చోట్ల 144 సెక్షన్!

మొత్తం దేశానికీ బుక్కెడు బువ్వ పెడుతున్న రైతన్నలు గత పది ఏండ్లలో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. మరోసారి ఢిల్లీ చుట్టూ బోర్డర్లలోకి రైతులను రానీయకుండా రాష్ట్రాలలో 144 సెక్షన్ ను పెట్టారు. ఢిల్లీ బోర్డర్ లలో గతంలో మాదిరి, అంతకన్నా చాలా పక్కద్బందీగా ముండ్ల బారికేడ్లు ఏర్పాటు చేశారు. రోడ్ల లో ముండ్ల కంచెలు ఏర్పాటు చేశారు.గోతులు తవ్వారు! మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో, ఇంటికి వెళ్లి, దండోరాలు వేసి, నోటీసు లు పంపి ఒక్కరు కూడ ర్యాలీ గా బయటకు వెళ్లినా, పాస్ పోర్ట్ లు రద్దు చేస్తామని, ట్రాక్టర్ లు, ఇతర వాహనాలు రద్దు చేస్తామని, పోలీస్ లు ప్రచారం చేస్తున్నారు.

### అదిరిస్తున్నారు. బెదిరిస్తున్నారు!

మొత్తంగా రైతుల ఆందోళన మీద ఉక్కు పాదం మోపడానికి మొత్తం అధికారంలో ఉన్న బీజేపీ సిద్ధం అయిపోయింది. అయితే తమ న్యాయమైన పోరాటాన్ని ఏ శక్తి ఆపలేదని రైతు సంఘం నేతలు పేర్కొంటున్నారు! అన్న దాతకు న్యాయం జరగాలి! వారి న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలి!జై జవాన్! జై కిసాన్! అని నిరంతరం నినదించే, గౌరవించే భారత దేశం లో గత పది ఏండ్లలో రైతులు, జవాన్ లు చాలా చాలా నష్టపోయారు! వారి ని కాపాడుకోవాలి! దేశం మనుగడ కోసం అన్న దాతల కన్నీరు తుడువాలి! భారత దేశం మనుగడ సాదించాలి అంటే రైతు సుఖంగా ఉండాలి. దేశం సుభిక్షంగా ఉండాలంటే కేవలం రైతు బాగుపైనే, ఆధారపడి ఉంటుంది.అనేది పాలకులు గుర్తించాలి. రైతు కుటుంబాన్ని ఏడిపించకండి! మంచిది కాదు! రైతులను తీవ్రవాదులు అని పేర్కొంటూ వార్తలు, డిబేట్లు పెట్టే ప్రభుత్వం ఒడిలోని మీడియా నేలమీది నిజం ను నీతి, నిజాయితీ గా చూడాలని ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నాను!గత పోరులో రైతులు, తమ పోరు వార్తల కోసం ఒక పత్రికను, ఒక యూట్యూబ్ ఛానల్ ను నడిపిన వి ష య్ గా న్నె లా మర్చిపోగలం!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# విద్యారంగ హామీలను నెరవేర్చని బడ్జెట్

***విద్య సమాజ మార్పుకు, అభివృద్ధికి తోడ్పడుతుంది. విద్య శాస్త్రీయ, లౌకిక, మానవీయ ప్రజాస్వామ్య విద్య అయితే ఆర్థిక అసమానతలతో పాటు సమాజంలోని అన్ని రకాల అసమానతలను వర్గ ,కుల ,లింగ ఆధిపత్యం0 తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతటి కీలక రంగాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించి బడ్జెట్ కేటాయింపులు చేయాలి. కానీ ప్రభుత్వాలు విద్యారంగానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించడం లేదు. ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్లో మరియు ఫిబ్రవరి 8న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగింది.***



దేశప్రగతికి దోహదపడే , అత్యంత కీలకమైన విద్యారంగానికి ప్రాధాన్యత నిచ్చి బడ్జెట్ కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉంది. కానీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అట్టి విషయాన్ని విస్మరించి కేటాయింపులు చేయడం ఆశ్చర్యకరం. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణలో విద్యాభివృద్ధి వెనుకబడి ఉన్నదని, ఆంధ్ర పరిపాలకులు ముఖ్యమంత్రిగా పనిచేయడం వల్ల తెలంగాణ విద్యాభివృద్ధికి పాటుపడటంలేదని, తెలంగాణ పురోగతి సాధించడం లేదని ప్రత్యేక రాష్ట్రమే దీనికి ప్రత్యామ్నాయమని ఉద్యమించి, 1200 మంది అమరవీరుల ప్రాణ త్యాగాల పునాది పై ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం0 లో ప్రజలఆకాంక్షలు నెరవేర్చడంలో పాలకవర్గ విధానాలు ముందడుగు వేయలేదు. ముఖ్యంగా విద్యారంగంలో గత ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్క రోజు కూడా విద్య రంగంపై సమీక్ష చేయకుండా అలక్ష్యం చేయడంతో విధ్వంసం కొనసాగింది. గత ప్రభుత్వం విద్యకు సరైన నిధులు విధానపరంగా కేటాయించకుండా క్రమంగా తగ్గిస్తూ వచ్చింది. రాష్ట్ర బడ్జెట్లో 2014 15లో 10.8% కేటాయింపులు జరగగా 2023 24 లో 6.7 శాతానికి పడిపోయింది. దీంతో నాణ్యమైన విద్య కొరవడింది. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కుంటుపడింది. ప్రభుత్వ విద్య పట్ల, ఉపాధ్యాయుల పట్ల ఏవ భావంతో నిరంకుశ వైఖరి ఉండటం వల్ల విద్యారంగంలో సమస్యలు పేరుకుపోయాయి. అటువంటి పరిస్థితుల్లో మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య అని మహాత్మా జ్యోతిబాపూలే చెప్పినట్లు విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన నూతన ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే పయనిస్తూ 2,75,891 కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేవలం 21 ,389 కోట్లు కేటాయించి 1.18 శాతం స్వల్ప పెరుగుదలతో సరి పెట్టడంతో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కడమే అవుతుంది. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పుకు విద్యయే నాంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, గుణాత్మక మార్పు తెస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయకపోవడం ఏ విధంగా సాధ్యమో ఏలికెలకే తెలవాలి. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించాలని, సమాన విద్యను అందిస్తూ అంతరాలు లేని విద్యా ప్రజల హక్కు మరియు ప్రభుత్వ బాధ్యత అని పోరాడిన మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన వెలుగులో ప్రయాణిస్తామని ఆదర్శాలు వల్ల వేస్తూ, అందుకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, గత పది ఏళ్ల నుండి పాలకుల నిర్లక్ష్య వైఖరికి గురైన విద్యారంగా అభిమానులను ఉద్యోగులను నిరాశపరిచింది. ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు గల అన్ని విద్య సంస్థలలో బోధన బోధనేతర మరియు పర్యవేక్షక సిబ్బంది ఖాళీలు ఇబ్బడి ముబ్బడిగా ఉండటం, భౌతిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతుండటం, కనీసం టాయిలెట్ వసతులు కూడా కరువవడం మూలంగా విద్యార్థినీలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కావు. అరకొర వసతులతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదివే సంక్షేమ హాస్టల్లో, మధ్యాహ్న భోజన పథకంలో, యూనివర్సిటీలలో, ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన బాసర వంటి ఐఐటి సంస్థలలో కూడా , నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించకపోవడంతో పలు రకాల ఇబ్బందులతో వేలాదిమంది విద్యార్థులు ఆస్పత్రులపాలవడం, అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక వ్యాధుల పాలవడం బాధాకరం. ఇటువంటి ఇబ్బందులన్నీ నూతన ప్రభుత్వం రాకతో తొలగిపోతాయని ఆశించిన వారికి ఆశా భంగమే కలిగింది. గత ప్రభుత్వం ఆయాంలో విద్యాభివృద్ధికి అంతగా కృషిజరగకపోగా, అందులో పని చేసే ఉద్యోగులను పాలక విధానాలు అనేక ఇబ్బందులకు గురిచేశాయి. 317 జీవో తీసుకురావడంతో ఉద్యోగుల స్థానికత ను పాతర వేసి వేలాది కుటుంబాలను విచ్చిన్నం చేయడం జరిగింది. దాదాపు 1,20,000 మంది పైగా ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేసిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టంను రద్దు చేసే అవకాశం ఉన్న చేయకపోవడం వల్ల, రిటైర్ అయిన చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను వీధిన పడవేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేసి రెగ్యులర్గా బదిలీలు పదోన్నతులు చేపట్టకపోవడం మూలంగా, నియామకం పొందిన కాలం నుండి రిటైర్ అయ్యే నాటికి కూడా పదోన్నతి పొందకుండా వేలాదిమంది ఉపాధ్యాయులు రిటైర్ అయ్యారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, సరెండర్లి లీవ్, మెడికల్ రియంబర్స్మెంట్, టి ఎస్ జి ఎల్ ఐ లోన్లు, రిటైర్ అయిన తర్వాత రావాల్సిన బెనిఫిట్స్, కరువు బత్యం, పిఆర్సి ఏరియర్స్ లాంటి చెల్లింపులన్నీ సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం మూలంగా ఆర్థిక ఇబ్బందులకు గురై మానసిక ఆందోళనలతో పనిచేస్తున్న దుస్థితి నెలకొంది. వివిధ రకాల విద్యాసంస్థలలో వివిధ రకాల మేనేజ్మెంట్లు ఉండటం మూలంగా ఒకే రకమైన పని విధానానికి పలు రకాలుగా మేనేజ్మెంట్ కు తీరుగా విధులు నిర్వహించాలని, వెట్టి చాకిరి చేయించడం విడ్డూరం. కాంట్రాక్టు పదమే ఉండొద్దని ఆ సిస్టన్ని పూర్తిగా ఎత్తి వేస్తామని ప్రగల్భాలు పలికిన గత ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించి , కనీస వేతనం అమలు చేయకుండా, వాటిని కూడా నెలవారీగా అందించకుండా వేతనాల కోసం రోడ్డెక్కన విధానాన్ని గత పది సంవత్సరాలుగా చవిచూస్తున్నాం. సకాలంలో వేతనాలు చెల్లించడానికి నూతన ప్రభుత్వం ప్రయత్నిస్తుండటం, ప్రజల ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం, పేదల ఇంటి నిర్మాణం కోసం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరోగ్యారెంటీలు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న విధానం ఆహ్వానించ దగ్గదే అయినా, ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి కావస్తున్న విద్యారంగా అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎటువంటి సమీక్ష జరపకపోవడం మూలంగా, నూతన బడ్జెట్లో ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయకపోవడం మూలంగా ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన తలెత్తుతుంది. అభద్రత కూడిన వర్గమంతా ప్రభుత్వం మార్పుతో భద్రతతో కూడిన జీవనం లభిస్తుందన్న వారికి నిరాశను కలిగించింది. గతప్రభుత్వం ఇబ్బందిగా కులాల వారిగా మతాలవారీగా గురుకుల పాఠశాలలు సరైన సిబ్బంది లేకుండా, వసతులు సమకూర్చకుండా ప్రైవేటు అద్దె బిల్డింగ్లలో నాగ మేఘాల మీద దాదాపు 1000 గురుకుల పాఠశాలలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకున్న క్షేత్రస్థాయిలో పడే ఇబ్బందులు నివారించడంలో విఫలం చెందింది. లక్షలాది మంది చదివే ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నం చేయకుండా కొద్దిమందికే ప్రయోజనం చేకూర్చే గురుకుల పాఠశాలలను ఏర్పరిచినట్టే నూతన ప్రభుత్వం కూడా 500 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొనడం అంతరాల విద్యకు ఆజ్యం పోసినట్టే.

గత పది సంవత్సరాలుగా విద్యారంగం పాలక విధానాలతో సంక్షోభంలోకి నెట్టి వేయబడింది. ఆ సంక్షోభం నుండి బయటపడవేసేందుకు, విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఇచ్చిన హామీ మేరకు నిజంగా ప్రగతిని కాంక్షించే ప్రభుత్వమైతే ప్రజలందరికీ మెరుగైన గుణాత్మక విద్యను అందించాలనుకుంటే తక్షణమే విద్యా రంగాన్ని సమీక్షించి భవిష్యత్తు విద్యావిధానాన్ని రూపొందించడానికి విద్యారంగ మేధావులతో, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాల తో చర్చించి రాష్ట్ర విద్యా కమిషన్ ఏర్పరచాలి. ఉన్నత విద్యను పటిష్టపరిచేందుకు 11 యూనివర్సిటీల నిర్వహణకు కేవలం 500 కోట్లు కేటాయించడం ఏ మూలకు సరిపోవు. గత పాలక ప్రభుత్వం ఒక రకమైన కక్ష సాధింపుతో యూనివర్సిటీ విద్యను కునారెల్లింపజేసింది. మేధోమధనం జరిగే విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఒక్కో యూనివర్సిటీకి కనీసం 1000 కోట్లు కేటాయించి పూర్వపు వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉంది. పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు 5500 కోట్లు విడుదల చేయాలి. ప్రాథమిక విద్యను, ఇంటర్ విద్యను నాణ్యంగా అందించేందుకు ఖాళీలను భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి తక్షణ చర్యలు తీసుకోవడానికి నిలిచిపోయిన బదిలీల పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించి తదుపరి ఖాళీలను భర్తీ చేయడానికి చకోర పక్షులలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం డీఎస్సీ నిర్వహించాలి. గత ప్రభుత్వ పాలకుల ఆర్థిక క్రమశిక్షణ రాయిత్యంతో ఆర్థిక వ్యవస్థ విచ్చిన్న మవడం వల్ల దానిని గాడిన పెట్టి ప్రయత్నంలో నూతన ప్రభుత్వం ఉన్నను, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చవలసిన బాధ్యత పాలకులపై ఉన్నది. రాష్ట్రం ప్రగతి పదంలో నడవాలంటే విద్యా రంగ అభివృద్ధి ఆవశ్యకం. అదేవిధంగా వైద్యం పేదలకు భారంగా మారుతున్న కాలంలో రాష్ట్ర బడ్జెట్లో 8 శాతం నిధులు కేటాయించాలని వైద్య రంగ నిపుణులు చెబుతుండగా అందుకు విరుద్ధంగా గత ఏడాది కన్నా 661 కోట్లు తక్కువగా కేటాయించడం ఇబ్బంది కరం. ప్రజారోగ్యాన్ని ప్రజా విద్యను బలోపేతం చేయడానికి తక్షణమే నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యా వైద్యాన్ని ప్రాధాన్యతరంగాలుగా గుర్తించి రాష్ట్ర బడ్జెట్లలో విద్యకు 30%, వైద్యానికి ఎనిమిది శాతం నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల ఉపాధి కల్పనకు సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళిక రూపొందించి హేతుబద్ధంగా అమలు చేసి అందరికీ సమాన అవకాశాలు సామాజిక న్యాయం అందించే భరోసాను కలిగించినప్పుడే కొందరి కోసం కాదు అందరూ బతకాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. అప్పుడే ప్రభుత్వం ప్రజల మనసులను చురగొని , నాలుగు కాలాలపాటు నిలిచిపోతుంది. లేకపోతే గత పాలకులకు పట్టిన గతే పడుతుంది.



**తండా సదానందం**
**టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్**
**మహబూబాబాద్**

## వేదిక

**అసెంబ్లీ ఏ పార్టీలకి**
**శయనమందిరం కాదు**
**పరాచికాల పాచికల జూదగృహం కాదు**
**మస్తిజబర్దస్తి కుస్తీల బాక్సింగ్ రింగ్ కాదు**
**బధిరాంధక రాజకీయ మరగుజ్జలారా మేలుకోండి**
**కంతలు పూడుస్తూ**
**కాంతులు గుప్పిస్తూ**
**జాతికి మార్గనిర్దేశం చేయాలి, మేలుకోండి**
**జన బాహుళ్యపు ఆర్తి**
**జన చేతనలగు కోర్కె**
**చలించి జ్వలించి**
**సునాములై పోటెక్కక ముందే**
**మేలుకోండి మేలుకోండి**
**అసెంబ్లీమేధోపర ప్రజాస్వామ్య ప్రయోజన ప్రయోగాల వేదిక**
**అశేషవిశేష మనస్తత్వ జనసత్వ రాజకీయమెనిఫేస్టోల**
**కూడిక తమితీరని అణగారిన అసంఖ్యాక జనచేరిక**
**తరతమభేదాలు లేక తరలివచ్చు కోరిక**

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

## జ్ఞాన గవాక్షం...

**అక్షరానికి**
**వెలుగులు అద్దిన పెద్దబడి**
**అభ్యసనానికి**
**అస్తిత్వాన్ని చాటిన అమ్మ ఒడి**
**శతాబ్దపు నడకలో**
**అలుపెరుగని జ్ఞాననది**
**పోరాటాల వాహిక**
**ఉన్నతోన్నత లక్ష్యాల కూడిక**
**ఆత్మగౌరవ పరిమళాలకు ప్రతీక**
**సాటిలేని నైపుణ్యాల పూదోట**
**చరిత్రలో వెలకట్టలేని పుట**
**అన్వేషణలకు గవాక్షం**
**విలక్షణతల పరిణామం**
**వైవిధ్యాలకు సంకేతం**
**అనుభూతుల ఉదాహరణం**
**వన్నె తగ్గని వజ్ర సంకల్పం**
**వసివాడని రాతి పువ్వు పరిమళం**
**లాండ్ స్కేప్, లైబ్రరీ,**



**లా, ఇంజనీరింగ్ కళాశాలలు**
**పరిపాలన భవన సముదాయాలు**
**పేరెన్నికగన్న పరిశోధనాలయాలు**
**అనేక శాస్త్రాల అధ్యయన విభాగాలు**
**ఎన్నెన్నో విశిష్టతలు ఏకమైన విద్యా ప్రపంచం**
**సతతం దృశ్యమనోజ్ఞం**
**ఉస్మానియా విశ్వవిద్యాలయం**

**- డా. తిరునగరి శ్రీనివాస్**
**9441464764**

## చెవులు గలవాడు వినునట..!

ఓ మనిషీ ఇదిగో ఒక మాట...!
కష్టాల కడలికి
ఎదురీదలేనప్పుడు...
సమస్యల సర్పాలను
సంహరించలేనప్పుడు...
సకాలంలో పరిష్కారాలను
కనుగొనలేనప్పుడు...
నిరాశ నిప్పుల్లో పడి
మాడి మసైపోతున్నప్పుడు...
అందరూ వల్లించే మెట్టవేదాంతం
ఒక్కటే..."అంతా నా తల రాతని"...

అందుకే కష్టేఫలి అనుకుంటే...ఆ
శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని...
పామైనా కరవదని ఆకైనా కదలదని...
బాధ్యతలను విస్మరించడం...
మనిషి సోమరితనానికి...
బలహీనతలను సమర్థించుకోవడం...
మనిషి పిరికితనానికి...
నిలువెత్తు నిదర్శనమని తెలుసుకోవాలి...


ప్రతిమనిషి...
తన వైఫల్యాలకు కారణం
చుట్టూ ఉన్న మనుషులేనని...
తట్టుకోలేని పరిస్థితులేనని...
చిట్టచివరకు ఆ పరమాత్ముడని
నిందలు వేస్తాడు నిప్పులు చెరుగుతాడు

ఔను కష్టాలను
భూతద్దంలో చూసి
భయపడకూడదు
అవే మనకు గుణపాఠం
నేర్పే గురువులని గుర్తించాలి
మన తలరాతలను
మనమే తిరగరాసుకోవాలి

నిరాశకు గురి కారాదు
మానసికంగా కృంగిపోరాదు
దృఢంగా ధైర్యంగా ఉండాలి
మనసు నిండా
ప్రశాంతతను నింపుకోవాలి

ముందే సుఖజీవనముందని
ఊహించుకోవాలి
మానసిక బలాన్ని పెంచుకోవాలి
బాధలో ఉన్ననాడు
భగవంతుని సహకారం పుచ్చుకోవాలి

మన క్లిష్ట పరిస్థితులకు
కారణం మనలోని దుష్టతలంపులేనన్న
మన కష్టనష్టాలకు కారకులం మనమేనన్న
నగ్నసత్యాన్ని ఎరిగి జీవితాన్ని సాగించాలి



**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

# శానిటేషన్ బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం

### జిహెచ్ఎంసికి వచ్చిన లక్నో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బృందం




**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 12(జనం సాక్షి):** లక్నో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శానిటేషన్ బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేసేందుకు హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు జవహర్ నగర్‌లో డంపింగ్ యార్డు, శానిటేషన్‌ను పరిశీలించారు. చివరి రోజు సోమవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి శానిటేషన్, సిఅండ్‌డి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న వివరాలను వారు మేయర్‌ను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ మొదటి దశ స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటికీ సేకరించి దగ్గరలో యస్‌సిటిపిలకు తరలించి అక్కడ నుండి డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. శానిటేషన్ లో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్‌లో మొత్తం జిహెచ్ఎంసికి వివిధ కేటగిరీలలో 5 అవార్డులు వచ్చాయని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలిచడం జరుగుతుందని, ప్యారా నగర్ లో మరొక డంపు యార్డు గుర్తించామని,భవన నిర్మాణ వ్యర్థాలు రెండు ప్లాంట్ కు గానూ మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నగర వ్యాప్తంగా ఏర్పడిన సిఅండ్‌డి వ్యర్థాలను ఎప్పటి కప్పుడు రీసైక్లింగ్ చేయడానికి నగరం నలువైపులా మరో రెండు ఏర్పాటు చేసినట్లు, నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఫ్లైఓవర్‌లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, సోషల్ సెక్యూరిటీ పథకాలు అమలు చేసినట్లు మేయర్ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో లక్నో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సుష్మ కర్ఖ్వల, లక్నో కార్పొరేటర్లు సుశీల్ కుమార్, సౌరవ్ సింగ్, శైలేంద్ర వర్మ, ముఖే సింగ్, సురేంద్ర, వాల్మీకి, కమల్ సక్సేనా, హరిశ్చంద్ర, లాడి రాణి, కన్నా జియా, ఉమేష్ సాన్యాల్, లెగ్ అఘ, కమ్రాన్ బెగ్, ఏఎం సి పంకజ శ్రీవాస్తవ, మేయర్ పిఏ ప్రకాష్ ఉపాధ్యాయ, జిహెచ్ఎంసి యస్ డబ్లు ఎంఈఈ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులకై పోరాడుతా

### పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు రవి సింగ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** కార్మికుల హక్కుల కోసం తాను నిరంతరం పోరాటం చేస్తానని బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక సంఘం నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గాంధీనగర్ ఇండస్ట్రీలో ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు రహీం భాష, ఎస్కే పాషాలను అకారణంగా తొలగించడంతో వారికి రావాల్సిన బకాయిలను యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు ఇప్పించారు. ఈ సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాలేకపోయినా కార్మికుల కు రావలసిన వేతనాన్ని యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతోమంది పేదలకు లబ్ది

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి)** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ కు చెందిన వెంకటేశ్వరరావు కాలేయంకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి ఆర్థికస్థితులు బాగలేకవారు వారి కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బందోబస్తు మధ్య మహబూబ్ నగర్ మున్సిపల్ ఎన్నిక

### మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్‌గా మహ్మద్ షబ్బీర్ అహ్మద్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** గట్టి పోలీస్ బందోబస్తు మధ్య సోమవారం మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చైర్మన్ ఎన్నిక కంటే వైస్ చైర్మన్ ఎన్నికకు తీవ్ర పోటీ నెలకొంది. వైస్ చైర్మన్‌కు ముగ్గురు పోటీలో ఉండగా స్థానిక ఎమ్మెల్యే ఎం ఎ శ్రీనివాస్ రెడ్డి రంగంలోకి దిగి వైస్ చైర్మన్‌కు పోటీలో ఉన్న ముగ్గురితో వేరువేరుగా సమావేశమై వారిని బుద్ధగించారు. దీంతో మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్ కుమార్ గౌడ్ ,వైస్ చైర్మన్‌గా మహ్మద్ షబ్బీర్ అహ్మద్‌లు ఎన్నికయ్యారు. 49 మంది కౌన్సిలర్‌లు, ఎక్స్ అఫిషియో సభ్యులు స్థానిక శాసనసభ్యులు హాజరు కాగా చైర్మన్ కు పోటీలో ఉన్న ఆనంద్ కుమార్ గౌడ్ (కాంగ్రెస్)కు 33 మంది సభ్యులు చేతులెత్తి మద్దతు తెలుపగా చైర్మన్‌గా ఆనంద్ కుమార్ గౌడ్ ఎన్నుకోగా, పోటీలో ఉన్న (బిఆర్ఎస్) అభ్యర్థి కె వనజకు 14 మంది సభ్యులు మద్దతు తెలుపగా ముగ్గురు బి.జె.పి. సభ్యులు తటస్థంగా ఉన్నారు. వైస్ చైర్మన్ ఎన్నికకు 47 మంది హాజరు కాగా 30 మంది సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్ (కాంగ్రెస్) కు మద్దతు తెలిపి వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. రావుల అనంత రెడ్డి (బిఅర్ఎస్)కు 14 మంది మద్దతు తెలుపగా ముగ్గురు బి.జె.పి సభ్యులు తటస్థంగా ఉన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్, వైస్ చైర్మన్ లను అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## చేవెళ్లలో 64 కిలోల గంజాయి పట్టివేత

**చేవెళ్ల ఫిబ్రవరి 12 (జనం సాక్షి)** చేవెళ్ల పట్టణ కేంద్రంలో శంకర్పల్లి చౌరస్తాలో నలుగురు వ్యక్తులు కలిసి గంజాయిని తరలిస్తున్నట్లు పూర్తి సమాచారంతో ఎస్ఓటీ, చేవెళ్ల పోలీస్‌లు కలిసి మూడు సంచులలో 32 బ్యాగులతో 64 కిలోల గంజాయిని, రెండు మొబైలను సీజ్ చేశారు. ఒడిశా రాష్టం నుంచి మహారాష్ట్ర తరలిస్తున్న 64 గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...మహారాష్ట్ర అకోలా ఫార్మా నగర్ చెందిన చిత్రకైలాష్(35), మహారాష్ట్ర ఫర్భాని జిల్లా వారే?డా గ్రామం రామనగర్ చెందిన నవంత్ గణపతి చౌహన్(70) కూలీలు, మహారాష్ట్ర ఫర్భానీ జిల్లా జాంబ్ గ్రామానికి చెందిన మదన్లాల్ సెబ్(38) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఒడిషా రాష్ట్రం బ్రహ్మపూరికి చెందిన లాము పరారీతో కలిసి అడ్డదారిలో డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఒడిశా రాష్ట్రం బ్రహ్మపూర్ నుంచి గంజాయిని తీసుకొచ్చి మహారాష్ట్రంలో అమ్మకం చేస్తుంటారని తెలిపారు. ఈ నెల 7తేదీన ఒడిశా రాష్ట్రం బ్రహ్మపూరిలో 64 కిలోలు గంజాయి కొనుగోలు చేసి మూడు సంచులలో 32 బ్యాగుల నింపుకొని... గుర్తు తెలియని లారీలను లిఫ్ట్ తీసుకుంటూ చేవెళ్లకు చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా మీదుగా మహారాష్ట్ర వెళ్ళినందుకు ఆరు గంటల సమయంలో శంకర్పల్లి చౌరస్తాలో వేచి ఉన్న అనుమానితులకు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఓటీ పోలీసులు చేవెళ్ల పోలీస్ సిబ్బందితో కలిసి గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు రాజేష్ సుభాష్ మోహిత్ మైనర్ ఉండగా మరొక వ్యక్తి పారిపోయాడు. 16 లక్షలు విలువ చేసే గంజాయిని రెండు ఫోను స్వాధీనం చేసుకున్నారు. సిఐ లక్ష్మా రెడ్డి, ఎస్ఐ వీరబ్రమ్మమ్‌లు కేసు నమోదు చేసుకుని అదుపులోకి తీసుకున్న ముగ్గురిని సోమవారం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

## ఆర్మూర్ డిప్యూటీ తహసీల్దార్‌లకు వీడ్కోలు సన్మానం



**ఆర్మూర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి):** ఆర్మూరు మండలంలో డిప్యూటీ తాసిల్దారులుగా విధులు నిర్వహిస్తున్న విజయ కాంత్, మాజీద్ లు బదిలీ ప్రక్రియలో భాగంగా అదిలాబాద్, జగిత్యాలకు వెళ్తున్నందున ఆర్మూర్ ఎమ్మార్వో శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించి వారు ఇరువురికి ఘన సన్మానం చేసి సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ పనిని దైవంగా ఎవరైతే భావించి ముందుకు సాగుతారో అట్టి వారు ఉన్నత స్థాయికి వెళ్తారని అన్నారు. డిప్యూటీ తాసిల్దార్లు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా బదిలీలు తప్పనిసన్నారు. ఆర్డిఓ, ఎమ్మార్వోల సూచనలతో జిల్లాలోనే ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయానికి మంచి పేరు తెచ్చిన ఘనత ప్రతి ఒక్క అధికారికి వర్తిస్తుందని అన్నారు. రెవెన్యూ శాఖ అంటే అన్ని శాఖలతో ముడిపడి ప్రజలకు ఉత్తమ సేవలను అందించడమని చెప్పుకొచ్చారు. క్రింది స్థాయి సిబ్బంది మాట్లాడుతూ ఎలక్షన్ ప్రక్రియలో అలుపెరుగని వారి కృషిని గుర్తు చేశారు. డిప్యూటీ తాసిల్దార్లు పనిలో ముందుడి నడిపించిన విధానం, వారి సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల సర్వేయర్ షికారి రాజు, ఆర్ఐ అశోక్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ భరత్, జూనియర్ అసిస్టెంట్‌లు షబ్బీర్, విక్రమ్, సురేష్, కిషోర్, ప్రదీప్,రికార్డ్ అసిస్టెంట్‌లు మోహన్, చందన, అరుణ, స్వరూప, బండి సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విట్టం జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత మహిళపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**కామారెడ్డి ఫిబ్రవరి 12 (జనం సాక్షి)** దళిత మహిళపై దాడి చేసిన నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల బాగయ్య డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులతో కలిసి జిల్లా ఎస్పీ సింధు శర్మకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడారు దళిత మహిళపై వివస్త్రను చేసి ఇష్టానుసారంగా కారంపొడి చల్లి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకే జిల్లా ఎస్పీ సింధు గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని. ఇట్టి విషయంలో ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారని. ఈ కేసులో ఇంకా ఎంతమంది ప్రమేయం ఉన్న అట్టి వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు గజ్జల చిన్న రాజు, లింగంపేట మండల అధ్యక్షులు మన్నె నరేష్, సదాశివనగర్ మండల అధ్యక్షులు భూపల్లి కవిన్, మండల కన్వీనర్ జగ్గ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నం రాజయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దెల సత్యం, సీనియర్ భూపల్లి గణేష్ పాల్గొన్నారు.

## 10లో 100% ఫలితాలు సాధించాలి

### కోయ శ్రీహర్ష జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** విద్యాశాఖతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల ఫలితాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థుల ప్రాక్టీస్ మెరుగైన ఫలితాలు అందిస్తుందని, అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పానల్ ఇన్స్పెక్షన్ వల్ల లక్ష్యాత్మక బోధన అలవడిందని ప్రశంసించారు. ప్రాథమిక స్థాయిలోనూ విద్యాసంవత్సరం ప్రారంభంలో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగిస్తూ చివరిలో కూడా 40 రోజుల ప్రత్యేక ప్రణాళిక స్పెషల్ యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థి స్థాయి కనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలుపరచాలని ధారాళంగా చదవడం మాత్రమే కాకుండా, చదివింది అర్థం చేసుకొని సొంతమాటల్లో రాయగలడం సామర్థ్యంగా పరిగణించాలని ఒకటి రెండు తరగతులకు జాలి ఫోనిక్స్‌ను మరింత ఫలవంతంగా అమలుపరచాలని రెండవ తరగతిలోని ప్రతి విద్యార్థి ఆంగ్ల పదాలను వాక్యాలను అనర్గళంగా చదవగలగాలని కోరారు. 3,4,5 తరగతులకు సిలబస్‌తో బాటుగా విద్యార్థి వారీగా సొంతంగా చదివే సామర్థ్యం రావాలని ఉపాధ్యాయులు కూడా పుస్తకపఠనం చేస్తూ విద్యార్థులకు మారదర్శకంగా ఉండాలని విద్యార్థులకు చదవడం ఒక అలవాటుగా మార్చాలన్నారు. పిల్లల కోసం కార్యక్రమం అమలును మరింత పటిష్టం చేయాలన్నారు. సమీక్షలో డీఈఓ అబ్దుల్ ఘని, సెక్టరల్ అధికారులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్‌గా వెంకారెడ్డి నియామకం

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి12 (జనం సాక్షి) :** శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్‌గా కే వెంక రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను సోమవారం శేర్లింగంపల్లి మండలం తహసిల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతకు మునుపు ఆయన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ ఆర్డిఓగా బాధ్యతలను నిర్వర్తించారని, అయితే శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కాగా గతంలో శేరిలింగంపల్లిలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాసరావు సస్పెన్షన్ కు గురైన సంగతి తెలిసిందే.

### రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డిఓగా వెంకట ఉపేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డిఓగా కె. వెంకట ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు. వెంకట ఉపేందర్ రెడ్డి కంటే ముందు రాజేంద్రనగర్ ఆర్డీవోగా మల్లయ్య పనిచేయగా ప్రస్తుతం నిర్వహిస్తున్న బదిలీలలో భాగంగా ప్రస్తుతం మల్లయ్య కరీంనగర్ జిల్లా గోదావరిఖనికి తరలివెల్లగా ఆయన స్థానంలో వెంకట ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు.



## లిల్లీపుట్ విద్యార్థుల హైదరాబాద్ క్షేత్ర పర్యటన

**ఆర్మూర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి):** ఆర్మూర్ లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. క్షేత్ర పర్యటలో భాగంగా హైదరాబాదులోని వివిధ ప్రాంతాలైన బిర్లా సైన్స్ మ్యూజియం, బిర్లా మందిర్ టెంపుల్, జల విహార్, అసెంబ్లీ భవనం, అంబేద్కర్ విగ్రహ సందర్శన, చార్మినార్, ఎన్టీఆర్ గార్డెన్‌లను సందర్శించారు.వివిధ ప్రాంతాల పర్యటనతో విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంతోపాటు, సామాజిక పరిజ్ఞానం, ఆహ్లాదకర వాతావరణంతో ఆరోగ్యం పెంపు, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్జెక్టు ఫోరం ప్రతినిధులను ప్రశంసించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో సబ్జెక్టు ఫోరం ప్రతినిధులచే తయారు చేయబడిన బిట్ బ్యాంక్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు సులువుగా అత్యధిక మార్కులు సాధించడానికి అలాగే భవిష్యత్తులో ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ఈ ప్రశ్నావళి ఉపయోగపడుతుందన్నారు. దీనిని స్వచ్ఛందంగా తయారుచేసిన సబ్జెక్టు ఫోరం ప్రతినిధులను, దీనికి కారణభూతమైన జిల్లా విద్యాశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ అభినందించినారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో ఈ బిట్ బ్యాంక్ నుండి పదవ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్థులు అందరూ వీటిని చదువుకోవడానికి అవకాశం ఉంటుందని, ఏదైనా అనుమానాలు ఉంటే సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుల నుండి నివృత్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ బాలు యాదవ్ బైకాని, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, డిసిఇబి సెక్రెటరీ వెంకట్ రాముడు ఆయా సబ్జెక్టు ఫోరంల ప్రతినిధులు పాల్గొన్నారు .

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 12 జనం సాక్షి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతల నుండి భూ సమస్యలపై 93, ఇతర సమస్యలకు సంబంధించి 57, మొత్తం 150 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో దరఖాస్తు దారులకు రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. ప్రజా వాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తూప్రాన్ మున్సిపాలిటీలో అవిశ్వాసం

### జిల్లా కలెక్టర్ రాజర్షా షాకు అవిశ్వాస పత్రం అందచేసిన 11 మంది కౌన్సిలర్‌లు

**తూప్రాన్ ఫిబ్రవరి 12( జనం సాక్షి):**

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్‌పై అవిశ్వాసం పెట్టేందుకు గత కొన్ని రోజులుగా కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా ఏర్పడి నాటకీయ పరిణామములు సోమవారం రోజు 11 మంది కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టడానికి అనుమతించాలని కోరారు. ఇప్పటి వరకు అవిశ్వాసానికి 10మంది మాత్రమే అనుకూలంగా ఉండగా పట్టు కోసం రెండు వర్గాలు తీవ్ర ప్రయత్నాలు చేయగా సోమవారం అవిశ్వాస అనుకూల బృందం లో మరో కౌన్సిలర్ చేరడం తో 11 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు పలికారు చైర్మన్ వర్గానికి చెందిన ఒక వ్యక్తి వ్యతిరేక వర్గానికి చేరడంతో అవిశ్వాసానికి బలం చేకూరింది. చైర్మన్ వర్గానికి చెందిన మామిడి వెంకటేష్, తోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కొడిప్యాక నారాయణ గుప్తా మామిండ్ల జ్యోతి, చెలిమెల ప్రియాంక,జిన్నా భగవాన్ రెడ్డి,బాణపురం రాజు, పల్లెర్ల జ్యోతి, చింతల రవీందర్ రెడ్డి, జమల్పూర్ జనాభాయ్, శ్రీశైలం గౌడ్, మొత్తం 11 మంది కౌన్సిలర్లు మెదక్ కలెక్టర్ రాజర్షి షాకు అవిశ్వాస పత్రం ను అందజేశారు. మెజారిటీ సభ్యులు అవిశ్వాసం అనుకూలంగ ఉండడం తో చైర్మన్ మార్పు అనివార్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి చైర్మన్ చేసిన అవినీతి పనులపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి కౌన్సిలర్లు ఫిర్యాదు చేసిన విషయం తెలిసింది. ఎట్టకేలకు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసంకు రంగం సిద్ధమైంది.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

- కౌన్సిల్ సభ్యులు ఇక ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తారు
- వ్యక్తి గత విమర్శలు ఉండవు, సిద్దాత పరమైన విమర్శలు మాత్రమే ఉంటాయి
- గత నాలుగేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాలకు సమన్యాయం చేస్తుంది
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఇక నుంచి కౌన్సెల్ సభ్యులు ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత నాలుగు సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని, ప్రజా సంక్షేమం కోసం ఏనాడూ సమగ్రమైన చర్చ జరగలేదని, ప్రజల అవసరాలు తీర్చే ప్రయత్నం మున్సిపాలిటి కౌన్సిల్ పరిగణనలోకి తీసుకోకుండ ప్రజల సమస్యల్ని గాలికి వదిలేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నూతనంగా ఎన్నికైన మహబూబ్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌ల ఎన్నిక అనంతరం ఆయన విలేకరితో మాట్లాడారు. మంచి అహ్లాదకరమైన వాతావరణంలో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిందన్నారు. ఈ రోజు జరిగిన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో బిఆర్ఎస్ కౌన్సిలర్లుతో సహా వివిధ పార్టీల కౌన్సిలర్లు కాంగ్రెస్ అభ్యర్థికి సహకరించారని, అందుకు సహకరించిన అన్ని పార్టీల కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన ఆనంద్ గౌడ్‌కు రెండు సార్లు కౌన్సిలర్‌గా గెలుపొందిన అనుభవం మరియు పట్టణ సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారని, ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల కలిగిన వ్యక్తి అని, కాంగ్రెస్ పార్టీ తరుపున ఈ రోజు ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం అలాగే గత మూడు పర్యాయాలు మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి కౌన్సిలర్‌గా ఎన్నికై ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి షబ్బీర్ అలీ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపార. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కౌన్సిలర్లు ఇన్నాళ్లు ప్రజలకు ఏవిధమైన సేవ చేయలేకపోయారని, ఇక నుంచి అలాంటి పరిస్థితులు లేకుండా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ కౌన్సిల్‌లో ప్రజల సమస్యలను కూలంకుషంగా చర్చించి ప్రజలకు కావాల్సిన అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చేందుకు ప్రతి కౌన్సిల్ సభ్యుడు పనిచేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, చంద్రకుమార్ గౌడ్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, ఐఎన్‌టియుసి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు రాములు యాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మార్కెట్ యార్డులో వీడిన ఉద్రిక్తత

- యధావిధిగా కొనసాగుతున్న క్రయవిక్రయాలు
- వ్యాపారులు మార్కెటింగ్ అధికారులు రైతులతో మార్కెటింగ్ శాఖ ఆర్జెడి సమావేశం

**అచ్చంపేట ఆర్సీ 12 ఫిబ్రవరి జనంసాక్షి**




పట్టణంలోని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఇటీవల కాలంలో రెండు సార్లు వేరుశనగకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని గ్రేడింగ్ పద్ధతుల వలన నష్టపోతున్నామని వేరుశనగ రైతులు ఆందోళన చేపట్టారు. ఇదే క్రమంలో ఆదివారం వేరుశనగ రైతులు మూకుమ్మడిగా మార్కెట్ కమిటీ చైర్మన్ బలుస అరుణపై దాడికి పాల్పడడం, కార్యాలయ సామాగ్రిని ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం అచ్చంపేట మార్కెట్ ఆవరణలో పోలీసుల పహారల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మార్కెట్ కార్యాలయంలో స్థానిక ట్రేడ్ లైసెన్సుడ్ వ్యాపారులతో, వేరుశనగ రైతులతో మార్కెట్ అధికారులతో స్థానిక డిఎస్పి కృష్ణకిషోర్ చర్చలు జరిపి పూర్తిస్థాయి వివరాలు సేకరించి మార్కెట్ యార్డులో శాంతిభద్రతలు పునరావృత్తం కాకుండా గట్టి బందోబస్తు చర్యలను తీసుకున్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దేశనాయక్, మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, బల్మూరు మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చింతల కృష్ణయ్య లు వేరుశనగ రైతులకు మద్దతుగా వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా డీఎస్పీ సీఐ మార్కెటింగ్ అధికారులు మార్కెటింగ్ వ్యాపారులతో చర్చలలో పాల్గొని రైతుల సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు. మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సయ్యద్ ఇఫ్తేకార్ నజీర్ ప్రత్యేక పరిశీలకులుగా, స్థానిక డిస్టిక్ అగ్రికల్చర్ మార్కెటింగ్ అధికారి బాలమణి సెక్రెటరీ నరసింహ సరోజ సిబ్బందితో సమావేశమయ్యారు. సంఘటనకు సంబంధించి రైతుల వేరుశనగ పంట కొనుగోళ్లకు సంబంధించి పూర్తిస్థాయి వివరాలు సేకరించి తదుపరి సమస్యలు పునరావృతం కాకుండా రైతులకు ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు విధివిధానాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ శాఖ ఆర్జెడి సయ్యద్ ఇష్తికార్ నజీర్ మాట్లాడుతూ..మార్కెట్ కమిటీ చైర్మన్ మహిళపై దాడి జరగడం అమానవీయం బాధాకరం అని పేర్కొన్నారు . గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం తక్కువగా వేరుశనగ పంట మార్కెట్ యార్డుకు వచ్చిందని తెలిపారు .242699 క్వింటాళ్ళు వేరుశనగ ను 5458 మంది రైతుల నుండి అమ్మకాలు కొనుగోళ్లు యధాతథంగా కొనసాగుతున్నవి అని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన వేరుశెనగ కనీసం మద్దతు ధర 6337 రూపాయలు అని తెలిపారు. వేరుశనగ గింజ పలుకులో నూనె శాతం నాణ్యతను బట్టి అత్యధిక రేటు7060 రూపాయలుగా ఉందని తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి12 (జనంసాక్షి)**

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఐడిఒసి ప్రజావాణి హాల్లో ఆర్డీవో పద్మావతి, జడ్పిసిఈఒ రామ మహేశ్వర రెడ్డి తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ రోజు ప్రజావాణికి మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఖాజా ఖతుబుద్దిన్ చేసిన సేవలు చిరస్మరణీయమనీ అదనపు కలెక్టర్ కొనియాడారు. ఫిబ్రవరి 6 న మరణించిన ఖుతుబుద్దిన్ 2002 లో తహశీల్దార్‌గా ఉద్యోగ విరమణ చేసి అప్పటి నుండి ఉమ్మడి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తన సేవలు కొనసాగించారు. వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిగా తన సేవలు సుదీర్ఘ కాలం అందించారు. సోమవారం ఉదయం ప్రజావాణి ప్రారంభం కాకముందు ఉద్యోగులు అందరూ కుతుబుద్దిన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రజావాణి అనంతర కుతూబుద్దిన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు న్యాయం

- పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను మల్లురవికే ఇవ్వాలి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి భగవంత్ రెడ్డి



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12(జనం సాక్షి):**

తెలంగాణ ప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే నని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాది రెడ్డి భగవంత్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎంఎల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఆద్వర్యంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి దిశలో నడిపిస్తారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చుతుందని అన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున మల్లురవికే కెటాయించాలని పార్టీ అదిష్టానంకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మల్లురవి కాంగ్రెస్ పార్టీ కోసం అలుపెరుగని శ్రమ పడ్డారన్నారు.



## అథ్లెట్లకు క్రిడ దుస్తులు పంపిణీ చేసిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

19వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ గుజరాత్ .క్రీడాకారులకు కలెక్టర్ శ్రీహర్ష అథ్లెట్ల కు క్రీడా దుస్తుల పంపిణి చేశారు. నారాయణపేట్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కలెక్టర్ గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించే 19వ జాతీయ స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపిక అయిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో మన జిల్లాకు పతకాలు సాధించి మంచి పేరుప్రతిష్ఠను తీసుకు రావాలని క్రీడాకారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిథల్, డీఈవో అబ్దుల్ గని, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ నరసింహులు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ, ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక దేవి, భరత్, ఫుట్ బాల్ కోచ్ శ్రీలత, పీఈటీలు రాకేష్, నవీన్, అజిత్ కుమార్, రమణమ్మ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో బిజెపికి 400 ఎంపీ స్థానాలు పక్కా

### మాజీ ఎంపీ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి

**మక్తల్, ఫిబ్రవరి 12(జనం సాక్షి)**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యం. ఇదివరకే కేంద్రంలో బిజెపి 10 సంవత్సరాల పాలనలో ఈ దేశ ప్రజల అభ్యున్నతికై ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి అమోఘమని కేంద్రంలో 25 ఏళ్ల పాటు బిజెపి పాలాననే కొనసాగనుందని మాజీ పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. మోదీ పాలనకు ముందు మోదీ పాలన తర్వాత చూసుకుంటే దేశంలో అభివృద్ధి ఎంతో మార్పు వచ్చిందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి 370 స్థానాలు ఎన్డీఏ కూటమికి 400 ఎంపి స్థానాలు పక్కా రానున్నాయన్నారు. సోమవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మొత్తం 543 ఎంపీ స్థానాలను బిజెపి 174 క్లస్టర్లుగా విభజించడం జరిగిందన్నారు. క్లస్టర్ వారిగా బస్సు యాత్రలో ఈనెల 20 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ బస్సు యాత్రలకు జాతీయ రాష్ట్ర నాయకులు నాయకత్వం వహించి క్లస్టర్ స్థాయిలో బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ విలేకరులకు బిజెపి జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్, మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవరింటి నరసింహారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు బి. రాజశేఖర్ రెడ్డి, నాయకులు గంగాధర్ గౌడ్, చీరాల సత్యనారాయణ, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ
- బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం
- ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 12(జనం సాక్షి)**




కల్వకుర్తి మండలంలోని సికెఆర్ గార్డెన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన భారత రాష్ట్ర సమితి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం విజయవంతం జరిగింది. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తీర్చి దిద్దిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏది ఏమైనా ప్రజలు మార్పు కోరుకున్నారని వారు తెలిపారు. ముఖ్య నాయకులు కార్యకర్తలకు అండగా ఉండి వారిని ఆదుకోవాలని సూచించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని తొందర్లోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. గువ్వల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే తెలంగాణ ప్రజలు తొందరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నెల మట్టం చేయడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నీళ్ల విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగిన కెసిఆర్ నీళ్ల కోసం ఉద్యమం చేస్తారని తట్టుకునే శక్తి ఎవరికీ లేదన్నారు. జైపాల్ యాదవ్ మాట్లాడుతూ..పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల సమస్యలన్నిటికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి అని కార్యకర్తలకు సూచించారు. అనంతరం నియోజకవర్గంలోని బిఆర్ఎస్ సర్పంచులకు అందరికీ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, ఎంపీపీ సామా మనోర చెన్నకేశవులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సి. ఎల్. శ్రీనివాస్ యాదవ్‌లి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజ్జిబుర్ రెహమాన్, మాజీ కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుల ఎముక జంగయ్య, అన్ని మండలల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు విజయ్ రెడ్డి, వెంకటయ్య, ఈశ్వర్ నాయక్, రమేష్, నాయకులు వెంకటయ్య, జంగయ్య, సాయి, గుమ్మా కొండా రాజు, శ్రీశైలం, కిషోర్, గణేష్, ఉప సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఐసిలో కొత్త పాలసీలు

### బ్రాంచ్ మేనేజర్ రమేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)లో బీమా ఉత్సవ్, జీవన్ ధార -2, ఫ్లెక్సీ ప్లస్ తదితర కొత్త ఎల్ఐసి పాలసీలు జీవిత బీమా సంస్థ ప్రవేశపెట్టిందని నారాయణపేట బ్రాంచ్ మేనేజర్ రమేష్ అన్నారు. పేట బ్రాంచ్ కార్యాలయంలో బీమా సంకల్పు కార్యక్రమం కొనసాగింది. బ్రాంచ్ కార్యాలయంలో ఎల్ఐసి పాలసీలు చేయటంలో చాలా అభివృద్ధి పథంలో కొనసాగుతున్నది అన్నారు. పాలసీదారులందరూ నూతన పాలసీలలో పెట్టుబడులు పెట్టాలన్నారు. వారి కుటుంబాలకు భద్రత ఇవ్వాలన్నారు. దేశంలోనే నెంబర్ వన్ సంస్థగా ఎల్ఐసి కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ గ్యారంటీతో కొనసాగుతున్న ఏకైక సంస్థ ఎల్ఐసి అన్నారు.గత 65 సంవత్సరాలుగా ఎలాంటి అవకతవకులు లేకుండా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోలియాఫి జోనల్ ఉపాధ్యక్షులు కే కాశీనాథ్, బ్రాంచ్ క్యాషియర్ శ్రీతేజ, బ్రాంచ్ అధ్యక్షులు అనుమంత్ రెడ్డి, కార్యదర్శి బసిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంద్, సాబయ్య, జగదీష్, వెంకటేష్, బషీర్, భీమేష్, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఈవీఎంలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 12 జనం సాక్షి:**



ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తనిఖీ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్‌ను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, సుమారు 826 ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్, 769 కంట్రోల్ యూనిట్స్, 930 వివిప్యాట్స్ మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, రెండు రోజుల్లో మిగిలిన ఈ ఈవీఎంల తనిఖీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఎఫ్ఎల్‌సి ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్దతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్‌తో పాటు తహసిల్దార్‌లు మంజుల, ధనుంజయ, నరేష్, చైత్యన్య తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
13 ఫిబ్రవరి 2024

# రోడ్డు భద్రత చైతన్య రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గౌతమ్



**మధిర ఆర్సి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**
రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా మధిర లో పలు ప్రధాన సెంటర్లలో రోడ్డు ప్రమాదాలపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించిన కళాజాత బృందం. ఈరోజు మధిర పట్టణంలో ప్రజావాణి కార్యక్రమం దగ్గర జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ గారు జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుండి వచ్చిన రోడ్డు భద్రత చైతన్య రథాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం జిల్లా రవాణా శాఖ అధికారి ఎండి గౌస్ పాషా గారి ఆధ్వర్యంలో వైరా ఎంవిఐ శంకర్ నాయక్ గారు పర్యవేక్షణలో ఈ యొక్క కళాజాత ఈరోజు మధిర ప్రజావాణి కార్యక్రమం దగ్గర మధిర ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం మధిర బ్రిడ్జి కింద మధిర పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా ఈ యొక్క కళాజాత ప్రమాదాల గురించి పాటలు పల్లె సుద్దులు జానపద కళారూపాల ద్వారా ప్రజలకు ప్రయాణికులకు ముఖ్యంగా రోడ్డు మీద నడిచే పాద చారులకు ఆటో డ్రైవర్ అన్నకు బస్సు డ్రైవర్ అన్నకు కారు డ్రైవర్ అన్నకు అర్థమయ్యే రీతిలో ఆలసింపజేసే విధంగా అవగాహన చేయటం జరిగినది ప్రతిరోజు ప్రతి ఒక్కరు టూవీలర్ బండి నడుపుతూ సెల్ఫోన్లో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాన్ని నడుపుతూ ప్రమాదాలు గురికావడం వల్ల విలువైన నిండు ప్రాణాలు పోతున్నాయని ముఖ్యంగా యువత 18 సంవత్సరాల రాకముందే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై అనేక అనర్థాలకు దారి తీస్తున్న సన్నివేశాలను కళారూపాల ద్వారా కళాకారులు ప్రజలకు ఎవరి వివరించడం జరిగినది. ఈనాటి కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ వీ పి గౌతమ్ గారు ఓవర్ లోడు ఆటో మద్యం సేవించి వాహనం నడపటం సీటు బెల్టు ధరించకుండా వాహనం నడపటం ముందుగా బయలుదేరు క్షేమంగా గమ్యం చేరు అంటూ కళాకారులు తమ ఆటపాటల ద్వారా వివరించడం జరిగింది ఈ ఒక్క కార్యక్రమాలు జిల్లా సీనియర్ కళాకారులు తెలంగాణ ధూంధాం కళాకారుడు పల్లెశుద్దుల శ్రీను మరియు సీనియర్ కళాకారులు జానపద నరాటీ చంద్రమోహన్ మరియు తోటపల్లి నాగేశ్వరరావు ప్రేమ కుమారి గాయని శృతి రత్నం జోజి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమం విజయవంతంగా మధిర చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ప్రచారం నిర్వహించడం జరిగింది .

# పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి



## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి12 (జనంసాక్షి) :**
ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టర్, రూ. 34 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పెయింటింగ్ పనులు చివరి దశలో ఉన్నట్లు, శానిటేషన్ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. మిగులు డోర్ల పనులు, విద్యుద్దీకరణ, ఇతరత్రా పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రికి చేరుకున్న సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి రావాల్సిన పరికరాలు, కావాల్సిన పరికరాల నివేదిక సమర్పించాలన్నారు. అనంతరం మినీ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, క్రికెట్ పిచ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. లాంగ్ జంప్ కోర్ట్, అవుట్ డోర్ ఖోఖో కోర్ట్ పనుల్లో వేగం పెంచాలన్నారు. ప్రభుత్వ కళాశాల, డిగ్రీ కళాశాలలో శిథిలావస్థలో ఉన్న భవన కూల్చివేత చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా యువజన సంక్షేమ, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, డిఇ విద్యాసాగర్, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.

# అగ్నికి ఆహుతైన ఇసుక లారీ..

## షార్ట్ సర్క్యూట్తో నడిరోడ్డుపై లారీలో చేలరేగిన మంటలు..

## తప్పిన పెను ప్రమాదం..





**ఇల్లందు, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు శివారు ప్రాంతమైన గౌతమ బుద్ధ ఐటిఐ పరిసర ప్రాంతంలో సోమవారం భద్రాచలం నుండి హుజూర్నగర్ ఇసుక లోడుతో వెళ్తున్న టీఎస్ 05 యు డి 0558 అను 14 టైర్స్ లారీ లో మంటలు చెలరేగడంతో డ్రైవర్ గుండు అజయ్ వయసు 33 తండ్రి వెంకన్న ఉన్నఫలంగా లారీని రోడ్డుకు ఒకపక్కగా నిలుపుదల చేసి దిగి లారీని చూడగా ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి స్థానికులు డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం కరెంట్ ఆఫీస్ ఏరియాలో మినిమం ఒక కిలోమీటర్ దూరం నుండి మంటలు మొదలయ్యాయని వాహనం నిలుపుదల చేసేసరికి మంటలు డీజిల్ ట్యాంక్ ని పట్టుకొని ఒక్కసారిగా పక్కనే ఉన్న బ్యాటరీ బాడీ వెనుక భాగంలో ఉన్న పది టైర్లు ముందు భాగంలో ఉన్న రెండు టైర్లు ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో స్థానికులు భయ భ్రాంతులకు గురైనారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి స్థానికులు వారి గృహాల నుండి నీళ్లు తీసుకువచ్చి మంటలు అదుపులోకి తీసుకురావడానికి డ్రైవర్ కు సహకరించారు. ఈ తరుణంలో స్థితిని పరిశీలించిన స్థానికులు 100 కాల్ చేయడంతో ఫైర్ ఇంజన్ అందు బాటులో లేకపోవడంతో ఖమ్మం నుండి ఫైర్ ఇంజన్ ను రప్పించారు. ఏదేమైనా స్థానికులు లారీ ఓనర్ డ్రైవర్ ఒకరే కావడంతో దగ్గరుండి మంటలు అదుపు చేయడానికి స్థానికుల సహకారంతో మంటలను అదుపు చేయడం జరిగిందని స్థానికులు వివరించారు. ఇదే విషయమై నష్టం ఎంతవరకు వాటిల్లిందనే విషయమై అడగగా 14 టైర్స్ లారీ కొత్తది తీసుకోవాలంటే 56 లక్షలు ఉంటుంది. కానీ వెనకాల ఉండ వలసిన మెయిన్ బాడీ పూర్తిగా ధ్వంసం కావడం టైర్ల తో పాటు బాడీ ఇంజన్ తోసా కాలిపోవడం జరిగిందని సుమారు వీటి విలువ 30 నుండి 35 లక్షల రూపాయలు ఉంటుందని అంచనాగా తెలిపారు. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేశారు. ఇదే విషయమై పోలీసు అధికారులను సంప్రదించగా కేసు నమోదు చేసి కేసు పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం వివరాలు తెలుస్తాయని ప్రస్తుతం కేసు దర్యాప్తు చేపట్టనున్నామని వారు వివరించారు.

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## జిల్లా కు యూనివర్సిటీ ప్రతిపాదన లేకపోవటం పట్ల నిరసన




**రఘునాథపాలెం, ఫిబ్రవరి12 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని,తక్షణమే బడ్జెట్ కేటయింపులు కి సవరణలు చేసి విద్యారంగానికి 30 % నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఖమ్మం జిల్లా కమిటీ అధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్దల గల బైపాస్ రోడ్డు పై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్. యూ జాతీయ నేత ఎస్.నాగేశ్వర రావు, పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. ఆజాద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ లోనే విద్యారంగానికి కేవలం (21,389 కోట్లు) 7.75 శాతం నిధులు కేటాయించి విద్యాభిమానులను, విద్యార్థులను నిరాశపరిచిందని అన్నారు. తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కనీసం 15 శాతం నిధులు కూడా ఇవ్వకపోవడం అన్యామని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల అభివృద్ధిని కనీసం ఐదు వేల కోట్లు అవసరం ఐతే కేవలం ఐదు వందల కోట్ల మాత్రమే కేటాయించడం ద్వారా భవిష్యత్ లో ప్రభుత్వ విద్యా రంగం పట్ల తమ విద్యా వ్యతిరేక వైఖరి ఉంటుందనే సంకేతాలు ఇచ్చినట్లు ఉన్నదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని చెప్పిన టిఆర్ఎస్ ఆచరణలో కార్పొరేట్ కు కొమ్ము కాసిందని అదే బాటలో కాంగ్రెస్ నడవాలనుకుంటుందా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ కేటాయింపులు లో విద్యారంగానికి చేసిన ప్రతిపాదనలు సవరించి 30% నిధులు నిధులు కేటాయించాలని దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయ ఏర్పాటు పై అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని ఆ అంశంను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక నిధులు బడ్జెట్లో కేటయింపులు చేయాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం వసతి ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. గత ప్రభుత్వం లాగా విద్యా వ్యతిరేక కార్యకలాపాలకు కాకుండా తాజా ప్రభుత్వం విద్యా అనుకూల ప్రభుత్వం గా ఉండాలి ఆశాభావం వ్యక్తంచేశారు చేశారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి సూచించారు. లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు నిరసనలకు గురి కావల్సి ఉంటుందనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. వెంకటేష్, నాయకులు లాల్ పాషా, ప్రసాద్, శ్రీకాంత్.,ప్రవీణ్.,సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ప్రాంగణ నియామకాలకు 51 మంది ఎంపిక



**రఘునాథపాలెం, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :**
ప్రముఖ బహుళజాతి కంపెని "టి.వి.యస్. సుందరం" తమ కళాశాలలో సోమవారం ఆపరేటింగ్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 51 మంది విద్యార్థులు ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా కంపెనీ నిర్వహించిన పలు పరీక్షలలో మొత్తం 128 మంది విద్యార్థులు పాల్గొనగా మొదట దశకు 71 మంది ఎంపికైనట్లు, తుది మౌకిక పరీక్షలో 51 మంది ఉద్యోగార్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 240 లక్షల రూపాయల వేతనం లభిస్తుందని ఆయన వెల్లడించారు. అదే విదంగా విద్యార్థుల అభీష్టం మేరకు ఆయా రంగాలలో యాజమాన్యం తర్ఫీదును కూడా అందిస్తునట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ యాజమాన్యం అందించిన శిక్షణల వల్ల గత విద్యా సంవత్సరంలో 291 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్స్ సాధించగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 135 మంది వివిధ ఉద్యోగాలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్స్ సాధించటానికి కృషి చేసిన అధ్యాపకులకు తమ టి.పి.ఒ. విభాగానికి ఆమె అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి రాజ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం స్థాపించబడిన ఇటువంటి కంపెనీ తమ కళాశాలలో ప్రాంగంణ నియామకాలు నిర్వహించటం గర్వకారణం అన్నారు. కోర్ బ్రాంచ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 51 మందికి ఉపాధి అవకాశములు కల్పించడం అరుదు అని, యాజమాన్యం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎ కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాఎ జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్, జి. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి ఆదర్శంగా పని చేయాలి

## జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తున్న 25 మంది ఏఎస్ఐలు, 13 మంది హెడ్ కానిస్టేబుల్స్, 57 మంది కానిస్టేబుల్స్ ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ నందు 5 సంవత్సరాల సర్వీసు కాలం పూర్తి చేసుకున్న సిబ్బందికి వారి ఆప్షన్స్ ప్రకారం ఎస్పి కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సాధారణమైన విషయమని, ఎక్కడ పని చేసిన పారదర్శకంగా ఉండాలని, ఆదర్శంగా పని చేయాలని అన్నారు. నైపుణ్యంతో విలువైన సేవలు అందించాలని అన్నారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఏదైనా సమస్య వస్తే అధికారులకు తెలపాలని అన్నారు. సిబ్బంది సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి నాగేశ్వరావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, సెక్షన్ క్లర్క్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

## పారిశుద్ధ్య పనులు పక్కాగా జరగాలి

## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

## జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో పారిశుద్ధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ.వెంకట రెడ్డితో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్ధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా చూడాలని అన్నారు. హరితహారంలో నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూ సమస్యలకు సంబంధించి 17 దరఖాస్తులు వచ్చాయని, ఇతర శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు, మొత్తం 43 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని సూచించారుఈ కార్యక్రమంలో ఏడీఏ రామారావు నాయక్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ, డీటిడీఓ శంకర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



మధిర ఆర్సి,ఫిబ్రవరి12(జనంసాక్షి)
ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సోమవారం మధిర లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 106 అర్జీలు వివిధ సమస్యలకు సంబంధించి వచ్చాయన్నారు. ఇందులో ప్రధానంగా పశుసంవర్ధక శాఖకు సంబంధించి 33, రెవిన్యూ కు సంబంధించి 25, వైద్య ఆరోగ్య శాఖకు స%శీ%బంధించి 11, మునిసిపాలిటీ లకు సంబంధించి 9 అర్జీలు వచ్చాయన్నారు. ప్రతి అర్జీకి అధికారులు స్పందించి, పరిష్కార చర్యలు అర్జీదారునికి తెలుపాలన్నారు. ప్రజావాణిలో మధిర మండలం మునగాల గ్రామంలోని సర్వే నెం. 42లో దేవిశెట్టి జాన్సీ, భూక్యా నాగేశ్వరరావు, చావా సాంబశివరావు, మేనుగు రాములమ్మ, ఎడలపల్లి లక్ష్మిదేవి లకు చెందిన భూమి నిషేదిత జాబితాలో ఉండగా, అట్టి దానిని తొలగింపునకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి జిల్లా కలెక్టర్ తక్షణ పరిష్కారం చేశాం మధిరకు చెందిన వృద్ధ కళాకారులు తమకు ఆరు నెలల నుండి వృద్ధ కళాకారుల పింఛన్ రావడం లేదని, ఇప్పించగలందులకు జిల్లా కలెక్టర్ను కోరగా, జిల్లా పౌరసంబంధాల అధికారిని వెంటనే చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం మోటమర్రికి చెందిన యం. వెంకటరత్నం తనకు 2018-19 సంవత్సరంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఋణం మంజూరు అయినదని, కాని ఇంత వరకు సబ్సిడి జమ కాలేదని, సబ్సిడి మొత్తం ఇప్పించగలందులకు కలెక్టర్ను కోరగా, ఎస్సీ కార్పోరేషన్ ఇడిని ఇట్టి విషయమై చర్యలకు కలెక్టర్ ఆదేశించారు. స్టేషన్ రోడ్ మధిర నుండి బోడ్డు భాస్కర మాధవసాయి, తనకు 2013 లో ముఖ పక్షవాతం, 2017లో బైపాస్ సర్జరీ జరిగిందని, తనకు వికలాంగుల పింఛను కొరకు సదరన్ సర్టిఫికేట్ ఇప్పించుటకు కోరగా, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ను తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం నుండి జంగా ప్రసాద్రెడ్డి తాను జూల్కెలో మామిడి మొక్కలు వేసుకొనుటకు డ్రిప్ ఇరిగేషన్ కొరకు దరఖాస్తు చేసినట్లు, ఇంత వరకు ఇట్టి విషయమై ఎటువంటి సమాచారం లేదని, తనకు డ్రిప్ ఇప్పించగలందులకు కోరగా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని తగు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం గోపాలకుంట గ్రామం నుండి జి. నాగరాజు, తన పెద్ద కుమార్తె గుండ్ల ప్రసన్న 6 మార్చి, 2022లో అనారోగ్యంతో మరణించినట్లు, ఇన్సురెన్స్ డబ్బులు ఇప్పించగలరని కోరగా, సహాయ కార్మిక శాఖ అధికారిని తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. మధిర మున్సిపాలిటీ రెండవ వార్డు ప్రజలు, తమకు పది సంవత్సరాల నుండి త్రాగునీటి సరఫరా లేదని, రోడ్డు, వీధి స్థంబాలు, పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా లేదని తగు చర్యలకై కోరగా, మధిర మున్సిపల్ కమీషనర్ను వెంటనే చర్యలు చేపట్టవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి వి. ఆశా కుమారి తాను ఎంటెక్, బిఈడి చదివినట్లు ప్రభుత్వ శాఖలలో ఉపాధి కల్పనకు కోరగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. రైతు సంఘం నాయకులు యం. సైదులు, శీలం నర్సింహారావులు, మధిర మండలంలో వారం రోజుల పాటు సీసీఐ ద్వారా పత్తి కొనుగోళు జరిపించాలని, మధిర మార్కెట్ యార్డులో మిర్చి అమ్ముకునేందుకు ఆదేశాలు ఇవ్వగలరని కోరగా, జిల్లా మార్కెటింగ్ అధికారిని తగు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. మధిర 10వ వార్డు నుండి యం. వినయ్కుమార్ తమ వార్డులో పనులు అసంపూర్తిగా ఉన్నట్లు, వీధిల్కైట్లు వెలగడం లేదని, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని, మిషన్ భగీరథ పైప్లైన్ తవ్వి వదిలేసారిని తగు చర్యలకై కోరగా, మధిర మున్సిపల్ కమీషనర్, మిషన్ భగీరథ ఈఈలను తగు చర్యలకై ఆదేశించారు. మధిర బంజరా కాలనీ నుండి మందా సైదులు బంజరా కాలని ప్రాథమిక పాఠశాలకు భవనం, కాంపౌండ్ వాల్, మంచినీటి సమస్యలను వున్నట్లు తగు చర్యలకై కోరగా, జిల్లా విద్యాశాధికారికారిని వెంటనే పరిశీలించి, ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. మధిర పట్టణంలోని 17, 18 వ వార్డు ప్రజలు లడక బజారులో రైస్మిల్లు వల్ల డస్ట్ పొల్యూషన్తో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్లు, ఇట్టి విషయమై తగు చర్యలు తీసుకోగలరని కోరగా, జిల్లా కలెక్టర్ తహశీల్దారు, కాలుష్య నివారణ ఇంజనీరును పరిశీలించి తగు చర్యకై ఆదేశించారు. పొద్దుటూరు, రాయపట్నం, సిరిపురం గ్రామాల గొల్ల కురుమలు తాము గొర్రెల యూనిట్ల కొరకు రూ. 43,750లు డిడి కట్టినట్టు, తమకు గొర్రెల యూనిట్లు ఇప్పించగలందులకు కోరగా, జిల్లా పశుసంవర్దక శాఖ అధికారిని తగు చర్యలకై ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి. అప్పారావు డి.పి.ఓ. హరికిషన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, ఖమ్మం ఆర్.డి.ఓ జి. గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి



నల్గొండటౌన్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## భారత్‌లోకి...

# మారుతి సుజుకి ఫ్లయింగ్ కార్స్

రోజురోజుకు అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు, కార్ల తయారీ తేలికవుతున్నది. ఇంతకుముందు స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తయారు చేసిన సంస్థలు కార్ల తయారీలో అడుగు పెట్టాయి. ఆ క్రమంలోనే దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ 'మారుతి సుజుకి కీలక నిర్ణయం తీసుకున్నది. జపాన్ పేరెంట్ సంస్థ సుజుకితో కలిసి 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్లు' డెవలప్ చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నది. ఈ 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లో పైలట్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులు ప్రయాణం చేయొచ్చు. డ్రోన్ల కంటే పెద్దగా, సంప్రదాయ హెలికాప్టర్ల కంటే చిన్నగా ఈ 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లు ఉంటాయి. సంప్రదాయ హెలికాప్టర్ కంటే సగం తక్కువ బరువు అంటే 1.4టన్నుల బరువు ఉంటుందీ ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్. తక్కువ బరువు ఉండటం వల్ల ఇండ్ల పైకప్పు మీద వీటిని టేకాఫ్, ల్యాండింగ్ చేయొచ్చు. కస్టమర్లకు న్యూ మొబిలిటీ సొల్యూషన్స్ అందించడమే లక్ష్యంగా మారుతి సుజుకి ఈ 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్' రూపొందించే పనిలో పడింది. తొలుత జపాన్, అటుపై అమెరికా, భారత్ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. రోడ్డు మార్గంలో ఉబెర్, ఓలా క్యాబ్ సర్వీసుల మాదిరిగానే మారుతి సుజుకి 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లు ఎయిర్ టాక్సీలుగా వినియోగిస్తారు. ఈ ప్రక్రియ విజయవంతమైతే ప్రజా రవాణాలో విప్లవాత్మక మార్పులు వస్తాయని భావిస్తున్నారు.

భారత్ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లు తేవడంతోపాటు తక్కువ తయారీ ఖర్చుతో భారత్ లోనే వీటిని తయారు చేయడానికి ఆసక్తి చూపుతున్నది. భారత్‌లో వినియోగానికి గల అవకాశాలు, వాస్తవిక పరిస్థితులను అధ్యయనం చేసేందుకు అనుమతించాలని కోరుతూ విమానయాన రంగ నియంత్రణ సంస్థ 'డీజీసీఏ'తో సంప్రదిస్తున్నట్లు సుజుకి మోటార్ గ్లోబల్ ఆటోమొబైల్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ కెంటో ఒగురా చెప్పారు.

మారుతి సుజుకి తన ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'కు 'స్కై డ్రైవ్' అని పేరు పెట్టనున్నది. 12 యూనిట్ల మోటార్లు, రూటర్లతో 2025-ఒసాక ఎక్స్ పోలో వీటిని ప్రదర్శించనున్నది. తొలుత జపాన్, అమెరికాలో విక్రయించనున్నది. కానీ మేక్ ఇన్ ఇండియా' ఇన్సియేటివ్‌లో భాగంగా భారత్'కు ఈ ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్ తయారీ టెక్నాలజీని తీసుకు రానున్నది. ఈ ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్ విద్యుద్ధీకరించడంతో అందులో వినియోగించే విడి భాగాలు గణనీయంగా తగ్గుతాయి. తయారీ ఖర్చు, నిర్వహణ ఖర్చు కూడా తగ్గుతుందని ఓ ఆంగ్లదినపత్రిక ఒక వార్తా కథనం ప్రచురించింది.

# పేటీఎంపై చర్యలను పునః సమీక్షించే అవకాశమే లేదు..!

### స్పష్టం చేసిన ఆర్‌బీఐ గవర్నర్..!



పేటీఎంపై తీసుకున్న చర్యలపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ స్పందించారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రోత్సహించడంలో భారత ప్రముఖ పోషించిందన్నారు. పేటీఎంపై తీసుకున్న చర్యలపై ఆయన మాట్లాడుతూ సమగ్ర మదింపు తర్వాతే నియంత్రిత సంస్థలపై చర్యలు తీసుకుంటామన్నారు. పేటీఎం పేమెంట్ బ్యాంక్‌పై తీసుకున్న చర్యలను పునఃసమీక్షించే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ వారంలో ఎఫ్ఏక్యూ జారీ చేస్తామని, అప్పటి వరకు అందరూ వేచి చూడాలని కోరుతున్నానన్నారు. బ్యాంక్ అయినా, పేమెంట్ బ్యాంక్, కో ఆపరేటివ్ బ్యాంక్ అయినా ఆర్‌బీఐ తగిన చర్చలు, పలు ప్రక్రియల అనంతరమే నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.

పేటీఎం మాత్రమే కాదు.. సాధారణంగా ఎవరిపైనైనా చర్యలు తీసుకునే తీసుకున్నప్పుడు నెలలు, ఏళ్ల తరబడి సంప్రదింపులు జరుపుతామని శక్తికాంత దాస్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో సమీక్షకు తావుండదన్నారు. వినియోగదారులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకూడదనేది మా ప్రాధాన్యత అని.. అందుకే తాము నెల రోజులు సమయం ఇచ్చినట్లు తెలిపారు. జనవరి 31న చర్యలు తీసుకున్నామని.. కస్టమర్ ఇంట్రెస్ట్ ముఖ్యం కాబట్టి నెల రోజుల సమయం (ఫిబ్రవరి 29 వరకు) ఇచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డుతో సమావేశమయ్యారు. ఈ భేటీలో శక్తికాంత దాస్ సైతం పాల్గొన్నారు.

# 'ఏఐ వాయిస్ రోబోకాల్స్'పై అమెరికా నిషేధం

### ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ వెల్లడి




**వాషింగ్టన్,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** అగ్రరాజ్యం అమెరికా లో ఇటీవల 'డీప్‌ఫేక్' కలకలం సృష్టించింది. ఏకంగా అధ్యక్షుడు జో బైడెన్ వాయిస్‌ను అనుకరించేలా కొందరు మోసగాళ్లు ఏఐ-ఆధారిత ఫోన్‌కాల్స్ ను సృష్టించి తప్పుడు ప్రచారానికి తెర తీశారు. దీంతో అప్రమత్తమైన అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. 'ఏఐ-ఆధారిత వాయిస్ రోబోకాల్స్'పై నిషేధం విధించింది. ఈమేరకు ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. "కొంతమంది నేరగాళ్లు కృత్రిమమేధ సాంకేతికతను ఉపయోగించి నకిలీ వాయిస్ రోబోకాల్స్‌ను సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం, సెలబ్రిటీలను ఇమిటేట్ చేసి తప్పుడు సమాచార వ్యాప్తికి పాల్పడుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఆడియో, వీడియో కాల్స్‌ను సృష్టించినా.. ఇప్పుడు ఉన్న అధునాతన సాంకేతికతతో ఈ నకిలీలను గుర్తించడం కష్టంగా మారింది. ప్రస్తుత ఎన్నికల సీజన్‌లో ఇలాంటి ఫేక్ రోబోకాల్స్ కొత్త ముప్పును తెచ్చిపెడుతున్నాయి" అని ఎఫ్‌సీసీ కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు. అందుకే ఇలాంటి ఏఐ ఆధారిత రోబోకాల్స్‌పై నిషేధం విధిస్తున్నామని, తక్షణమే ఈ ఆంక్షలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. కంపెనీలు వీటిని సృష్టించినా, ప్రసారం చేసినా భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఇటీవల బైడెన్‌ను అనుకరిస్తూ నకిలీ రోబోకాల్స్ వైరల్ అయిన విషయం తెలిసిందే. న్యూ హ్యాంప్‌షైర్‌లో జరిగిన డెమోక్రాట్ ప్రైమరీ ఎన్నికల సమయంలో ఇవి వెలుగులోకి వచ్చాయి. ఆ ఎన్నికల్లో ప్రజలు తనకు ఓటు వేయొద్దని బైడెన్ చెప్పినట్లు అందులో ఉండటం కలకలం సృష్టించింది. దీనిపై కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు చేపట్టారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 530 | ₹ 64 |
| వరంగల్ | ₹ 532 | ₹ 64 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹62,950 (24 క్యారెట్లు) | ₹57,700 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹58,300 (22 క్యారెట్లు) | ₹47,210 (18 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹76,500

# శ్రీలంక, మారిషస్‌లో భారత యూపీఐ సేవలు

### ప్రారంభించిన మూడు దేశాల ప్రధానులు..!



యూపీఐ సేవలు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభమయ్యాయి. భారత, శ్రీలంక, మారిషస్ ప్రధానులు నరేంద్ర మోదీ, రణిల్ విక్రమసింఘే, ప్రవింద్ జుగ్నాథ్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించారు. గత ఏడాది జూలైలో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే భారత పర్యటన సందర్భంగా శ్రీలంకలో యూపీఐ సేవలకు సంబంధించి ఒప్పందంపై సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రెండుదేశాల్లో యూపీఐ సేవలను ప్రారంభించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మూడు దేశాలకు ఇది ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు. నేడు మనం మన చారిత్రక సంబంధాలను ఆధునిక డిజిటల్ మార్గంలో అనుసంధానిస్తున్నా మని.. ప్రజలకిచ్చిన అభివృద్ధి వాగ్దానాలకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కనెక్టివిటీ క్రాస్ బోర్డర్ లావాదేవీల్లో సహాయం చేయడమే కాకుండా సరిహద్దుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారతదేశంలో పెద్ద మార్పును తీసుకువచ్చిందని. పల్లెల్లో చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని, ఇందులో సౌలభ్యంతో పాటు వేగం కూడా ఉంటుందన్నారు. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారతదేశ విధానమన్నారు. మారిషస్‌లో యూపీఐ సేవల ప్రారంభంపై ఆ దేశ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. రూపేకార్డ్‌ను జాతీయ చెల్లింపుల స్విచ్‌తో కోబ్రాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మారిషస్‌లో దేశీయ కార్డ్‌గా పరిగణించబడుతుందన్నారు. భారత్-మారిషస్ సాంస్కృతిక, వాణిజ్యంతో సంబంధాలను పంచుకుంటున్నాయన్నారు. ఇది శతాబ్దాలుగా ఉందని.. దాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నామన్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే మాట్లాడుతూ రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. యూపీఐ సేవల ప్రారంభంతో రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తుందన్నారు.

వేల సంవత్సరాల నుంచి రెండు దేశాల మధ్య చెల్లింపులు జరుగుతున్నాయని.. అయితే అప్పట్లో సెంట్రల్ బ్యాంక్ లేదన్నారు. నేడు మనం టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. భారతీయ పర్యాటకులు శ్రీలంకను సందర్శిస్తున్నందున.. యూపీఐని ఉపయోగించవచ్చన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 2న యూపీఐ సేవలు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని ఐకానిక్ ఈఫిల్ టవర్‌లో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత పర్యటన సందర్భంలో జైపూర్‌లో యూపీఐ చెల్లింపులు చేశారు. సింగపూర్, యూఏఈతో సహా ఇతర దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడంలో భారతదేశ యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ ముఖ్యమైన పోషిస్తున్నది.

# సోషల్ మీడియాలో సీబీఎస్ఈ లోగో పేరుతో తప్పుడు సమాచారం

### నమ్మవద్దని సీబీఎస్ఈ విద్యార్థులకు బోర్డు హెచ్చరిక




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** సీబీఎస్ఈ విద్యార్థులకు బోర్డు హెచ్చరిక లు జారీ చేసింది. పరీక్షలు ప్రారంభమవుతున్న వేళ సోషల్ మీడియాలో సీబీఎస్ఈ లోగో పేరుతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే హ్యాండిల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు, టీచర్లకు సూచించింది . ఈనెల 15 నుంచి సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. అయితే సామాజిక మాధ్యమాల్లో సీబీఎస్ఈ పేరుతో తప్పుడు సమాచారం జరుగుతున్నట్లుగా బోర్డు గుర్తించింది. దీంతో ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తమ బోర్డు పేరుతో అనేక నకిలీ ఖాతాలు ఉన్నాయని.. వాటిని ఫాలో కావొద్దని కోరింది. హ్యాండిల్ మాత్రమే తమదని.. దీంట్లో వచ్చిన సమాచారం మాత్రమే అధికారికమని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని కోరింది. ఈ సందర్భంగా 30 నకిలీ ఖాతాల జాబితాను విడుదల చేసింది. బోర్డు పేరు, లోగో పెట్టుకొని ఈ హ్యాండిల్స్ నకిలీ సమాచారం వ్యాప్తి చేస్తున్నాయని.. విద్యార్థులు, తల్లిదండ్రుల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. నకిలీ ఖాతాల్లో వచ్చిన సమాచారానికి తమది బాధ్యత కాదని స్పష్టం చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 15 నుంచి 10, 12 తరగతులకు 2024 బోర్డు పరీక్షలను ప్రారంభం కాబోతున్నాయి. 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2, 2024 వరకు జరగనున్నాయి. అయితే 10వ తరగతి బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13 వరకు నిర్వహించబడతాయి. ఇదిలా ఉంటే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మధుమేహం ఉన్నవారికి కొన్ని వెసులుబాటులు కల్పించింది. పరీక్ష హాల్‌లోకి మందులు, నీళ్లు.. వగేరా వస్తువులు తీసికెళ్లేందుకు బోర్డు పర్మిషన్ కల్పించింది. అయితే ముందుగా ఎగ్జామ్ హాల్ సెంటర్‌కు వెళ్లి అనుమతి తీసుకోవల్సి ఉంటుంది.

## పాండిచ్చేరిలో కాటన్ క్యాండీలపై నిషేధం

### లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై నిర్ణయం

**పాండిచ్చేరి:** కేంద్ర పాలిత ప్రాంతం పాండిచ్చేరి లో కాటన్ క్యాండీ (తీపి తినుబండారం) విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రకటించారు. విషపూరిత రసాయనాలను ఉపయోగించి కాటన్ క్యాండీలను తయారు చేయడంతో వీటిపై నిషేధం విధించారు.

# బీహార్ కొత్త స్పీకర్‌గా నంద కిషోర్

**బీహార్,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :**బీహార్ అసెంబ్లీలో సోమవారం జరిగిన బలపరీక్షలో నితీష్‌కుమార్ సర్కార్ విజయం సాధించింది. 129 మంది ఎమ్మెల్యేలు నితీష్‌కు మద్దతుగా నిలిచారు. ఇక కొత్త స్పీకర్‌గా బీజేపీ నేత నంద కిషోర్ యాదవ్ )పేరు ఖరారైంది. మంగళవారం ఆయన బాధ్యతలు తీసుకోనున్నారు. ఇదిలా ఉంటే నితీష్ కుమార్ బలపరీక్షకు ముందు మహాకూటమిలో స్పీకర్‌గా ఉన్న ఆర్జేడీకి చెందిన అవధ్ బిహారీ చౌదరిపై అధికార పక్షం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. తీర్మానానికి అనుకూలంగా 125 ఓట్లు, వ్యతిరేకంగా 112 ఓట్లు పడటంతో స్పీకర్‌కు ఉద్వాసన పలికారు. దీంతో కొత్త స్పీకర్ నియామకానికి మార్గం సుగమమైంది. కీలకమైన స్పీకర్ పదవిని బీజేపీ దక్కించుకోవడం విశేషం. నితీష్ కుమార్ ఇటీవల మహాకూటమి నుంచి బయటకు వచ్చేశారు. ప్రభుత్వంలో ఆర్జేడీ జోక్యం ఎక్కువ కావడంతో ఆయన బయటకు వచ్చి ఎన్డీఏతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. సాయంత్రం బీజేపీ మద్దతు తొమ్మిదోసారి సీఎంగా నితీష్ ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం జరిగిన ఫ్లోర్ టెస్టులో 129 మంది ఎమ్మెల్యేలతో బలపరీక్షను నెగ్గారు. దీంతో రెండు వారాలుగా నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెరపడింది.

## జాతీయం అంతర్జాతీయం

## హేమంత్‌కు మరోసారి ఈడీ కస్టడీ పొడిగింపు

**జార్కండ్,ఫిబ్రవరి12(ఆర్ఎన్ఎ):** జార్కండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు మరోసారి ఈడీ కస్టడీ కోర్టు పొడిగించింది. ఇప్పటికే రెండు సార్లు ఈడీ కస్టడీకి ఇచ్చింది. దాదాపు 10 రోజులుగా ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో హేమంత్‌ను విచారిస్తున్నారు. మరోసారి ఈడీ కస్టడీని కోరగా... కోర్టు మూడు రోజుల పాటు అనుమతించింది. మనీలాండరింగ్ కేసులో జనవరి 31న హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అటు తర్వాత రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం తలెత్తకుండా తన వారసుడిగా చంపయ్ సోరెన్‌ను ముఖ్యమంత్రిగా నిలబెట్టారు. అనంతరం జరిగిన బలపరీక్షలో కూడా చంపయ్ విజయం సాధించారు. ఇదిలా ఉంటే ఈడీకి వ్యతిరేకంగా హేమంత్ సోరెన్ వేసిన పిటిషన్ విచారణ ఈనెల 27కి హైకోర్టు వాయిదా వేసింది. ఆరోజు హేమంత్ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించనుంది. తాను ఏ తప్పు చేయలేదని.. నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఇటీవల హేమంత్ సోరెన్.. బీజేపీకి సవాల్ విసిరారు. ఈడీ తనను అన్యాయంగా అరెస్ట్ చేసిందని హేమంత్ ఆరోపించారు.

# బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషన్‌గా మారింది

### మధ్యప్రదేశ్ మున్సిపల్ అధికారులకు హైకోర్టు చురకలు



**ఉజ్జయిని,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఇంటి కూల్చివేత కేసులో మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇండోర్ హైకోర్టు చురకలంటించింది. ఎవరి ఇంటినైనా కూల్చడం ఫ్యాషన్‌గా మారిందని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. దోషులకు కోర్టు జరిమానా కూడా విధించింది. బుల్డోజర్‌తో ఇంటిని కూల్చిన చర్యపై హైకోర్టు ప్రశ్నలు సంధించింది. ఇండోర్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ వివేక్ రుషియా మాట్లాడుతూ.. సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా ఇప్పుడు ఏ ఇంటినైనా కూల్చివేయడం 'ఫ్యాషన్'గా మారిపోయిందని వ్యాఖ్యానించారు. ఉజ్జయినిలో ఓ కేసుకు సంబంధించి నిందితుడి భార్య హైకోర్టును ఆశ్రయించగా.. ఈమేరకు వ్యాఖ్యలు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రాహుల్ లంగ్రి అనే వ్యక్తి ఓ ఆస్తి వివాదంలో ఒక వ్యక్తిని బెదిరించి అతడిపై దాడి చేశాడు. దీంతో ఆ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో రాహుల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. అనంతరం పోలీసులు, మున్సిపల్ అధికారులు కలిసి రాహుల్‌కు చెందిన రెండంతస్తుల భవనాన్ని కూలగొట్టారు. ఈ చర్యలపై రాహుల్ భార్య రాధ కోర్టును ఆశ్రయించింది. ఈ భవనంపై చర్య తీసుకొనే సమయంలో ప్రస్తుత యజమానులకు కాకుండా గత యజమానులకే నోటీసులిచ్చారని ఆమె ఆరోపించారు. తమ గృహం అక్రమ నిర్మాణం కాదని ఆమె వాదించారు. ఆ ఇల్లు హౌసింగ్ బోర్డులో నమోదైందని.. బ్యాంకు లోన్ కూడా పొందామన్నారు. ఈ కేసుపై విచారణ అనంతరం జస్టిస్ వివేక్ రుషియా తీర్పు వెలువరించారు. ఇంటిని కూల్చివేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. రూల్స్‌కు విరుద్ధంగా ఇళ్లను కూల్చడం, అనంతరం వాటిని పేపర్‌లో పబ్లిష్ చేయించుకోవడం ఫ్యాషన్‌గా మారిందని జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఇంటిని కూల్చే బదులు రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహజ న్యాయ సూత్రాన్ని పాటించకుండానే కూల్చివేతలకు పాల్పడ్డారని ఉజ్జయిని అధికారులపై జస్టిస్ వివేక్ రుషియా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధకు రూ.లక్ష, ఆమె అత్త విమలా గుర్జర్‌కు మరో రూ.లక్ష పరిహారం కింద ఇవ్వాలని జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే న్యాయమూర్తి తీర్పుపై బాధిత మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీలు చేస్తామని చెప్పారు.

## మనీష్ సిసోడియాకు 3 రోజుల పాటు మధ్యంతర బెయిల్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట లభించింది. తన మేనకోడలు వివాహానికి హాజరయ్యేందుకు ఢిల్లీ కోర్టు సోమవారం మనీష్ సిసోడియాకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. లక్నోలో జరిగే తన మేనకోడలి వివాహానికి హాజరయ్యేందుకు సిసోడియా ఫిబ్రవరి 12-16 మధ్య మధ్యంతర బెయిల్‌ను కోరారు. సీబీఐ, ఈడీ విచారిస్తున్న అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు సిసోడియాకు ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి బెయిల్‌ను సీబీఐ తరపు న్యాయవాది వ్యతిరేకించారు. మనీష్ సిసోడియా శక్తివంతమైన నాయకుడని, సాక్ష్యాలను తారుమారు చేస్తారని కోర్టులో వాదించారు. వధూవరులు మాత్రమే తమ వివాహానికి ఐదు రోజుల సెలవు కోరవచ్చని సీబీఐ వాదించింది. అందుకే ఒకరోజు మాత్రమే అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టును అభ్యర్థించింది. ఇరు వైపుల వాదనలు విన్న కోర్టు.. మనీష్ సిసోడియాకు మూడు రోజుల పాటు అనుమతి ఇచ్చింది. వివాహ వేడుకకు పోలీసు అధికారులు హాజరుకావడానికి సిసోడియా తరపు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. దీనికి, సిసోడియా తన న్యాయవాది ద్వారా.. "నాతో పోలీసులను పంపడం ద్వారా నా కుటుంబాన్ని అవమానపరచవద్దు" అని బదులిచ్చారు.

## కాంగ్రెస్‌కు అశోక్ చవాన్ రాజీనామా

**మహారాష్ట్ర,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** సార్వత్రిక ఎన్నికల వేళ మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు గట్టి దెబ్బ తగిలింది. సీనియర్ నేత, మాజీ సీఎం అశోక్ చవాన్ కాంగ్రెస్‌కు షాకిచ్చారు. పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారు. ఆ లేఖను స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు పంపారని తెలుస్తోంది. ఆదివారం స్పీకర్ రాహుల్ నర్వేకర్ ను అశోక్ చవాన్ కలిశారు. స్పీకర్ కు బర్త్ డే విషెస్ చెప్పేందుకు వచ్చానని ఆ సమయంలో తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో రాజ్యసభ ఎలక్షన్స్ జరగనున్నారు. ఈ క్రమంలో అశోక్ చవాన్ రాజీనామా చేయడంలో హాట్ టాపిక్ గా మారింది. ఆయన కాషాయ కండువా కప్పుకుంటారని వార్తలు వస్తున్నాయి. అశోక్ చవాన్ కు బీజేపీ రాజ్యసభ సీటు ఆఫర్ చేసిందని వార్తలు వస్తున్నాయి.

# ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదం

### ప్రమాదంలో ఐదుగురు సజీవదహనం

**మధుర,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :**ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు సజీవదహనమయ్యారు. ఈ విషాద ఘటన మధుర పరిధిలోని మహవాన్ వద్ద యమునా ఎక్స్ ప్రెస్ వే పై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. 40 మంది ప్రయాణికులతో బీహార్ నుంచి ఢిల్లీ వైపు వెళ్తున్న బస్సు.. కారును ఢీ కొట్టడంతో ఐదుగురు మృతి చెందారు. వీరంతా సజీవ దహనమైనట్లు సమాచారం. బస్సు కారును ఢీ కొట్టడంతో మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. బస్సులో ఉన్న ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. కాగా.. సిక్కింలోని గ్యాంగ్ టక్ లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. రాణిపోల్ ప్రాంతంలో ఒక పాల ట్యాంకర్ రోడ్డుపై నిలబడి ఉన్న జనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 150 మంది గాయపడ్డారు. వారిలో 30 మందికి తీవ్రగాయాల య్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. రాణిపూల్ లోని తాంబ్లా గేమ్ ఫెయిర్‌లో ఆదివారం రాత్రి సుమారు 7.15 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రాణిపూర్ టాటా మైదానం జనాలతో కిటకిటలాడుతుండగా.. సిక్కిం మిల్క్ యూనియన్ ట్యాంకర్ రోడ్డుపై ఉన్న నాలుగు కార్లను ఢీ కొని.. జనాలపైకి దూసుకొచ్చింది. దీంతో పలువురు ట్యాంకర్ కింద పడి నలిగిపోయారు. ముగ్గురు ఘటనా ప్రాంతంలోనే మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను రాణిపూర్ ఆస్పత్రికి తరలించారు.మరో ఘటనలో హైదరాబాద్ వాసి మృతి చెందింది. హిమాచల్ ప్రదేశ్ లోని కులూలో ఆదివారం పారా గ్లైడింగ్ చేస్తూ.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కు చెందిన నవ్య(26) మరణించింది. మనాలి సమీపంలోని దోభీ గ్రామంలో పారాగ్లైడింగ్ కు వెళ్లగా.. టేకాఫ్ అయిన కొద్దినిమిషాలకే టెన్డం ఫ్లైట్ లో ఈ దుర్ఘటన జరిగింది. పర్యాటకురాలికి అమర్చిన సేఫ్టీ బెల్ట్‌ను తనిఖీ చేయకుండానే పారాగ్లైడింగ్ కు వెళ్లడం వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పారాగ్లైడింగ్ పైలట్ ను అరెస్ట్ చేశారు.



## మోడీని కలిసిన భారతరత్న కర్పూరీ ఠాకూర్ కుటుంబం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరీ ఠాకూర్ కుటుంబా న్ని ప్రధాని మోడీ కలిశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పలు విషయాలను ప్రధాని వారితో పంచుకున్నారు. వారితో కలిసి దిగిన ఓ ఫొటోను మోడీ 'ఎక్స్' ట్విట్టర్‌లో పంచుకున్నారు. కర్పూరీ ఠాకూర్‌ను జన్ నాయక్‌గా బీహార్ ప్రజలు పిలుచుకుంటారు. 1970 నుంచి 1971 వరకు.. అటు తర్వాత 1977 నుంచి 1979 వరకు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో బీహార్ రాజకీయ ముఖ చిత్రంపై ఆయన చెరగని ముద్ర వేశారు. సమాజంలోని వెనుకబడిన మరియు అణగారిన వర్గాల అభ్యున్నతిలో కర్పూరీ ఠాకూర్ కీలక పాత్ర పోషించారని ప్రధాని మోడీ కొనియాడారు. ఆయన జీవితం తరతరాల భారతీయులకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. జనవరి 26, 2024న భారత ప్రభుత్వం కర్పూరీ ఠాకూర్‌కు మరణానంతరం దేశంలోని అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రదానం చేసింది.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
13. 02. 2024

## అక్రమాలకు పాల్పడిన కార్పొరేటర్ల ఆస్తులపై విచారణ జరిపించాలి

**వారిని పార్టీ నుంచి బహిష్కరించాలి**
**సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**



**కరీంనగర్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**
కరీంనగర్ పట్టణంలో భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన కార్పొరేటర్ల ఆస్తులపై సీబీసిఐడి చే విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన బిఆరెస్ కార్పొరేటర్లు ప్రజల సమస్యలను పక్కన పెట్టి అధికార దాహంతో అమాయక ప్రజల భూములను కబ్జాలు చేయడం, భూ తగదాల్లో చొరబడి లక్షలాది రూపాయలు ఆర్జించడం లాంటి చర్యలకు పాల్పడిన వారి అక్రమ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపి బాధిత ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ మధ్య కాలంలో ఇట్టి సంఘటన ల పైన సీపీ స్పందించిన తీరుతో బిఆరెస్ కార్పొరేటర్ల ను రిమాండ్ కు తరలించడం తో ప్రజలకు, బాధిత కుటుంబాలకు భరోసా కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి పై బి ఆర్ఎస్ పార్టీ నాయకత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటని, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంటనే స్పందించి వారిని పార్టీ నుండి బహిష్కరించాలని కోరారు. అధికారం ఉందనే అహంతో బిఆర్ఎస్ వారి అవినీతి, అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని హేద్దేవా చేశారు. మరికొంత మంది కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు భూములను కబ్జా చేసిన వారు ఉన్నారని ప్రతి ఒక్కరినీ విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో భూ ఆక్రమణలు ఆపాలని ఎంతో మంది ప్రజల జీవితాలతో ఆడుకున్న భూమాఫియా పై ఉక్కు పాదం మోపాలని అసలు దోషులను వెలికి తీయాలని పైడిపల్లి రాజు కోరారు.

## హుక్కా సెంటర్ల పై ప్రభుత్వ నిషేధం

**అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, (జనంసాక్షి ) :**
హుక్కా సెంటర్ల పై నిషేధం విధించే సవరణ బిల్లు ను శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు. బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హుక్కా సెంటర్లపై నిషేదం అవసరనీ, సిగరెట్ కంటే హుక్కా పొగ మరింత హానికరం, బొగ్గు ఉపయోగించడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది.. దీన్ని సేవించే వారి వల్ల చుట్టుపక్కల వారికి కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు.

# బీఆర్ఎస్ అంటే బందిపోటు రాష్ట్రసమితి

**కవిత, కేటీఆర్ ఏనాడైనా ఉద్యమంలో కనపడ్డారా :మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు**
**అధిష్టానం ఎంపీ టికెట్ ఎవరికిచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని పిలుపు**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):**
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా/ మండల/ బ్లాక్/ పట్టణ/నగర అధ్యక్షులతో మహిళా కాంగ్రెస్ సమిక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (ఇందిరాభవన్) లో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు హాజరై మాట్లాడుతూ... రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో పార్టీ అధిష్టానం ఎవరికీ టిక్కెట్ ఇచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, దీనికోసం గ్రామస్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయండి, ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఈ నెల చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తదని మహిళలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఇక్కడ నేను ఆశించిన స్థాయిలో మహిళా కాంగ్రెస్ పని చేయడం లేదనిపిస్తుందని కార్యవర్గ సభ్యులు ఇంకోసారి ఏదో సాకులు చెప్పి సమావేశాలకు డుమ్మా కొడితే ఊరుకునేది లేదని వారం రోజులు టైం ఇస్తున్నాను, జిల్లా/ మండల/ పట్టణ/ నగర కమిటీలను త్వరగా పూర్తి చేసి పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాల్లో మినిమం 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే విధంగా మహిళ కాంగ్రెస్ పనిచేయాలని పార్టీ కోసం పనిచేసే వారికి పెద్దపీట వేస్తామని పైరవీలు నా దగ్గర నడవవు, నోట్ల రద్దు చేసి నల్లధనం బయటకు తీసుకొస్తా అని చెప్పిన నరేంద్ర మోడీ ఒక్కొక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తా అని వేసిండా? చివరికి పసి పిల్లలు త్రాగే పాలపై కూడా జీఎస్టీ వేయడం ఎంత వరకు సబబు, బీసీలకు జరిగిన అన్యాయం విషయం లో ఎప్పుడు మాట్లాడని లిక్కర్ రాని కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని మాట్లాడుతుందని 10 సంవత్సరాల పాటు మీరు అధికారంలో ఉన్నారు అప్పుడు మీ అయ్య కెసిఆర్ ను ఎందుకు అడగలేదని, కవిత, కేటీఆర్ ఏనాడైనా ఉద్యమంలో కనబడ్డారా? లిక్కర్ దందాలో ఆధారాలతో సహా పట్టుబడ్డ కవితను కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయలేదు? బిజెపి, బీఆర్ఎస్ రెండు ఒక్కటే, కాంగ్రెస్ ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే, బిఆర్ఎస్ పార్టీ వారికి ఎందుకు ఇంత కడుపు మంట, కొంతమంది ఆటో డ్రైవర్లకు డబ్బులు ఇచ్చి పార్టీపై వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారని బిజెపి, బిఆర్ఎస్ వారు ఇన్ని రోజులు దోచుకున్న డబ్బులను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బయటకు తీస్తారని డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండని తెలిపారు. సోమవారం రోజు నుండే పార్లమెంటు స్థాయిలో మహిళా కాంగ్రెస్ నాయకులు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, రాష్ట్ర కార్యదర్శి తాటి పర్తి శోభారాణి, రాష్ట్ర కోఆర్డినేటర్ పద్మ, నాయకురాళ్లు ముద్దం లక్ష్మి, చంద్రకళ, తాటిపర్తి విజయలక్ష్మి, సరళ, నీలం పద్మ, లతోపాటు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని జిల్లా/ మండల/ బ్లాక్/ పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో కనీస వసతులు ఉండవా?

**కరెంట్ లేదు.. నీళ్లు లేవు... టాయిలెట్లు లేవు • శాత్రాజ్‌పల్లి ఆయుష్మాన్ సెంటర్‌లో సౌకర్యాలపై బండి సంజయ్ ఆగ్రహం**

**కరెంట్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని సెస్ అధికారులకు ఫోన్ • ఆసుపత్రికి ఫ్యాన్లు ఇతర సామాగ్రి సమకూరుస్తానని హామీ**




**వేములవాడ ఫిబ్రవరి 12 (జనంసాక్షి):**
ప్రజాహిత యాత్రలో భాగంగా బీజేపీ జాతీయ ప్ర ధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం వేములవాడ నియోజకవర్గంలోని శాత్రాజ్ పల్లి లోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చలించిపోయారు. అందులో కరెంట్ సౌకర్యం లేదు. టాయిలెట్లు లేవు. విటమిన్ ఏ ట్యాబ్లెట్ల కోసం అక్కడికి వచ్చిన చిన్నారులు అక్కడ నిలబడలేక అల్లాడుతుండటాన్ని చూసి వెంటనే సెస్ అధికారులకు ఫోన్ చేశారు. "శాత్రాజ్ పల్లి ఆరోగ్య కేంద్రానికి ఎందుకు కరెంట్ ఇవ్వలేదు? కారణమేంటి? కరెంట్ లేకపోతే అక్కడ వైద్యులు ఎట్లా పనిచేస్తారు?"అని ప్రశ్నించారు. కరెంట్ బిల్లుల బకాయిలుండటంతో కరెంట్ కట్ చేశారని తెలుసుకున్న సంజయ్ వెంటనే "కరెంట్ బకాయిలు ఏమైనా ఉంటే నేను చూసుకుంటా.. 24 గంటల్లో ఆరోగ్య కేంద్రానికి కరెంట్ ను పునరుద్దరించాలి. లేకుంటే నేను సెస్ ఆఫీస్ కు రావాల్సి ఉంటుం ది"అని అల్టిమేటం ఇచ్చారు. ఆసుపత్రిలో కనీసం ఫ్యాన్లు, టేబుళ్లు కూడా లేకపోవడంతో వాటిని తానే సొంతంగా సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అక్కడున్న బీజేపీ నాయకులకు టేబుళ్లు, ఫ్యాన్లు తీసుకురావాలని పురమాయిం చారు. అంతకుముం దు బండి సంజయ్ కుమార్ బాల్రాజుపల్లెలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఆ గ్రామస్తుల పిల్లలంతా ఆ స్కూల్ లోనే చదువుతు న్నారని, అందుకోసం గ్రామస్తులంతా కలిసి జీతా లిచ్చి ఇద్దరు టీచర్లను కూడా నియమించుకున్నారని తెలుసుకున్న సంజయ్ గ్రామస్తులను అభినందిం చారు. పాఠశాలలో బెంచీల కొరత ఉందని తెలుసుకున్న సంజయ్ వెంటనే తన సొంత ఖర్చుతో బెంచీలను ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు.




## టిపిటిఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (జనంసాక్షి).**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రెండవ రాష్ట్ర మహాసభలను ఖమ్మం జిల్లా కేంద్రంలోని నయాబజార్ హై స్కూల్ ప్రాంగణంలో సోమవారం ప్రారంభించారు. ఉద్యమాలకు పురిటి గడ్డ ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో 2 రోజుల పాటు నిర్వహిస్తున్న మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుండి వేలాదిగా ఉపాధ్యాయులు తరలివచ్చారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రతినిధులు అశోక్ కుమార్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా పంజాబ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జాతీయ విద్యా హక్కుల ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ జగ్ మోహన్ సింగ్ తో పాటు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, విద్యావంతుల వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రజా గాయకురాలు విమలక్క, మాజీ శాసనసభ్యుడు గుమ్మడి నరసయ్యలు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ విద్యారంగంలో జరుగుతున్న మార్పుల తోపాటు ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తున్న విద్య తదితరాంశాలపై కూలంకుషంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద ప్రజలకు అందజేస్తున్న విద్యను నాణ్యతగా గత ప్రభుత్వం వారికి అందించడానికి ప్రతి బడ్జెట్లో నిధులను కేటాయించడంలో వివక్ష చూపిస్తున్నాయని, ప్రస్తుతం ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం దానిని పెంచడంతోపాటు ఉపాధ్యాయుల సమస్యలపై కూడా దృష్టి సారించాలన్నారు. బాధ్యతలతో పాటు హక్కుల కోసం పోరాటంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పోరాట పటిమ ఎనలేనిది అని పలువురు వక్తలు పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి టిపిటిఎఫ్ ప్రతినిధులు పాతూరి మహేందర్ రెడ్డి,భూపాల్ రెడ్డి, రామనాథ్,ఉమా బాలచందర్ రాజు,పర్వతి తిరుపతి, శ్రీధర్ రామచంద్రం, దేవేందర్, హనుమాన్లు,పురుషోత్తం, రమేష్ తో పాటు 50 మందికి పైగా ఉపాధ్యాయులు తరలి వెళ్లారు.

## విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసిన జీఎం



**గోదావరిఖని, ఫిబ్రవరి 12, (జనంసాక్షి):**
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ జీఎం ఆఫీస్ బిల్డింగ్‌లోని అన్ని డిపార్ట్‌మెంట్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. డిపార్ట్ మెంట్‌లలో పని చేస్తున్న ఉద్యోగులతో స్వయంగా మాట్లాడి డిపార్ట్‌మెంట్‌లలో నిర్వహిస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ డిపార్ట్మెంట్‌లలో విధులు సక్రమంగా నిర్వహించాలని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డిపార్ట్‌మెంట్‌లలో పనులను పెండింగ్ లేకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు. సరైన సమయంలో వారికి కేటాయించిన పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతిఒక్కరు క్రమశిక్షణ, అకింతభావంతో పనిచేయాలని, అందరు కలిసి సమిష్టిగా విధులు నిర్వహించినట్టయితే కంపెనీ నిర్ధేశించిన లక్ష్యసాధనలో భాగస్వాములు కావాలన్నారు. భూగర్భ, ఉపరితల గనులతో పాటు డిపార్ట్ మెంట్‌లు కుడా సమిష్టిగా పనిచేసినట్టయితే నిర్ధేశించిన లక్ష్యాలను సులువుగా సాధించుకోగలమని అన్నారు. గత వారం రోజులుగా అన్ని గనులలో 'మల్టిడిపార్ట్ మెంటల్' సమావేశం నిర్వహించు కోవటం జరిగిందని దీని ద్వారా మన సంస్థ, మన గని, మన బాధ్యతలను ప్రతి ఒక్క ఉద్యోగికి అర్థమయ్యే విధంగా ప్రొజెక్టర్ ద్వారా వివరించామని, అదే విధంగా మన డిపార్ట్మెంట్‌లలో కుడా సమిష్టిగా విదులను కచ్చితత్వంతో నిర్వహించు కోవాలని సూచించారు. జీఎంతో పాటు అధికారులు ఏజీఎం (పర్సనల్)లక్ష్మినారాయణ, ఏజీఎం(ఐఈడి) ఆంజనేయులు,ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ పి.ఓ. బంగారు సారంగపాణి ఉన్నారు.

## గాజా సరిహద్దులో ఇజ్రాయెల్ వైమానిక దాడి

నుంచి కిడ్నాప్ చేశారని సైన్యం ప్రకటించింది. ప్రస్తుతం వారిద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని సైన్యం చెప్పుకొచ్చింది. అయితే, గాజాలో దాడుల తరువాత సుమారు 1.4 మిలియన్ల మంది రఫాలో నివసిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న తమ ప్రాంతంలోని అమాయక ప్రజలను ఇజ్రాయెల్ చంపేస్తుందని హమాస్ ఆరోపించింది. పాలస్తీనియన్లను చంపేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఇక, రాఫాకు ప్రజలు సురక్షితంగా చేరుకునేలా జాగ్రత్త తీసుకుంటానని ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు హామీ ఇచ్చారు. గాజా ప్రజలు ఈజిప్టుకు వెళ్లే విషయంలో కూడా ఉద్రిక్తత నెలకొంది. పాలస్తీనియన్లు తమ దేశంలోకి ప్రవేశించడం ఈజిప్టుకు ఇష్టం లేదు అని వెల్లడించింది.

## బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషన్‌గా మారింది

రాహుల్‌కు చెందిన రెండంతస్తుల భవనాన్ని కూలగొట్టారు. ఈ చర్యలపై రాహుల్ భార్య రాధ కోర్టును ఆశ్రయించింది. ఈ భవనంపై చర్య తీసుకొనే సమయంలో ప్రస్తుత యజమానులకు కాకుండా గత యజమానులకే నోటీసులిచ్చారని ఆమె ఆరోపించారు. తమ గృహం అక్రమ నిర్మాణం కాదని ఆమె వాదించారు. ఆ ఇల్లు హౌసింగ్ బోర్డులో నమోదైందని.. బ్యాంకు లోన్ కూడా పొందామన్నారు. ఈ కేసుపై విచారణ అనంతరం జస్టిస్ వివేక్ రుషియా తీర్పు వెలువరించారు. ఇంటిని కూల్చివేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. రూల్స్‌కు విరుద్ధంగా ఇళ్లను కూల్చడం, అనంతరం వాటిని పేపర్‌లో పబ్లిష్ చేయించుకోవడం ఫ్యాషన్‌గా మారిందని జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఇంటిని కూల్చే బదులు రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహజ న్యాయ సూత్రాన్ని పాటించకుండానే కూల్చివేతలకు పాల్పడ్డారని ఉజ్జయిని అధికారులపై జస్టిస్ వివేక్ రుషియా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధకు రూ.లక్ష, ఆమె అత్త విమలా గుర్జర్‌కు మరో రూ.లక్ష పరిహారం కింద ఇవ్వాలని జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే న్యాయమూర్తి తీర్పుపై బాధిత మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీలు చేస్తామని చెప్పారు.

## ఉద్యోగ అభ్యర్థులకు వయోపరిమితి పెంపు

జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే పూర్తి చేయగా.. సుప్రీంకోర్టులో కేసు కొంత వరకు అడ్డంకిగా మారింది. దీంతో తాజాగా ఆ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకునేందుకు సిద్ధమవ్వడంతో.. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియరైంది. పేపర్ లీకేజీతో మొదటి సారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దవ్వగా.. రెండోసారి నిర్వహించిన ప్రిలిమినరీకి అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో అక్రమాలకు అవకాశం ఉండటంతో పాటు ఓఎంఆర్ షీట్ల సంఖ్యలోనూ తేడాలున్నాయని అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆ పరీక్షను రద్దుచేయగా.. గత ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్‌కు వెళ్లింది. తాజాగా ప్రభుత్వం ఈ కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకుంది. అప్పట్లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం 503 పోస్టులతో.. మరో 60 పోస్టులను కలిపి మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంలో ఆ అప్పీల్ అడ్డంకిగా మారింది. దీంతో ఈ నెల 19న ఇదే అంశంపై సుప్రీంకోర్టులో అప్పీల్‌పై విచారణ జరగనుంది. కొత్త సర్కారు ఇప్పటికే ఆ అప్పీల్‌ను విత్‌డ్రా చేసుకుంటామని పేర్కొంటూ పిటిషన్ వేసింది. ఈనెల 19న పిటిషన్ విత్‌డ్రాకు కోర్టు అంగీకరిస్తే.. ఆ వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# టీఎన్జీఓ సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం హామీ

**ఉద్యోగులకు సంఘం అధ్వర్యంలో డైరీలు అందజేత**



**కరీంనగర్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరింపబడిన టీఎన్జీవోల సంఘం 2024 డైరీని వివిధ డిపార్మెంట్ల ఉద్యోగులకు ఇచ్చే ప్రక్రియలో భాగంగా సోమవారం రోజు స్థానిక కరీంనగర్ లోని మున్సిపాలిటీలో, ఎస్సార్ డిగ్రీ కళాశాలలో కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు 2024 డైరీని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్నటువంటి ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం, నూతనంగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగులతో అదేవిధంగా రీడిప్లయ్మెంట్ ద్వారా వచ్చిన విఆర్వోలతో పరిచయ కార్యక్రమం జరిగిందని ఈ సందర్భంగా వారికి ఉన్నటువంటి సమస్యల మీద చర్చించి అట్టి సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించే విధంగా తమ శాయశక్తుల ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఉద్యోగులు, నాయకులు టీఎన్జీవోల సంఘ నాయకులకు శాలువాల తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, అర్బన్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ , ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్జీవోల సంఘం అధ్యక్షులు నాగరాజు, నాయకులు ఖలీల్, సురేందర్ రెడ్డి, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి నరసింహ రెడ్డి, ఉద్యోగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రాజన్నను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**వేములవాడ ఫిబ్రవరి 12 (జనంసాక్షి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు స్వస్తి చెప్పుకుంటూ ఆహ్వానం పలికారు. అనంతరంస్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడెమొక్కు చెల్లించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు చైర్మన్ కుటుంబ సభ్యులకు వేదోక్త ఆశీర్వచనము చేసిన అనంతరం ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదము అందజేసారు. ఆయన వెంట ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ , ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, వరి నర్సయ్య శరత్ కుమార్ లు ఉన్నారు.

## మంత్రి ఉత్తమ్‌వి అబద్ధాలు

బీఆర్ఎస్ పార్టీ సాధించిన ఘనవిజయమని చెప్పారు. ఈ బిల్లుకు తాము సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్టు చెప్పారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎన్నడూ ప్రాజెక్టులను అప్పగించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంతకాలు చేసి వచ్చిందని చెప్పారు. కృష్ణా జలాలు వాస్తవాలు అనే పుస్తకంలో అన్నీ అవాస్తవాలే రాశారని, అందులోనే సమాధానాలున్నాయన్నారు. ఇరిగేషన్ సెక్రరీ రాహుల్ బొజ్జా రాసిన లేఖలను కోట్ చేస్తూ చదివి వినిపించే ప్రయత్నం చేశారు. నీటి వాటాల పంపకాలపై కేంద్రానికి ఇప్పటి వరకు 27 లేఖలు రాసినట్టు హరీశ్ రావు చెప్పారు. ఏక పక్షంగా అవకాశం ఇవ్వడం బాధాకరం. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించబోమని తీర్మానించడం బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం, నల్లగొండలో సభ పెట్టినం కనుకనే తీర్మానం పెట్టారని మేం భావిస్తున్నం..రాహుల్ గాంధీని కూడా అమేథీలో చెప్పుతో కొట్టినట్టే మరి.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన మాటలను రికార్డులను తొలగించాలి.. రికార్డుల నుంచి తొలగించాలి. అలాంటి పదాలు అసెంబ్లీలో మాట్లాడకూడదు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలేదు..ఇప్పుడు మీరు సంతకం పెట్టి వచ్చిండ్రు..తీర్మానం గురించి మాట్లాడే ముందు. ప్రాజెక్టులు అప్పగించ బోమనే విషయాన్ని తీర్మానం చేయడం శుభపరిణామం..కృష్ణ వాస్తవాలు అనే పుస్తకంలో అన్నీ అవాస్తవాలే చెప్పారన్నారు. ప్రస్తుత ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా లెటర్ లోని అంశాలను హరీశ్ రావు ఎత్తి చూపారు. నీటి వాటాల పంపకాలపై కేంద్రానికి 27 ఉత్తరాలు రాశాం.. 512-299 టీఎంసీలకు ఒప్పుకున్నారు.. ఫిఫ్టీ.. ఫిఫ్టీ.. అని ఎట్ల అంటరు.. ఇది గత సంవత్సరం అడిగిండ్రు. అని హరీష్ రావు అన్నారు.




## అవయవదానానికి ముందుకు రావాలి

**సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల పిలుపు..**

**గోదావరిఖని(జనంసాక్షి):** అపోహలువీడి నేత్ర, అవయవ, దేహదానాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి,రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయకాలనీలో సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ దేహదానం ఆవశ్యకతపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేత్ర, అవయవ,దేహదానాలపై సదాశయ ఫౌండేషన్ విస్తృతంగా అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రజల్లో మంచి స్పందన వస్తున్నప్పటికి,ఇంకా ఎక్కువగా అవగాహన రావాల్సిన అవసరం ఉందన్నారు. మనం మరణించినా నేత్రదానంతో ఈలోకాన్ని మళ్ళీ చూసే అవకాశం దక్కుతుందని,ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చన్నారు. అమ్మ జన్మనిస్తే, అవయవ దాత పునర్జన్మ ఇస్తాడన్నారు. దేహదానం చేసి వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడాలని కోరారు. ఈ సదస్సుకు హాజరైన పలువురు అప్పటికప్పుడు స్పందించి నేత్ర దానం చేయడానికి ముందుకు వస్తున్నట్లు ప్రకటించారు. వారందరితో ప్రతిజ్ఞ చేయించి, వారికి సుదాశయ డోనర్ కార్డులను అందజేదారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ఏఎస్ఐ శారదా, సతీష్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్ తోపాటు పలు సంస్థల ప్రతినిధులు స్వప్న, దీప్తి, రిషిత, తాటిపాముల రమేష్, కన్నం తిరుపతి, ఈగ చంద్రయ్య, మల్లేశ్వరి, కొలిపాక నగేష్, బండి శ్రీనివాస్, తాటికొండ శంకర్ పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలి

**సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి..**
**గోదావరిఖని, ఫిబ్రవరి 12, (జనంసాక్షి):**
బొగ్గు గని కార్మికుల భవిష్యనిధి (సీఎంపీఎఫ్) కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలని బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో సీఎంపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం రాంచీలో మహా ధర్న నిర్వహించారు. అనంతరం కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతు సీఎంపీఎఫ్‌లో జరిగిన రూ.900 కోట్ల కుంభకోణం గురించి సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) ఆధ్వర్యంలో ఝార్కండ్‌లోని రాంచీ సీఎంపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించామన్నారు. బొగ్గు గని కార్మికుల భవిష్యనిధి భద్రంగా ఉంచడానికి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పరిశ్రమలలో భవిష్యనిధిని దేశంలో ప్రతి కార్మికునికి భరోసాగా ఉండే భవిష్యనిధిపై కుంభకోణాలకు పాల్పడిన అధికారుల చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని లక్ష్మారెడ్డి తెలిపారని బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు.




## నిత్యావసర సరుకులు పంపిణీ..

**రామగుండం, ఫిబ్రవరి 12, (జనంసాక్షి):**
గంగారపుతిరుపతి -కావ్య దంపతుల పెళ్లిరోజును సేవా కార్యక్రమముగా మలచిన సోదరి స్రవంతి-స్వామి దంపతులు అంతర్గాం మండలం మురుమూరు గ్రామానికి చెందిన నిరుపేద పారుపెల్లి లక్ష్మణ్-కావ్య కుటుంబానికి 25కిలోల బియ్యం నూనె ప్యాకెట్లు పప్పులు అందించి సహాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి జూల లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ పోలీసు తెలంగాణ ఉద్యమకారుడు దళిత రత్న దేవి లక్ష్మీ నరసయ్య,పెసరు శంకర్, యాదన్న రాజు, పెసర సురేష్, గాలంకి ప్రసాద్, దుంపటి ప్రభాకర్ ఉన్నారు. పెళ్లి రోజు జరుపుకుంటున్న గంగారపు తిరుపతి కావ్యాలకు శుభాకాంక్షలు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాన్ని చేసిన సోదరి స్రవంతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఒలింపిక్ కల నెరవేరకుండానే..

## రోడ్డు ప్రమాదంలో మారథాన్ అథ్లెట్ కెల్విన్ కిప్టుమ్ మృతి!



అథ్లెటిక్స్ ప్రపంచంలో విషాదం నెలకొంది. కెన్యాకు చెందిన మారథాన్ స్టార్ అథ్లెట్ కెల్విన్ కిప్టుమ్ ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడితో పాటు కోచ్ గెర్వైస్ హకిజిమానా కూడా మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరొక మహిళకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. అతి వేగం కారణంగానే కిప్టుమ్ కారు అదుపు తప్పి బోల్తా కొట్టిందని అధికారులు తెలిపారు. ఎంతో భవిష్యత్ ఉన్న కిప్టుమ్.. 24 ఏళ్లకే మరణించడంతో అథ్లెటిక్స్ ప్రపంచం శోకసంద్రంలో మునిగింది.కెన్యాలోని కప్తగట్ నుంచి ఎల్డోరెట్‌కు కెల్విన్ కిప్టుమ్ కారులో బయల్దేరాడు. అతడితో పాటు కోచ్ గెర్వైస్ హకిజిమానా, ఓ మహిళ కారులో ఉన్నారు. అతి వేగం కారణంగా కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో కిప్టుమ్, హకిజిమానా అక్కడిక్కడే మృతి చెందారు. మహిళకు తీవ్ర గాయాలు కాగా.. ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో కిప్టుమ్ కారు డ్రైవింగ్ చేస్తున్నాడని, అతి వేగమే ఈ ప్రమాదానికి కారణం అని పోలీస్ కమాండర్ పీటర్ ములింగే తెలిపారు.2023 అక్టోబర్‌లో మారథాన్‌లో కెల్విన్ కిప్టుమ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. షికాగోలో జరిగిన పోటీల్లో 2 గంటల 35 సెకన్లతో వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. కెన్యాకే చెందిన ఎలియడ్ కిప్చోగే పేరిట ఉన్న రికార్డును 34 సెకన్ల ముందే (2 గంటల 1 నిమిషం 9 సెకండ్స్) అధిగమించాడు. 24 ఏళ్ల కిప్టుమ్ తన మూడో పోటీలోనే ఈ ఘనత సాధించడం విశేషం. 2 గంటల లోపే మారథాన్‌ను పూర్తిచేయడం, పారిస్ ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయడం వంటి కలలు కన్నాడు. కానీ ఇంతలోనే కిప్టుమ్‌ను మృత్యువు వెంటాడింది.

# విరాట్ కోహ్లీ ఆడకపోవడం సిగ్గుచేటు


## ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ కీలక వ్యాఖ్యలు



టీమిండియా వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లోని మొత్తం ఐదు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఇప్పుడు అతను ఏ మ్యాచ్‌లోనూ ఆడడు. దీనిపై ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ స్పందించాడు. విరాట్ కోహ్లీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడకపోవడం సిరీస్‌కు చాలా బ్యాడ్ న్యూస్ అని చెప్పుకొచ్చాడు. అతని గైర్హాజరీలో కొంత మంది భారత బ్యాట్స్‌మెన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది.ఇంగ్లండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో మిగిలిన మూడు మ్యాచ్‌లకు భారత జట్టును ప్రకటించారు. విరాట్ కోహ్లీ ఈ మూడు మ్యాచ్‌ల్లో కూడా ఆడకపోవడంతో అతనికి జట్టులో చోటు దక్కలేదు. తొలి రెండు మ్యాచ్‌లకు దూరమైన అతను ఇప్పుడు మొత్తం సిరీస్‌కు దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాల వల్ల కోహ్లీ ఈ మ్యాచ్‌ల్లో ఆడడం లేదు.స్టువర్ట్ బ్రాడ్, మాట్లాడుతూ, విరాట్ కోహ్లీ భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఆడకపోవడంపై స్పందించాడు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఆడకపోవడం చాలా అవమానకరం. కానీ, చివరి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. విరాట్ కోహ్లీ చాలా నాణ్యమైన ఆటగాడు. అతనిలోని అభిరుచి, ఫైర్ చూడదగినది. అయినప్పటికీ, వ్యక్తిగత విషయాలకు ఎల్లప్పుడూ గొప్ప ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. కాబట్టి, భారత జట్టు నుంచి ఎవరైనా ముందుకు వచ్చి ఆ బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని తెలిపాడు.కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా ఇంగ్లండ్‌తో జరిగిన మిగిలిన మూడు టెస్ట్ మ్యాచ్‌లకు తిరిగి వచ్చారు. కానీ, ఈ ఆటగాళ్లు పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించినప్పుడే వారు ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చబడతారు. ప్రస్తుతం ఇరు జట్ల మధ్య టెస్టు సిరీస్ 1-1తో సమమైంది. మూడో టెస్టు ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో జరగనుంది.

# మాటలకందని విషాదం..

- మైదానంలో పిడుగుపాటు
- మృతిచెందిన ఫుట్‌బాలర్!



ఆట ఏదైనా సరే అప్పుడప్పుడు మైదానంలో చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతుండడం చూసుంటాం. కానీ, ఇది మాత్రం కనీవినీ ఎరుగని విషాదం. మైదానంలో పిడుగు పడి ఓ ఫుట్‌బాలర్ ప్రాణాలు కోల్పోయాడు. హృదయ విదారకమైన ఈ సంఘటన ఇండోనేషియాలో జరిగింది. స్టేడియంలో ఓ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా ఒక ఆటగాడిపై పిడుగు పడింది.

ఇండోనేషియాలో కనీవినీ ఎరుగని విషాదం చోటు చేసుకుంది. మైదానంలో ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతుండగా పిడుగుపాటుకు గురై ఓ క్రీడాకారుడు మృతి చెందాడు. వెస్ట్ జావాలోని బాండుంగ్‌లోని సిలివాంగి స్టేడియంలో ఈ విదారకమైన సంఘటన జరిగింది. ఆదివారం (ఫిబ్రవరి 11) మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబందించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇది చూసిన అందరూ కన్నీటిపర్యంతం అవుతున్నారు. వివరాల ప్రకారం.. ఎఫ్‌బీఐ సబంగ్, బాండుంగ్ ఫుట్‌బాల్ క్లబ్ జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. గోల్ కొట్టేందుకు ఇరు జట్ల ఆటగాళ్లు పోటాపోటీగా తలపడుతున్నారు. ఈ సమయంలో మైదానంలో ఉన్న సబంగ్ ఆటగాడిపై పిడుగు పడింది. వెంటనే అతడు మైదానంలో కుప్పకూలిపోయాడు. ఈ ఊహించని సంఘటనతో మైదానంలో ఉన్న ఇతర ఆటగాళ్లు షాక్‌కు గురయ్యారు. ఓ ప్లేయర్ అతడి వద్దకు వెళ్లి పరిశీలించి.. మైదానంలోకి వారాలని సిబ్బందికి సైగలు చేశాడు. వెంటనే స్టేడియంలోని సిబ్బంది అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆ ఫుట్‌బాలర్ ప్రాణాలు విడిచినట్టు డాక్టర్లు చెప్పారు. సంఘటన జరిగిన తర్వాత ఆ ఫుట్‌బాలర్ ఊపిరి పీల్చుకుంటున్నాడని, ఆసుపత్రికి తరలించే సమయంలో మరణించాడని ఇండోనేషియా మీడియా పేర్కొంది. ఈ ఘటన అతడి సహచరులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఫుట్‌బాల్ అభిమానులు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. చనిపోయిన వ్యక్తి వయసు 34 ఏళ్లు అని తెలుస్తోంది.

# మూడో టెస్టుకు కేఎల్ రాహుల్ దూరం

- గాయంతో బాధపడుతున్న కేఎల్ రాహుల్
- ఇంకా ఫిట్ నెస్ సాధించని వైనం
- ఫిబ్రవరి 15 నుంచి ఇంగ్లండ్ తో మూడో టెస్టు
- మూడో టెస్టుకు రాహుల్ స్థానంలో దేవదత్ పడిక్కల్



టీమిండియా సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడు తుండగా, ఏ టెస్టుకు ఎవరు జట్టులో ఉంటారో, ఎవరు దూరమ వుతారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వ్యక్తిగత కారణాలతో స్టార్ బ్యాట్స్ మన్ విరాట్ కోహ్లీ దాదాపు సిరీస్ మొత్తానికి దూరం కాగా, శ్రేయాస్ అయ్యర్ మిగిలిన మూడు టెస్టులకు దూరమయ్యాడు.

ఫిబ్రవరి 15 నుంచి టీమిండియా-ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు జరగనుండగా, మరో కీలక బ్యాట్స్ మన్ కేఎల్ రాహుల్ కూడా ఈ టెస్టులో ఆడడంలేదు. కేఎల్ రాహుల్ 90 శాతం ఫిట్ నెస్ మాత్రమే సాధించాడని, సంపూర్ణంగా ఫిట్ గా ఉంటేనే, సిరీస్ లోని మిగిలిన టెస్టుల్లో ఆడేది, లేనిది నిర్ణయిస్తామని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్నాడని వెల్లడించింది.

కాగా, మూడో టెస్టు కోసం కేఎల్ రాహుల్ స్థానంలో కర్ణాటక బ్యాట్స్ మన్ దేవదత్ పడిక్కల్ ను ఎంపిక చేసినట్టు బోర్డు వివరించింది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ లో తొలి టెస్టు మాత్రమే ఆడిన కేఎల్ రాహుల్ గాయంతో రెండో టెస్టుకు దూరమయ్యాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతడు కోలుకోవడానికి మరికొంత సమయం ఇవ్వాలని బోర్డు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

**ఇంగ్లండ్ తో మూడో టెస్టుకు టీమిండియా ఇదే...**

రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్ మాన్ గిల్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), కేఎస్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్, దేవదత్ పడిక్కల్.

# రాజ్‌కోట్ టెస్టులో భరత్‌పై వేటు..

ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ పేలవ ఫామ్‌తో నిరాశపరుస్తున్నాడు. రిషభ్ పంత్‌లోటును భర్తీ చేయలేక విమర్శల పాలవుతున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో భారీ స్కోర్ చేయని భరత్.. సొంత గడ్డపై కూడా తేలిపోతున్నాడు. దాంతో, అతడిపై వేటు వేసేందుకు సిద్ధమవుతోంది. సిరీస్‌లో కీలకమైన రాజ్‌కోట్ టెస్టులో భరత్ స్థానంలో యంగ్‌స్టర్ ధ్రువ్ జురెల్‌ను ఆడిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ లయన్స్‌పై 116 పరుగులతో చెలరేగిన భరత్.. సీనియర్ జట్టుపై మాత్రం చతికిలపడుతున్నాడు. అదే ధ్రువ్ జురెల్ మాత్రం పరుగులు వరద పారిస్తున్నాడు. నిరుడు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 15 మ్యాచుల్లో 790 రన్స్ కొట్టాడు. దాంతో, మూడో టెస్టులో జురెల్‌కు చాన్స్ ఇవ్వాలని కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్‌లు భావిస్తున్నారని సమాచారం. ఫిబ్రవరి 15న రాజ్‌కోట్‌లో మూడో టెస్టు జరుగనుంది. చెరి రెండు టెస్టులు నెగ్గిన భారత్, ఇంగ్లండ్‌లు ఈ మ్యాచ్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనున్నాయి. ధ్రువ్ జురెల్, శ్రీకర్ భరత్ రెగ్యులర్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ గాయపడడంతో భరత్‌కు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడే చాన్స్ వచ్చింది.

# ఇలాంటి బౌలర్ ఉంటే ప్రతి బంతికీ వికెట్టే!

- పాములా మెలికలు తిరుగుతూ వచ్చి బంతిని వేసిన బౌలర్
- భారీగా స్పిన్నయిన బంతి... క్లీన్ బౌల్డ్ అయిన బ్యాట్స్ మన్

సోషల్ మీడియాలో ఇప్పుడో వీడియో వైరల్ అవుతోంది. కువైట్ క్రికెట్ పోటీల సందర్భంగా ఏమాత్రం నమ్మశక్యం కాని ఘటన చోటుచేసుకుంది. ఓ స్పిన్ బౌలర్ పాములా మెలికలు తిరుగుతూ విసిరిన బంతి... పిచ్‌పై పడిన తర్వాత అంతకంటే ఎక్కువ స్పిన్ తిరిగి వికెట్లను తాకింది. ఆ బంతికి తాను బౌల్డ్ అవుతానని ఏమాత్రం ఊహించలేని ప్రత్యర్థి జట్టు బ్యాట్స్ మన్ తీవ్ర నిరాశతో క్రీజును వదలి వెళ్లిపోవడం వీడియోలో చూడొచ్చు. ఎక్స్‌లో ఈ వీడియోపై కామెంట్లు మామూలుగా లేవు. ఈ వీడియో చూసిన ప్రతి ఒక్కరూ విస్మయానికి గురవుతున్నారు. ఓ స్పిన్నర్ ఈ స్థాయిలో బంతిని టర్న్ చేయడం అద్భుతం అని కొనియాడుతున్నారు. ముత్తయ్య మురళీధరన్ వంటి స్పిన్ దిగ్గజం కూడా ఈ వీడియో చూస్తే ఆశ్చర్యపోతాడని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

# షాడో ఇమేజ్ కాదు..దమ్ముంటే నేరుగా రాయండి

## విమర్శకులకు హరీష్ శంకర్ సవాల్



షాడో ఇమేజ్ పెట్టి కాదు.. దమ్ముంటే నా ఫొటో వేసి.. నిర్మాత ఇంట్లో మద్యం తాగాడని రాయ్.. అంటూ బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఫైర్ అయ్యారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 'ఈగల్' మూవీ సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరీష్ శంకర్ అతిథిగా హాజరయ్యారు. 'ఈగల్' సినిమాపై వస్తున్న ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ.. తనపై లేనిపోని వార్తలు రాస్తున్న వారిపై ఆయన ఫైర్ అయ్యారు. మేము ఏ పొలిటికల్ అజెండా లేకుండా సినిమాలు తీయాలి. సినిమా అంటే ఒకటి కళాత్మకం.. రెండోది వ్యాపారం. నా సినిమా అన్ని పార్టీల వాళ్లు చూడాలని కోరుకుంటా. ఒక వర్గాన్ని దూరం చేసుకోవాలనే ఆలోచన నాకు ఎందుకు ఉంటుంది. పవన్ కళ్యాణ్ గారు కూడా నా గురించి చెప్పారు. 'మీరు సినిమా డైరెక్టర్. జనసేనకు సంబంధించి కానీ, వేరే ఇతరత్రా విషయాలలో కానీ మీరు రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదు'ని స్ట్రిక్ట్‌గా చెప్పారు. మేము ఏ సినిమా చేస్తున్నా.. హౌస్‌ఫుల్ అవ్వాలని అనుకుంటాం. మాకు ఎటువంటి అజెండాలు ఉండవు. కార్తిక్ రెండో సినిమా చేసుకుంటున్నాడు. మేము ఉన్నాం కదా.. మా మీద సెటైర్లు వేసుకోండి. మేము రెడీ. అతనిపై సెటైర్లు ఆపండి. ఒక చిన్న లైన్ మిస్ అవుతున్నాం. క్రిటిసిజమ్‌కి, ట్రోలింగ్‌కు తేడా తెలియకుండా పోతుంది. విమర్శ వేరు.. ఎద్దేవా, ఎగతాళి వేరు. ఎవరో సోషల్ మీడియాలో ట్రోల్ చేశారంటే అర్థం ఉంది. మన రివ్యూస్ కూడా ట్రోల్ చేసే విధంగా ఉన్నందుకు బాధేస్తుంది. నాలుగు సంవత్సరాల నుండి సినిమా లేదు.. నిర్మాత ఇంట్లో కూర్చుని తెల్ల వార్లు మద్యం తాగాడు ఓ డైరెక్టర్.. ఇతను పవన్ కళ్యాణ్‌తో బ్లాక్ బస్టర్ కొట్టాడు అంటే.. ఇంకెవరు? మొత్తం రాసే ధైర్యం ఉండదు.. ఒక షాడో ఇమేజ్ పెడతారు. రా.. దమ్ముంటే నా ఫొటో వేసి.. హరీష్ శంకర్ తెల్లవార్లు తాగాడు అని రాయ్. నీ కౌంటర్‌కి నేను కౌంటర్ వేస్తాను. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటకు ముందు గ్యాప్ వచ్చింది అంటుంటాడు. నేనిప్పుడు రెండు సినిమాలు చేస్తున్నా. 'ఉస్తాద్ భగత్ సింగ్', 'మిస్టర్ బచ్చన్'. అతి త్వరలో పెద్ద హీరోలతో మరో రెండు సినిమాలు ప్రకటించబోతున్నా. ఇదేమన్నా ప్రొగ్రెస్ రిపోర్టా? మా నాన్నలాగా ఫీజ్ కట్టావా.. నేను ఏం చేస్తున్నానో నీకు చూపించడానికి?. నాలుగు కాకపోతే ఐదేళ్లు కుదరదు. నీకు ప్రాబ్లమ్ ఏంటి? నీ ఇంటికి వచ్చి ఏమైనా అడుగుతున్నానా? నా రెంట్ కట్టండని. ట్రోలింగ్ మాకేం కొత్తకాదు. మేము సినిమా రంగంలోకి అడుగుపెట్టేటప్పుడే.. మా అమ్మానాన్నలే మాపై మొదట ట్రోల్ చేశా రు. సినిమా పుట్టాకే వెబ్‌సైట్స్ పుట్టాయ్. వెబ్‌సైట్స్ పుట్టాక సినిమా పుట్టలేదు. అన్నిటికి తెగించి.. ఎన్నో సౌకర్యాలు, సుఖాలు త్యజించి ఇక్కడకొచ్చి నిలబడ్డాం. అందరినీ అనడం లేదు. మళ్లీ అందరూ భుజాలు తడుముకోకండి. అని హరీష్ శంకర్ సీరియస్ అయ్యారు.

సినిమా




# విశ్వంభర కోసం రామోజీలో సెట్

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను వేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సెట్‌లో మెగాస్టార్‌తో పాటు విలన్స్‌పై భారీ యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నట్లు టాక్. అయితే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి గెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని యాక్షన్ విజువల్స్‌గా కూడా గూస్ బంప్స్ తెప్పిస్తాయని తెలుస్తుంది. ఇక ఇదే గనుక నిజం అయితే మెగా ఫ్యాన్స్‌కు చాలా రోజుల తర్వాత ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


# మహేశ్ సరసన ఇండోనేషియా బ్యూటీ

మహేష్‌బాబు, ఎస్ఎస్.రాజమౌళి కాంబోలో 'ఎస్ఎస్ఎంబీ 29' సినిమా ప్రకటించినప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ఇంకా ప్రారంభం కాలేదు కానీ సినిమాపై రకరకాల వార్తలు పుట్టుకొస్తున్నాయి. సినిమా కథ నుంచి నటీనటుల వరకూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. తాజాగా మరో వార్త నెట్టింట షికారు చేస్తోంది. ఈ చిత్రం హీరోయిన్ ఎవరనే అంశం ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. పాన్ వరల్డ్ స్థాయిలో ఈ సినిమాని తెరకెక్కించనున్న రాజమౌళి.. దానికి తగ్గట్లు విదేశీ నటులనూ ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారని టాక్. ఈ మేరకు ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయనే వార్త వైరల్ అవుతోంది. చెల్సియా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాజమౌళిని ఫాలో అవుతుండడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. ఇంతకుముందు బాలీవుడ్ హీరోయిన్ ఒకరు మహేశ్ సరసన నటించే ఛాన్స్ ఉందంటూ గాసిప్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియాలంటే జక్కన్న నోరు విప్పాల్సిందే! ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి చివర్లో లేదా ఏప్రిల్‌లో ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని తెలుస్తోంది. చెల్సియా గురించి చెప్పాలంటే ఆమె జకార్తాలో చదువు పూర్తి చేసి 2013లో హాలీవుడ్ ఫిల్మ్ 'రిన్'తో వెండితెరకు పరిచయం అయింది. తర్వాత 'స్ట్రీట్ సొసైటీ', 'హెడ్‌షాట్', 'మే ది డెవిల్ టేక్ యు' తదితర సినిమాలతో మంచి గుర్తింపు పొందింది. మరోవైపు, మార్వెల్ సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం క్రిస్ హెమ్స్‌వర్త్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించనున్నారని కథనాలు వస్తున్నాయి. వీటిలో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వెలువడాల్సిందే.



# షీనాబోరా హత్య కేసు

## నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ



2015లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసుపై డాక్యుమెంటరీ తీస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఇంద్రాణీ ముఖర్జియా స్టోరీ: బరీడ్ ట్రూత్' అనే పేరుతో ఈ డాక్యుమెంటరీ రానుండగా.. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రీసెంట్‌గా విడుదల చేసింది చిత్రబృందం. ఇక ఫస్ట్ లుక్‌తోనే ఈ డాక్యుమెంటరీకి ఫుల్ పాపులారిటీ రాగా తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 2015లో షీనాబోరా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కన్నతల్లే కూతుర్ని చంపేసిన వైనం అందర్నీ విస్మయానికి గురి చేసింది. ఏప్రిల్, 2012 సంవత్సరంలో 24 ఏళ్ల షీనా బోరాను తల్లి ఇంద్రాణి ముఖర్జీ, ఆమె అప్పటి డ్రైవర్ శ్యాంవర్ రాయ్, ఆమె మాజీ భర్త సంజీవ్ ఖన్నాలతో కలిసి కారులో గొంతుకోసి చంపారు. ఆ తర్వాత రాయ్‌గఢ్ జిల్లాలోని అడవిలో ఆమె మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఇంద్రాణి ముఖర్జీ గత ఆరున్నర సంవత్సరాలుగా జైలులో ఉండి మే 2022 లో జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఇంద్రాణి ముఖర్జీ జీవితం ఆధారంగా ఈ డాక్యుమెంటరీ రానున్నట్లు తెలుస్తుంది.



# తీపి కబురు

# మళ్లీ మేకప్ వేసుకోనున్న సమంత

మయోసైటిస్ అనారోగ్య కారణంతో సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన అగ్ర కథానాయిక సమంత మళ్లీ చురకుగా నటనకు రాబోతోంది . తను అంగీకరించిన చిత్రాలు, సిరీస్‌లు పూర్తి చేసి ప్రస్తుతం రెస్ట్‌లో ఉంది. ఈ గ్యాప్‌లో విదేశాల్లో చికిత్స పొందింది సామ్. తాజాగా సమంత నుంచి అభిమానులకు తీపి కబురు అందింది. సమంత బ్యాక్ టు వర్క్ అని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. త్వరలో మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు అభిమానులకు తీపి కబురు వినిపించింది. గతేడాది 'శాకుంతలం', 'ఖుషి' చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన సమంత 'సిటాడెల్' చిత్రీకరణ తర్వాత సినిమాల నుంచి విరామం తీసుకుంది. తాజాగా సినిమా చిత్రీకరణను మొదలు పెడుతున్నట్లు తెలుపుతూ ఇన్స్టా వేదికగా ఓ 'ఇప్పటికే చాలా మంది ఎప్పుడు షూటింగ్ సెట్‌లో కనిపిస్తారని అడుగుతున్నారు. ఇప్పుడు ఆ టైమ్ రానే వచ్చింది. 'నేను త్వరలో మళ్లీ నా పనిని ప్రారంభించబోతున్నాను. కొన్ని రోజులుగా నేను ఒక నిరుద్యోగిగా ఖాళీగా ఉన్నాను. ఇటీవల నేనునా స్నేహితులు కలిసి హెల్త్ పాడ్‌కాస్ట్‌పై ఓ కార్యక్రమం చేశాం. త్వరలో దాన్ని విడుదల చేస్తాం' అని చెప్పారు సమంత. అయితే సమంత తదుపరి చిత్రాలు ఏంటనే విషయంపై ఎలాంటి క్లారిటీ లేదు. తను నటించిన సిటాడెల్ సిరీస్ విడుదలకు సిద్ధమవుతోంది. రాజ్ అండ్ డీకే ఈ సిరీస్‌కు దర్శకులు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
13 ఫిబ్రవరి 2024

# ఆదాయమొచ్చినా బిల్లులు రాలే..!!

- ఇసుక బిల్లులు రాక గిరిజన సొసైటీలకు తీవ్ర అన్యాయం
- అభివృద్ధిపై ప్రభావం.. కుంటుబడుతున్న ఏజెన్సీ గ్రామాలు
- మూడేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా 600 కోట్లు పెండింగ్
- గ్రామసభల్లో అధికారులు చెప్పిన మాటలన్నీ గాలికి..
- గత సర్కారుకు నివేదించామని చెబుతున్న టీఎస్ఎండీసీ



దొడ్డపనేని రామ్‌గోపాల్ (జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి)

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రమంతటా ఇసుక పాలసీ విధానం నూతన నియమ నిబంధనలపై చర్చ జరుగుతుండగా గిరిజనులు మాత్రం ఆశతో ఎదురుచూస్తున్నారు. మూడేళ్ల తమ తిప్పలు తీరుపోనున్నాయని భావిస్తున్నారు. మూడేళ్లుగా ప్రభుత్వం నుంచి టీఎస్ఎండీసీ గిరిజన సొసైటీలకు బిల్లులు జాప్యం చేస్తుండగా.. వారి ఉపాధి మార్గాలు, ఆర్థిక పరిపుష్టి కుంటుపడింది. గ్రామసభలకు వచ్చిన అధికారులు చెప్పిన మాటలన్నీ వట్టి నీటిమూటలుగానే మిగిలాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఇసుక పాలసీ అవినీతిమయమైందని, దానికి బాధ్యులైన వారిని ఎవరినీ వదలబోమని హెచ్చరిక జారీ చేయడంతో ట్రైబల్ సొసైటీలకు కూడా ఊపిరి పోసినట్టయ్యింది. గత బకాయిలన్నీ చెల్లిస్తే తమ బతుకులు కూడా బాగుపడతాయని గిరిజనుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇసుక రవాణా విషయంలో ఓ నూతన విధానాన్ని చేపట్టింది. ఇసుక పాలసీ విధానంలో నూతన విధానాన్నీ టిఎస్ఎండిసిగా ఆవిష్కరించింది. ఈ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం టిఎస్ఎండిసి కార్పొరేషన్ సంస్థ ద్వారా ఇసుక అమ్మకాలు జరుపుతున్నది. నాటి నుండి టీఎస్ఎండిసి ద్వారా మాత్రమే నేటి దాకా రవాణా సాగుతోంది. 2014 నుండి 2023 వరకు బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వం ఈ విధానాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించామని 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాల హయంలో 2014 ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.18కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయాన్ని సమకూర్చారని, తాము సుమారు 5వేల కోట్లు లాభాలు రాష్ట్రానికి తెచ్చామని వెల్లడించారు. గతంలో ఇసుక పాలసీ విధానాన్ని సరిగా నిర్వహించలేదని కూడా విమర్శించారు. కానీ ఈ విధానం ద్వారా గిరిజనులకు, గిరిజన సంఘాలకు ఒరిగిందేమీ లేదని గిరిజనులు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు 600 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో పెట్టడమే అందుకు కారణంగా స్పష్టమవుతోంది. గిరిజన సొసైటీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులో ములుగు జిల్లాలో సుమారు 60 కోట్ల రూపాయల బిల్లులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా సుమారు 88 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయని ఓ అధికారి 'జనంసాక్షి ప్రతినిధి'కి చెప్పారు.

### గిరిజన సొసైటీల రీచ్‌ల ద్వారా..

గిరిజన సంఘాలకు ఆర్థిక పరిపుష్టతను సమకూర్చే విధంగా గిరిజన సొసైటీ రీచ్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ విధానం ద్వారా గిరిజన సంఘాలకు క్యూబిక్ మీటర్‌కు రూ.40 అందుతాయి. అంటే లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక రీచ్ నిర్వహిస్తే ఒక గిరిజన సంఘానికి సుమారు 40 లక్షల రూపాయలు ఆదాయం చేకూరుతుంది. సంవత్సరాల నుండి ములుగు జిల్లా పరిధిలో 46 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాలు జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా 73 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాలు అమ్మకాలు జరిగాయి. మూడు సంవత్సరాల కాలం నుండి ఏ ఒక్క గిరిజన సంఘానికి ఒక్క రూపాయి బిల్ల కూడా ప్రభుత్వం నుంచి రాలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్లు స్పందించి ప్రభుత్వ నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు గిరిజన సంఘాలకు అందేలా చూడాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

### గ్రామసభ లక్ష్యాలు గాలికి..

గిరిజన సొసైటీలు నిర్వహించేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తారు. గ్రామసభ నిర్వహణ సమయంలో గిరిజన సంఘాలకు ఎంత ఆదాయం వస్తుందని, ఎంత మందికి ఉపాధి దొరుకుతుందనే వివరాలు జిల్లా స్థాయి అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ విధివిధానాలు క్షేత్రస్థాయిలో అమలు జరిగిన దాఖలాలు లేవు. ములుగు జిల్లా పరిధిలో వెంకటాపురం ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో గిరిజనులున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా మణుగూరు, పినపాక, చర్ల మండలంలో గిరిజనలు ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో గిరిజన సొసైటీ రీచ్‌లో ఎక్కువగా నిర్వహణ జరుగుతుంది. కానీ ఈ ప్రాంతంలో గిరిజన సొసైటీలకు జరిగిన అభివృద్ధి ఏంటో ప్రభుత్వ అధికారులు చూపించాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గిరిజన సొసైటీలకు రావాల్సిన బిల్లులు తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తున్నారు. బిల్లులు ప్రభుత్వ నుండి రావాలని, గిరిజన సొసైటీ రైతులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమేనని టిఎస్ఎండిసి అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో టిఎస్ఎండిసి నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామని, ప్రభుత్వ నుంచి రావాల్సిన బిల్లులు వస్తే గిరిజన సొసైటీలకు డబ్బులు చెల్లింపులు జరుగుతాయని తెలుపుతున్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న అప్పటి అడిషనల్ కలెక్టర్ అనుదీప్ (ఫైల్ ఫోటో)

### బిల్లులు చెల్లించకుంటే ఆందోళన చేపడతాం : గిరిజన సొసైటీ సభ్యుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా నడిచే రీచులన్నీ దాదాపు గిరిజన సొసైటీ రీచులే. గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే పేరుతో ఏర్పడ్డ సొసైటీల్లో గిరిజనులకు నయా పైసా ఆదాయం రాలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులకు రావాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలి. లేనిపక్షంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో టీఎస్ఎండీసీ కార్యాలయం ఎదుట, జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట ఆందోళన నిర్వహిస్తాం.

## మార్చిలో ఉమ్మడి వరంగల్‌లో
# ఆర్టీఐ అవగాహనా సదస్సు

- ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి
- విజయవంతం చేయాలని పిలుపు



**వరంగల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే ఆర్టీఐ అవగాహనా సదస్సును విజయవంతం చేయాలని ఆర్టిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, డీఈవోలు, ఎంపీడీవోలు, ఆర్‌ఐలు, తహసీల్దారులు, ఎంఈఓలు ఇంకా తదితర డిపార్ట్మెంట్ అధికారులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర స్రవంతి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు – 2005 అని, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి తెచ్చిందని తెలిపారు. దీన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చని, ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈ చట్టం ద్వారా ప్రజలందరికి కలిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలని చట్టంలో ఉందని తెలిపారు. ప్రతి ఒక పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# అసెంబ్లీలో ఈ డ్రామాలేంది..?

- *12వందల టీఎంసీలకుపైగా కృష్ణా నీటిని దోచిపెట్టింది నిజం కాదా..?*
- *కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్*



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** అసెంబ్లీ సమావేశాల్లో ఈ రెండు పార్టీల ఈ డ్రామాలేందని, 12 వందల టీఎంసీలకు పైగా క్రిష్ణా నీటిని కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ఏపీకి దోచిపెట్టింది నిజం కాదా అని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజహిత పాదయాత్రలో భాగంగా మూడవరోజు వేములవాడ నియోజకవర్గంలో పర్యటిస్తూన ఆయన మాట్లాడుతూ గత సిఎం కేసీఆర్ పాలనలో 812 టీఎంసీల నీటిని సీమకు దోచిపెట్టారని,అప్పటి కాంగ్రెస్ పాలనలో 4 వందల టీఎంసీల నీటిని ఏపీకి కట్టబెట్టారని దుయ్యబట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 512 టీఎంసీలు రావాల్సి ఉండగా, 299 టీఎంసీలకే అంగీకరించి గత 10 ఏళ్లలో 812 టీఎంసీల నీటిని ఏపీకి దోచిపెట్టి బీఆర్ఎస్ మోసం చేస్తే, పోతిరెడ్డిపాడుకు పొక్కపెట్టి 4 వందలకు పైగా టీఎంసీల నీటినీ సీమకు కట్టబెట్టి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రెండు పార్టీలు కలిసి దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చి ప్రజల నోట్లో మట్టికొట్టారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీలో ఎందుకు చర్చించడం లేదని,హామీల అంశాన్ని దారి మళ్లించేందుకే కాంగ్రెస్ డ్రామా అడుతుందన్నారు. అసెంబ్లీలో కృష్ణా నీళ్లపై కాంగ్రెస్, బీఆర్ఎస్ అసెంబ్లీలో నువ్వెంత అంటే నువ్వెంత అని కొట్లాడుతునరని. కేసీఆర్ ను కడిగిపారేస్తనని సీఎం అంటున్నడు... సీఎం సంగతి చూస్తామని బీఆర్ఎస్ నేతలంటున్నరన్నారు. ఈ రెండు పార్టీల నాయకులు ఎంత దుర్మార్గులంటే.. ఇదిగో ఈ వీడియో చూడండి..(జగన్ ఏపీ అసెంబ్లీలో అన్న మాటలు). విన్నరు కదా కేసీఆర్ ఆనాడు ఒక అడుగు ముందుకేసీ తెలంగాణ నీళ్లను రాయలసీమకు ఇచ్చిండన్నారు. కేసీఆర్ ఆంధ్రోళ్ల కోసం ఒకడుగు ముందుకేసి దక్షిణ తెలంగాణ ప్రజల గొంతులను ఎండబెట్టిండని, ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలను ఎడారిగా మార్చిండన్నారు. సాగర్ ఆయకట్టు రైతులు రెండు పంట వేసుకుందామంటే నీళు లేకుండా చేసిండని ఆంధ్రోళ్లకు కేసీఆర్ అమ్ముడుపోయి కృష్ణా నీళ్లను ఏపీకి తాకట్టుపెడితే, ఈ కాంగ్రెసోళ్లు పోతిరెడ్డిపాడుకు పొక్కపెట్టి దక్షిణ తెలంగాణ ప్రజల గుండె మీద తన్నిర్రన్నారు. ఆనాడు నిండు అసెంబ్లీలో క్రిష్ణా నీటిని అక్రమంగా పోతిరెడ్డిపాడు ద్వారా వైఎస్సార్ నీళ్లు తీసుకుపోతున్నారని తెలిసి కూడా నోరు మెదపని తెలంగాణ కాంగ్రెస్ నేతలు వీళ్లా క్రిష్ణా నీళ్లపై మాట్లాడేది,వీరికి సిగ్గుండాలే అన్నారు.గత సర్కార్ మోసాలు బయట పడకుండా బీఆర్ఎస్ ఎదురుదాడి చేస్తుందే తప్ప ప్రజల గూర్చి మాట్లాడడం లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 4 వందలకు పైగా సీట్లను బీజేపీ గెలవబోతోందని జోస్యం చెప్పారు.బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకు లేదన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ కు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పిండని, బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రేనేజీలో వేసినట్లేనన్నారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నాయకులు చేన్నమనేని వికాస్ రావు,ఎర్రం మహేష్, కుమ్మరి శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- విద్యార్థుల మృతికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి
- ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖలకు మంత్రులను నియమించాలి
- మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా,ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్




**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ప్రభుత్వ సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో జరుగుతున్న వరుస ఆత్మహత్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాదులో దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ ఎదుట గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విద్యాసంస్థల్లో చదువుతున్న 60 లక్షల మంది పేద విద్యార్థులు బాల్యంలోనే సమాధులయ్యే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని విమర్శించారు. ఉన్నత విద్యావంతులు కావాల్సిన పేద విద్యార్థులు ఉరితాళ్లకు బలవుతున్నారన్నారు. విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ముఖ్యమంత్రిని ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి స్పందించి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు.ప్రతి గురుకుల పాఠశాలలో సైకాలజిస్టులను నియమించి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. అధిపత్య వర్గాల పిల్లలు చదివే అంతర్జాతీయ స్థాయి పాఠశాలలో ప్రతి వందమంది విద్యార్థులకు ఒక సైకాలజిస్టు ఉంటారన్న అయన పేద విద్యార్థులు చదివే విద్యాలయాల్లో కౌన్సిలర్లను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు.గురుకులాలు జైలు కన్నా దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం,వసతులు అందడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతామన్న హామీ ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు మంత్రులను ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కేవలం డబ్బున్న శాఖలకే మంత్రులను కేటాయిస్తారా... పేదల సంక్షేమం ముఖ్యమంత్రికి పట్టదా అని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల కంటే, సంక్షేమ గురుకులాల్లో చదివే పేద బిడ్డల ప్రాణాలకు గ్యారంటీ ఇవ్వాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థినిల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అన్ని సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సైకాలజిస్ట్ లను నియమించి, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.

### విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే
### ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్ రెడ్డి

విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలుగానే భావించాలని ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా జరిగిన ధర్నాకు మద్దతు తెలిపి ఆయన ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దేశంలో తెలంగాణ రాష్ట్రం విద్యలో అట్టడుగు స్థాయిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.సంక్షేమ గురుకులాలు వసతి గృహాలపై ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్, ఖర్చు చేస్తున్న నిధులపై సోషల్ ఆడిట్ జరుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య, సికింద్రాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి తూర్పు, పడమర, యాదాద్రి జిల్లా రుద్రవరం సునీల్, చరణ్ దాస్, లింగం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు ప్రకటన పట్ల హర్షం



**డోర్నకల్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :**శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించిన సందర్భంగా బంజారాలు, కాంగ్రెస్ పార్టీ, ఎంపిటీసీ భూక్యా శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గిరిజనులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటీసీ భూక్య శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అంగోత్ వెంకన్న నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు దేశ చరిత్రలో బంజరులు గర్వించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 15న సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు భాగంగా సెలవు దినంగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు ప్రతి పల్లె పల్లెలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పార్టీలకు అతీతంగా ఎలాంటి వర్గ భేదాలు లేకుండా ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, టౌన్ అధ్యక్షుడు కాల సుమీర్ జైన్, మాజీ ఎంపీపీ మేకపోతుల రమ్య శ్రీనివాస్ , జిల్లా నాయకులు పగిడి పాల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ డీజే,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న, మాజీ ఎంపిటిసి బానోత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ గంధం సిరి ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ సపవట్ శ్రీను,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బానోతు రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మేడిగడ్డ పర్యటనకు భారీ భద్రతా ఏర్పాట్లు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. హైదరాబాద్ నుండి రోడ్డు మార్గాన సీఎం మంగళవారం మేడిగడ్డకు చేరుకోనున్నారు. హైదరాబాద్ లో ఉదయం 9.30 గంటలకు సీఎం బయల్దేరుతారు. రోడ్డుమార్గాన జనగాం, హన్మకొండ మీదుగా వచ్చి మధ్యాహ్నం 2గంటల వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు మేడిగడ్డ బ్యారేజీ సందర్శిస్తారు. 3గంటల నుండి 4గంటల వరకు నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. 4గంటల నుండి 5గంటల వరకు మీడియాతో మాట్లాడతారు. ఆ తరువాత అక్కడి నుండి బయల్దేరి రాత్రి 9.30గంటల వరకు హైదరాబాద్ చేరుకుంటారు. సీఎం పర్యటన నేపథ్యంలో జడ్ ప్లస్ కేటగిరిలో భారీ భద్రతను ఏర్పాటు చేసింది.



### మేడిగడ్డలో ముమ్మరంగా ఏర్పాట్లు..

సీఎం మేడిగడ్డ సందర్శనను పురస్కరించుకుని అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన దృష్ట్యా చేస్తున్న ఏర్పాట్లను సోమవారం పర్యవేక్షించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల బృందం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తుందని, వీరి పర్యటన సజావుగా జరిగేలా సంబంధించిన అధికారులు పూర్తి ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ అప్రమత్తం చేస్తూ, ఏర్పాట్లను సిద్ధం చేశారు. అనంతరం మేడిగడ్డ పరిసర ప్రాంతాలను వారు పరిశీలించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105